# కరీంనగర్ వార్త

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్నసిరిసిల్ల

ఆదివారం 20, ఆగస్టు 2023 | 16 పేజీలు


## యువత చైతన్యవంతం కావాలి

16వ పేజీలో...





## ప్రభుత్వ ఆసుపత్రిలో
# కరువైన వైద్యం

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** ప్రభుత్వం ప్రతి ఒక్క రోగికి కార్పోరేట్ ఆసుపత్రుల వలే వైద్యం అందించాలనే ఉద్దేశ్యంతో కోట్లు ఖర్చు పెట్టి అధునాతన సౌకర్యాలు ఏర్పాటు చేసినప్పటికీ కొందరు అధికారులు, వైద్యుల నిర్లక్ష్యంతో ప్రభుత్వ ఆశయం నెరవేరడం లేదు. అందులో భాగంగానే ప్రభుత్వం నూతన ఆసుపత్రుల నిర్మాణంతో పాటు, అన్ని డిపార్ట్‌మెంట్‌లకు సంబంధించి, వసతులు, పరికరాలు ఏర్పాటుతో పాటు అన్ని విభాగాలకు వైద్యులను నియమించినప్పటికీ సంబంధిత అధికారుల పర్యవేక్షణ లోపంతో రోగులకు వైద్యం అందించక పోవడంతో పాటు, పరీక్షలు చేయించుకోవడానికి వచ్చిన రోగులు గంటల తరబడి ఓపి చిట్టిలకై క్యూ లైన్‌లో నిలబడలేక వెనుదిరిగిపోతున్నా పట్టించుకోనే నాధుడే కరువయ్యాడు.

- చికిత్సకు వస్తున్న అనేక మంది రోగులు
- వైద్యుల రాక కోసం ఎదురు చూపులు
- రోజు ఎనిమిది వందల నుంచి వెయ్యి మంది వరకు అవుట్ పేషేంట్లు
- ఓపి చిట్టిలకు గంటల తరబడి క్యూలైన్‌లో రోగులు
- ఆధార్ నెంబర్ నమోదు, బయోమెట్రిక్‌తో తీవ్ర ఆలస్యం
- క్యూలో నిలబడలేక వెనుదిరిగిపోతున్న రోగులు






## అటకెక్కిన..
# క్రీడా కిట్లు

**కోనరావుపేట,ప్రభాతవార్త:** గ్రామీణ ప్రాంతాల్లో క్రీడలను, క్రీడాకారులను వెలుగులోకి తీసుకవచ్చేందుకు తెలంగాణ ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది. అందులో భాగంగా ప్రతి గ్రామంలో క్రీడా ప్రాంగణాలను ఏర్పాటు చేసి, క్రీడాకారులను ప్రొత్సహించేందుకు క్రీడలు నిర్వహించేందుకు అన్ని సౌకర్యాలు కల్పించింది. కానీ వాటిని నిర్వహణ బాధ్యతను గ్రామంలో ఎవరికి అప్పగించకపోవడంతో క్రీడలు లేకుండా క్రీడా ప్రాంగణాలన్నీ బోసిపోతున్నాయి.

- పంపిణీకి నోచుకోని వైనం
- అధికారులు నిర్లక్ష్యంగా పడేసిన వస్తువులు
- క్రీడాకారులకు ప్రోత్సాహమేది

2 లో..



## ధరణి దరఖాస్తులు
# పెండింగ్ లేకుండా చూడాలి

**జిల్లా కలెక్టర్ డాక్టర్ బి.గోపి**

9 లో..



**కరీంనగర్, ప్రభాతవార్త:** జిల్లాలో ధరణి దరఖాస్తులు పెండింగ్ లేకుండా చూడాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ బి.గోపి అన్నారు. శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో అధికారలుతో ధరణి, గృహలక్ష్మి, జీఓ 59 తదితర అంశాలపై అధికారులతో జిల్లా కలెక్టర్ డాక్టర్ బి.గోపి సమీక్షించారు.

## నిర్ధేశిత సమయంలో
# ప్రభుత్వ లక్ష్యాలను పూర్తి చేయాలి

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** నిర్దేశిత సమయంలో ప్రభుత్వ లక్ష్యాలను పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. శనివారం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ గృహలక్ష్మి దరఖాస్తు ధ్రువీకరణ, ధరణి పోర్టల్ దరఖాస్తుల పరిష్కారం, ప్రభుత్వ ఉత్తర్వుల సంఖ్య 59 కింద రుసుము వసూలు, ఇంటి పట్టాల పంపిణీ తదితర అంశాలపై వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో తహశీల్దార్‌లతో శనివారం సమీక్షించారు.

- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్
- వివిధ ప్రభుత్వ కార్యక్రమాల అమలుపై తహశీల్దార్లతో సమీక్ష



2వ పేజీలో...

# ప్రభుత్వ ఆసుపత్రిలో కరువైన వైద్యం





మొదటి పేజీ తురువాయి..

జగిత్యాల జిల్లా కేంద్రంలోని పాత బస్టాండ్ ప్రాంతంలో జగిత్యాల ఏరియా అసుపత్రి ని 150 పడకలతో నిర్వహిస్తున్నారు. ఈ ఆసుపత్రికి జగిత్యాల పట్టణం నుంచే కాకా చుట్టు పక్కల ప్రాంతాల గ్రామాలు, మెట్‌పల్లి, కోరుట్లు, ధర్మపురి, రాయికల్ ప్రాంతాల నుండి వైద్య చికిత్సలకై వస్తుంటారు. ప్రతి రోజు రోడ్డు ప్రమాదాల కేసులు, పాము కాటుకు గురైన కేసులు, విషం తాగిన కేసులు ఎమర్జెన్సీ కేసులతో పాటు శాస్త్ర చికిత్సలకు సంబందించిన అనేక కేసులు ఎక్కువగానే వస్తుంటాయి. ప్రతి రోజు 100 పైనే ఇన్ పేషేంట్లు వస్తుంటారు. అవుట్ పేషేంట్లు మాత్రం రోజుకు 800 నుండి వేయ్యి వరకు అవుట్ పేషేంట్లు చికిత్సలకై వస్తుంటారు. కాగా ఈ ఏరియా ఆసుపత్రి భవనం పాత పడిపోవడం, సరిపోయెూ బెడ్స్ లేక పోవడంతో రోగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అలాగే వైద్యులు సక్రమంగా రాక పోవడం, వచ్చిన వారికి ప్రయివేటు ఆసుపత్రులు ఉండడం, లేదా వేరే ఆసుపత్రులలో పనిచేయడంతో వెళ్లిపోవడం మద్యలో రావడం వారికి ఇష్టం వచ్చినట్లు ఉండడం, అంతే కాకుండా ఆసుపత్రిలో విధులు నిర్వహిస్తున్న వైద్యులు కాలయాపన చేస్తూ, గ్రూపుల ఉంటు మాట్లాడుకోవడం చికిత్సలకై వచ్చిన రోగులు గంటల తరబడి రూం ముందర పడిగాపులు కాస్తున్నామని పలువురు రోగులు విమర్శిస్తున్నారు. ఆసుపత్రి సూపరిండెంట్ ప్రతి రోజు ఆసుపత్రిలో లేక పోవడం వైద్యులకు మంచి అవకాశంగా మారిందని పలువురు పేర్కొంటున్నారు. కొందరు వైద్యులు పిల్లల వైద్యులు, ఆర్థోపెడిక్, చెవి, ముక్కు, గొంతు వైద్యులతో పాటు మరి కొంత మంది వైద్యులు రోగులు వచ్చే సరికి వారి వారి గదులలో లేక పోవడంతో రోగులు గంటల తరబడి నిరీక్షిస్తున్నారు.అంతే కాకుండా ఆసుపత్రికి చికిత్సలకై ప్రతి రోజు వేయ్యి మంది అవుట్ పేషేంట్ల వస్తుంటారు.కాగా ప్రభుత్వం ఆదార్ నెంబర్ నమోదు, బయోమేట్రిక్ నమోదుతో ఓపి చిట్టిలకై రోగులు గంటల తరబడి క్యూ లైన్లలో వేచి చూస్తున్నారు. ఇద్దరే కంప్యూటర్ ఆపరేటర్లు ఉండడంతో చాల ఆలస్యం అవుతుంది. రోగులు క్యూ లైన్లలో గంటల తరబడి ఉండడంతో నీరసించి పోతున్నారు.

**బర్త్ ధృవపత్రాలలో తప్పులు...** ఆసుపత్రిలో ఇచ్చే బర్త్ దృవపత్రంలో తేది, సమయం తో పాటు బాబుకు పాపా ,పాపాకు బాబు అని తప్పుగా దృవపత్రాలు ఇవ్వడంతో తీవ్ర ఇబ్బందుల పడుతున్నామని, వాటి మార్చడానికి మీ సేవల చుట్టు తీరుగుతున్నామని పలువురు పేర్కొంటున్నారు.

**సీరియస్ గా ఉన్న రోగులకు పత్యేక ఓపి కౌంటర్ ఏర్పాటు చేయాలి..** సీరియస్‌గా ఉండి చికిత్సకై అసుపత్రికి వస్తే గంటల తరబడి ఓపి చిట్టిలకై క్యూ లైనులో వేచి ఉంటున్నామని, సీరియస్‌గా ఉన్న రోగుల కోసం ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు చేయాలని, పలువురు రోగులు పేర్కొంటున్నారు.

**ఓపి చిట్టిలు మరో రెండు కౌంటర్లు పెంచాలి....** ఆసుపత్రిలో ఓపి చిట్టిలు ఇచ్చే వారిని కంప్యూటర్ అనుభవం ఉన్న వారిని ఏర్పాటు చేయాలని ఒక్కొక్క రోగికి 10 నుండి 20 నిమిషాలు పడుతుందని గంటల తరబడి నిలుచుంటున్నామని మరో రెండు ఓపి చిట్టిల కౌంటర్‌లను ఏర్పాటు చేయాలని పలువురు రోగులు డిమాండ్ చేస్తున్నారు.ఇప్పటికైన సంభందిత ఉన్నతదికారులు స్పందించి ఏరియా అపుపత్రి నూతన భవనాన్ని ఏర్పాటు చేయడంతో పాటు, వైద్యులు సక్రమంగా విదులు నిర్వహించే విదంగా తగు చర్యలు తీసుకోవాలని, ఓపి చిట్టిలకై మరో రెండు కౌంటర్లు ఏర్పాటు చేయాలని, సీరియస్‌గా ఉన్న రోగులకు పత్యేకంగా ఓపి చిట్టిల కౌంటర్ ఏర్పాటు చేయాలని చికిత్సలకై వచ్చిన రోగులు ఇబ్బందులు పడకుండా వైద్య సేవలు అందించాలని పలువురు రోగులు పేర్కొంటున్నారు.

# అటకెక్కిన.. క్రీడా కిట్లు

మొదటి పేజీ తురువాయి..






కొన్ని గ్రామాల్లో క్రీడా ప్రాంగణాలు పూర్తిగా కాకపోవడంతో అధికారులు నిర్లక్ష్యంకు పనులు ముందుకు సాగడం లేదు. కానీ ప్రభుత్వం క్రీడాకారులకు కావాల్సిన క్రీడా వస్తువులను అందజేసి, క్రీడలకు మరింతా ప్రొత్సహం అందించేందుకు చర్యలు తీసుకోంది. అందులో భాగంగా క్రీడ కిట్లు ప్రతి గ్రామానికి పంపిణీ చేసేందుకు సన్నహాలు చేసింది.స్పోర్ట్ అథారిటి ఆఫ్ తెలంగాణ ఆధ్వర్యంలో తెలంగాణ గ్రామీణ క్రీడా ప్రాంగాణాలకు కిట్లను అందజేసింది. ఆ కిట్‌లో క్రికెట్ సంబంధించిన 12 రకాల సమాగ్రి, వాలీబాల్, కిట్‌లో నెట్, బాల్స్,పుట్ పంపు, టేప్‌తో పాటు జిమ్‌కు సంబంధించిన మూడు సెట్‌ల డంబెల్స్,డిస్కస్ త్రోలు, 6 టెన్నికాయిట్ రింగ్స్,స్కిపింగ్ రోప్, విజిల్స్,ఒక స్టాప్ వాచ్, కిట్ బ్యాగ్‌తో పాటు క్రీడాకారులకు టీషర్టులు పంపిణీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. కోనరావుపేట మండలంలోని 28 గ్రామాల్లో ఉన్న ప్రతి క్రీడా ప్రాంగణాలకు కిట్లు అందించేందుకు సుద్దాల గ్రామంలోని రైతు వేదికలో నిల్వ ఉంచింది. దీంతో ఆ క్రీడ కిట్లను పంపిణీ చేయకుండా వదిలిపెట్టడంతో నిరుపయోగంగా మారాయి. అంతేకాకుండా వాటిని కాపాడేందుకు గ్రామ పంచాయతీ సిబ్బందికి తలకు మించిన భారం అవుతుంది. క్రీట్లు సైతం చిందర వందరంగా ఉండడం, ఆయా అసరాల నిమిత్తం రైతు వేదికకు వచ్చే వారు వాటిని తీసుకోయే ప్రమాదం లేకపోలేదు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి క్రీడ కిట్లను కేటాయించిన గ్రామాలకు పంపిణీ చేయాలని క్రీడాకారులు కోరుతున్నారు. అదేవిధంగా గ్రామాల్లో నిరుపయోగంగా, అసంపూర్తిగా మారిని క్రీడా ప్రాంగణాలను క్రీడలకు వినియోగించుకునేలా, క్రీడాకారులు ఆటల పట్ల ఆసక్తి కనబరచేలా చర్యలు తీసుకోవాలని ఆయా గ్రామాల క్రీడాకారులు, అభిమానులు కోరుతున్నారు.

# ఓటర్లకు ఓటే వజ్రాయుధం

## – జిల్లా అధనపు కలెక్టర్ డేవిడ్

మరిపెడ, ఆగస్టు19, ప్రభాతవార్త

ప్రతి మనిషి తమ వజ్రాయుధం లాంటి ఓటును ప్రజాసేవ చేసే వారికి ఓటువేసి సద్వినియోగం చేసుకోవాలని జిల్లా అధనపు కలెక్టర్ డేవిడ్ అన్నారు. శనివారం మున్సిపాలిటి కేంద్రంలో ఎన్నికల సంఘం ఆదేశానుసారం 18సంవత్సరాలు నిండిన వారందరూ ఓటరుగా నమోదు అయ్యే విధంగా అవగాహన కల్పిస్తూ 5కే రన్‌ను తొర్రూరు డిఎస్పి వెంకటేశ్వరబాబుతో కలసి బెలూన్స్ ఎగురవేసి అట్టహాసంగా ప్రారంభించారు. విజేతలకు మొదటి బహుమతిగా రూ.10వేలు, ద్వితీయ బహుమతిగా రూ.6వేలు, తృతీయ బహుమతిగా రూ.4వేలు అందజేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. త్వరలో జరుగనున్న సాధారణ ఎన్నికల్లో ఓట్లు వేసేందుకు 18సంవత్సరాలు నిండిన యువతియువకులు విధిగా ఓటురుగా నమోదు చేసుకోవాలన్నారు. అప్పుడే తమకు నచ్చిన నాయకున్ని ఎన్నికల్లో ఎన్నుకోవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దారు సైదులు, ఎంపిడివో దన్‌సింగ్, మరిపెడ సిఐ రాజు, మున్సిపల్ కమీషనర్ రాజు, ఇంచార్జ్ ఎంపివో రామకృష్ణ, నర్సింహులపేట ఎంపిడివో సత్యనారాయణరెడ్డి, ఆర్ఐ భూక్య నంద తదితరులు పాల్గొన్నారు.

## నిర్దేశిత సమయంలో

# ప్రభుత్వ లక్ష్యాలను పూర్తి చేయాలి

మొదటి పేజీ తురువాయి..



ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అధికారులతో సమీక్షిస్తూ గృహలక్ష్మి పథకం కింద జిల్లాలో 32వేల 290 దరఖాస్తులు వచ్చాయని, ఇప్పటి వరకు 22వేల దరఖాస్తుల ధ్రువీకరణ పూర్తయిందని, పెండింగ్ దరఖాస్తుల ధ్రువీకరణ 4 రోజులల పూర్తి చేయాలని, ప్రభుత్వ నిబంధనల మేరకు ప్రభుత్వ ఉత్తర్వు 59 కింద లబ్ధిదారులు, ఆర్‌సిసి ఇండ్లు ఉన్న వారిని మినహాయించి లబ్ధిదారుల ఎంపిక పకడ్బందీగా చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ ఉత్తర్వు సంఖ్య 59 మొదటి దశ కింద రుసుము వసూలు ప్రక్రియ ప్రణాళికబద్ధంగా చేపట్టాలని, ప్రభుత్వం నిర్దేశించిన రుసుము తప్పనిసరిగా వసూలు చేసేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ప్రభుత్వ ఉత్తర్వు సంఖ్య 59 రెండవ దశ కింద జిల్లాలో 840 దరఖాస్తులు వచ్చాయని, వాటిలో ఇప్పటి వరకు 302 దరఖాస్తులు ఆమోదించామని, 379 దరఖాస్తులు తిరస్కరించామని, పెండింగ్‌లో ఉన్న దరఖాస్తు ధ్రువీకరణ ప్రక్రియ నాలుగు రోజులలో బుధవారం నాటికి పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ శ్యాంప్రసాద్ లాల్, మంథని రెవెన్యూ డివిజన్ అధికారి వి.హనుమ నాయక్, తహవీల్దార్‌లు, కలెక్టరేట్ ఈ సెక్షన్ సూపరింటెండెంట్ పుష్పలత, తదితరులున్నారు.

# కేయూలో ప్రపంచస్థాయి పరిశోధన

ఎడ్యుకేషన్ కేయూ, ఆగస్టు 19 ప్రభాతవార్త :

ప్రపంచస్థాయి పరిశోధన కేయూలోజరుగుతుందని కేయూ వీసీ ఆచార్య తాటికొండ రమేష్ అన్నారు. విశ్వవిద్యాలయ సెనెట్‌హాల్‌లో శనివారం ఉదయం రిజిస్ట్రార్ ఆచార్య టి.శ్రీనివాసరావు అధ్యక్షతన నిర్వహించిన 48వ వ్యవస్థాపన దినోత్సవం, న్యాక్ సక్సెస్ మీట్‌లో బోధన బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులనుద్దేశించి ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రసంగించారు. ఎన్నో చర్చలకు కేయూ వేదిక కావాలని, దక్షిణ భారతదేశంలోనే ఒక గొప్ప విశ్వవిద్యాలయంగా వెలుగుతుందని, రాబోయే రోజుల్లో ఒక రోడ్‌మ్యాప్‌తో ముందుకు పోవాలని, న్యాక్ ఏ+ గ్రేడింగ్ అందరి సమిష్టి విజయం అని, సంఘర్షణలోనే ఒక సమాధానం వస్తుందని, మానవ వనరులను సక్రమంగా వాడుకుని యూనివర్శిటీని ముందుకు తీసుకపోతానని, కేయూ దేనీలోను తీసిపోదు అని మన సేవలకు మార్కెట్ చేసుకోవాలన్నారు. అనంతరం న్యాక్ పూర్వపు సంచాలకులు ఆచార్య వి.ఎస్.ప్రసాద్ మాట్లాడుతూ గొప్పదైన చరిత్ర కేయూ కలిగి ఉందని, ఈ విశ్వవిద్యాలయ స్థాపన ఈ ప్రాంత వెనుకబడిన గ్రామీణ విద్యార్థులకు ఉన్నత విద్యను అందించడానికి స్థాపించబడిందని, విద్యార్థులుఈ గడ్డ చరిత్ర తెలుసుకోవాలని, నాణ్యమైన విద్య పొందడం విద్యార్థుల జన్మహక్కు అని అన్నారు. గౌరవ అతిథిగా విచ్చేసిన శాతవాహన విశ్వవిద్యాలయ విశ్రాంత వైస్‌చాన్సలర్ ఆచార్య మహ్మద్ ఇక్బాల్ అలీ, రిజిస్ట్రార్ ఆచార్య టి.శ్రీనివాసరావు, ఆచార్య ఎస్.నరసింహచారి మాట్లాడారు. కార్యక్రమంలో విశ్రాంత ఆచార్యులు ఆచార్య ఎం.కిష్టయ్య, ఆచార్య ఎ.సదానందం, ఆచార్య పి.ఇంద్రసేనారెడ్డి, ఆచార్య చిలక సంజీవ, ఆచార్య విజయలక్ష్మి, అడ్జెంక్ట్ ఆచార్యులు ఆచార్య ఎస్.రాంరెడ్డి, ఆచార్య పి.కృష్ణమాచారి, విశ్రాంత బోధనేతర సిబ్బంది కార్యదర్శి డాక్టర్ ఎ.నాగేశ్వర్‌రావు, శ్రీధర్‌కుమార్ లోద్, బోధనేతర సిబ్బంది, కార్యదర్శి వల్లాల తిరుపతి, వివిధ విభాగాల బోధనా బోధనేతర సిబ్బంది, పరిశోధకులు పాల్గొన్నారు.



# అధ్వాన్నంగా పాఠశాల రహదారి... ఇబ్బందులు ఎదుర్కొంటున్న విద్యార్థులు

చందుర్తి, ప్రభాతవార్త.

చందుర్తి మండలం జోగాపూర్ గ్రామంలో జిల్లా పరిషత్ పాఠశాలకు వెళ్లే రహదారి బురదమయంగా మారడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రతి వర్షాకాలం రహదారి బురదమయంగా మారడంతో విద్యార్థులు ఇబ్బందులు వర్ణనాతీతం. రహదారిని సిసి రోడ్డుగా మార్చాలని పలుమార్లు నేతలకు విజ్ఞప్తి చేసిన పట్టించుకున్న పాపాన పోలేదని విద్యార్థుల తల్లిదండ్రులు వాపోయారు. విద్యార్థుల సమస్యను స్వయంగా తెలుసుకున్న జిల్లా కలెక్టర్ పాఠశాల రహదారి నిర్మాణానికి రూపాయలు 6లక్షల 50వేలు మంజూరు చేశారు. రహదారికి మధ్యలో విద్యుత్ స్తంభం ఉండటంతో రోడ్డు నిర్మాణానికి స్తంభం అడ్డంకిగా మారిందని, ఈ స్తంభాన్ని పక్కకు మార్చాలని, పలుమార్లు సెస్ అధికారుల దృష్టికి తీసుకెళ్లిన పట్టించుకోవడం లేదని స్థానిక సర్పంచ్ మ్యాకల పర్శ రాములు తెలిపారు. ఇప్పటికైనా రహదారి నిర్మాణానికి జిల్లా అధికారులు చొరవ చూపాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.



# కారు అపహరణ కేసును చేధించిన పోలీసులు

- ఐదుగురు నిందితుల అరెస్ట్
- రెండు కార్ల స్వాధీనం
- వివరాలను వెల్లడించిన సిఐ కిరణ్ కుమార్

చందుర్తి, ప్రభాతవార్త.



చందుర్తి మండల కేంద్రంలో ఈ నెల 14వ తేదీన అర్ధరాత్రి అపహరణకు గురైన కారును చందుర్తి పోలీసులు శనివారం సాయంత్రం మండలంలోని లింగంపేట గ్రామ శివారులో స్వాధీనం చేసుకున్నారు. చందుర్తి సర్కిల్‌కార్యాలయంలో సిఐ కిరణ్ కుమార్ విలేకరుల సమావేశంలో వివరాలను వెల్లడించారు. చందుర్తి మండల కేంద్రానికి చెందిన లింగంపల్లి జలంధర్ అనే యువకుని కారును చందుర్తి మండల కేంద్రానికి చెందిన మోత్కుపల్లి రాజశేఖర్, మోత్కుపల్లి వేణు, మోత్కుపల్లి తిరుపతి, బొల్లు భరత్‌లు కలిసి ఎత్తుకెళ్లారని తెలిపారు. ఈ కారును గంభీరావు పేట మండలం ముస్తాఫా నగర్ గ్రామంలోని పిల్లి బాబు ఇంటి వద్ద భద్ర పరిచారని చెప్పారు. నాలుగు రోజులు క్రితం ఫిర్యాదు చేయగా, చందుర్తి సర్కిల్ పరిధిలోని రుద్రంగి ఎస్ఐ రాజేష్, అశోక్, కోనరావు పేట ఎస్ఐ బృందాలుగా ఏర్పడి వేర్వేరుగా గాలింపు చర్యలు చేపట్టారు. శనివారం సాయంత్రం రెండు కార్లలో కోరుట్ల పట్టణానికి వెళ్తుండగా మండలంలోని లింగంపేట శివారులో పోలీసులు పట్టుకున్నారు. రెండు కార్లతోపాటు ఐదుగురు నిందితులను పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ కేసులో నిందితులైన మోత్కుపల్లి రాజశేఖర్, మోత్కుపల్లి తిరుపతి, మోత్కుపల్లి వేణు, బొల్లు భరత్, పిల్లి బాబులను అరెస్ట్ చేసి, రిమాండ్‌కు తరలిస్తున్నట్లు సిఐ వివరించారు. ఈసమావేశంలో చందుర్తి ఎస్ఐ సిరిసిల్ల అశోక్ ఉన్నారు. కారు దొంగతనం కేసును చేధించిన పోలీసు సిబ్బందిని సిఐ అభినందించారు.

# గొల్లపల్లిలో ఘనంగా ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం

గొల్లపల్లి,ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం కేంద్రంలో 184వ ప్రపంచ ఫోటోగ్రాఫీ దినోత్సవం పురస్కరించుకొని మండల వీడియో,ఫోటోగ్రాఫర్స్ సంఘ సభ్యుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండల మార్కెట్ చైర్మన్ ముస్కు లింగారెడ్డి హాజర య్యారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు కొల్లూరి స్వామి,ప్రధాన కార్యదర్శి సంతోష్‌గౌడ్,కోశాధికారి బొడిగె గంగాధర్,గౌరవ అధ్యక్షులు తూర్పటి రవి,సలహాదారు చిర్ర సత్యం,జాయింట్ సెక్రెటరీ నీలం శ్రీనివాస్,ఆర్గనైజింగ్ సెక్రటరీ గుండ రాజు,టిఎస్ స్టేట్ ఉపాధ్యక్షులు సజ్జనపు జనార్ధన్,సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# కౌశిక హరిని స్వాగతించిన రామగుండం ఎమ్మెల్యే

గోదావరిఖని, ప్రభాతవార్త.



త్వరలో బిఆర్ఎస్ పార్టీలో చేరనున్న కౌశిక హరిని శనివారం రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ రామగుండం పట్టణంలోని ఆయన నివాసంలో కలిశారు. ఈ సందర్భంగా కౌశిక హరిని ఎమ్మెల్యే కోరుకంటి చందర్ బిఆర్ఎస్ పార్టీలోకి స్వాగతించారు. తనను కలిసిన ఎమ్మెల్యే చందర్‌ను ఈ సందర్భంగా హరి ఆత్మీయంగా సత్కరించారు. ఎమ్మెల్యే వెంట నగర డిప్యూటీ మేయర్ నడిపల్లి అభిషేక్ రావు, కార్పొరేటర్లు కౌశిక లత, పెంట రాజేష్, నాయకులు జెవి రాజు, బొడ్డుపల్లి శ్రీనివాస్, రాజు గౌడ్ తదితరులున్నారు.

# ఆందోళన చెందుతున్న లోన్ అకౌంట్ క్లోస్ చేసుకున్న రైతన్నలు

ప్రభాతవార్త, ఇల్లందకుంటః

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసిఆర్ ఇచ్చిన మాట ప్రకారం ఋణమాఫీ ప్రకటించి వారి వారి లోన్ అకౌంట్‌లలోకి డబ్బులను పంపించే ప్రక్రియ కొనసాగుతున్నప్పటికి, లోన్ అకౌంట్ క్లోస్ చేసుకున్న రైతన్నలు ఆందోళన చెందుతున్నారు. 2018 డిసెంబర్ 11 లోపు లోన్ తీసుకొని ఋణమాఫీకి అర్హులై ఇటీవల వారి క్రాఫ్‌లోన్ మూసివేసుకున్న రైతన్నల పరిస్థితి ఎటు అర్థం కావడంలేదు. ఇదే విషయమై బ్యాంకు అధికారులను వివరణ కోరగా భిన్నాభిప్రాయాలను వ్యక్త పరుస్తున్నారని, ఇదే విషయమై వారికి కూడా క్లారిటీ లేదని రైతులు ఆవేదనకు గురౌతున్నారు. అయితే సదరు రైతన్నలు ముఖ్యమంత్రి కేసిఆర్ తమను లోన్ కట్టుకొమని చెప్పాడని, ఋణమాఫీ సమయంలో తమకు న్యాయం చేస్తానని చెప్పాడని, కావున తమ ఋణమాఫీ డబ్బులను తమ సేవింగ్ ఖాతాలకు బదిలీ అయ్యేలా చూడాలని వేడుకుంటున్నారు.

# మల్లారెడ్డిపేట పెద్దచెరువు తూం పరిశీలన

గంభీరావుపేట, ప్రభాతవార్త:



ఇటీవల కురిసిన భారి వర్షాలకు మత్తడి దూకడంతో తెగిన గంభీరావుపేట మండలం మల్లారెడ్డిపేట పెద్దచెరువు మత్తడిని జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షులు తోట ఆగయ్య శనివారం పరిశీలించారు. మత్తడి కింది భాగం తెగిపోయి దాదాపు వంద ఎకరాల పంటలు రైతులు నష్టపోతున్నారని పలువురు రైతులు ఈ సందర్భంగా వాపోయారు. తక్షణం స్పందించిన బీఆర్ఎస్ అధ్యక్షులు ఫోన్ ద్వారా ఇరిగేషన్ అధికారులతో మాట్లాడి మరమ్మత్తులకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని కోరారు. ఆయన వెంట గ్రామ సర్పంచ్ శెట్టి మహేశ్వరి, ఎంపీటీసీ రాజేందర్, గ్రామశాఖ అధ్యక్షుడు హనుమాండ్లు, నాయకులు శెట్టి రవిలతో పాటు పలువురు రైతులు పాల్గొన్నారు. అనంతరం ఇటీవల విద్యుత్ షాక్‌తో మృతి చెందిన కొంపల్లి రాజమల్లు కుటుంబాన్ని జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షులు పరామర్శించారు.

# నేరాలు-దారుణాలు

## అర్ధరాత్రి ప్రైవేట్ పాఠశాల వ్యాన్ దగ్ధం

జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:



కరీంనగర్ జిల్లా హుజురాబాద్ నియోజక వర్గంలోని కమలాపూర్ మండలం కానిపర్తి గ్రామంలో శనివారం అర్ధరాత్రి హైటెక్ ఇంటర్నే షనల్ స్కూల్‌కు చెందిన స్కూల్ వ్యాన్ ప్రమాదవ శాత్తు అర్ధరాత్రి దగ్ధం అయింది. కమలాపూర్ మండల కేంద్రంలో కొంత కాలంగా నిర్వహిస్తున్న ప్రైవేట్ పాఠశాలకు చెందిన ఈ వ్యాన్ గ్రామంలోని రోడ్డు పక్కన పార్కింగ్ చేస్తారు. ఉదయం పిల్లలను పాఠశాలకు ఎక్కించుకుపోయి సాయంత్రం తీసుకువచ్చి పిల్లలను వదిలిపెట్టి వ్యాన్ ఇక్కడే ఉంచిపోతుంది. అలాంటిది అర్ధరాత్రి పూట వ్యాన్ తగలబడిపోవడానికి ప్రమాదవశాత్తు జరిగిందా..? మరెవరన్న తగలబెట్టారా..? అన్న అనుమానాలు విచారణలో తెలనున్నాయి. ఈ మేరకు పాఠశాల యాజమాన్యం కమలాపూర్ పోలీస్ స్టేషన్‌లో శనివారం ఫిర్యాదు చేసారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు పేర్కొన్నారు. సుమారు 6లక్షల రూపాయల ఆస్తినష్టం జరిగినట్లు యాజమాన్యం పేర్కొంది.

# రైతులకు పంటల సాగు పై అవగహన

కోనరావుపేట,ప్రభాతవార్త



కోనరావుపేట మండలం నిజామాబాద్ గ్రామంలో రైతులకు పంటల సాగు పై వ్యవసాయ కళాశాల విద్యార్థులు అవగహన కల్పించారు. శనివారం స్థానిక రైతు వేదికలో జగిత్యాల జిల్లా పొలాస వ్యవసాయ కళాశాల విద్యార్థులు రైతులకు ఆయ పంటల సాగు పై పటం వేసి ప్రత్యేక అవగహన కల్పించారు. మారుతున్న ఆధునిక పద్ధతులు, పంటల మార్పిడితో వచ్చే లాభాలు గురించి క్లుప్తంగా రైతులకు వివరించారు. నేల రకాలు, ఎలాంటి పంటలు వేస్తే దిగుబడులు అధికంగా వస్తాయని, భూసార పరీక్షలతో ఎలాంటి లాభాలు వంటి వాటిని పూర్తిగా అవగహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కేతిరెడ్డి అరుణ, ఉపసర్పంచ్ మల్లేశం, ప్యాక్స్ డైరెక్టర్ రాజిరెడ్డి, వార్డు మెంబర్లు మంగ,లక్ష్మన్, శ్రీనివాస్‌రెడ్డి, వ్యవసాయ కళాశాల అక్షయ,ఆర్థ్రా,కీర్తన,పద్మవాణి,రైతులు పాల్గొన్నారు.

# రామగిరి ఖిల్లా పై జెండా ఏర్పాటు చేసిన రత్నాపూర్ యువత

రామగిరి-ప్రభాతవార్త



రామగిరి మండలం రత్నాపూర్ లో గల రామగిరి ఖిల్లా పై రత్నాపూర్‌కు చెందిన యువకులు ఎంతో శ్రమించి ఖిల్లా పైకి ఎక్కి కాషాయ జెండాను ఏర్పాటు చేశారు.ప్రతి యేటా శ్రావణ మాసంలో భక్తులు అధిక సంఖ్యలో రామగిరి ఖిల్లా సందర్శించడం జరుగుతుంది.కాబట్టి ఎంతో శ్రమపడి ప్రతియేటా ఈ జెండా ఏర్పాటు చేయడం ఆనవాయితీగా జరుగుతుందని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో బోగె ప్రకాష్,బోగె నరేందర్,ముదుసు దీక్షిత్,పంజా బాలాజీ,పంజా బాలరాజు,కలవేన చందు,బాగాజి అజయ్,మేడ రవి,ఉదయ్,రావికంటి అరవింద్,పంజా సిద్దు పాల్గొన్నారు.

# రాబోయే ఎన్నికల్లో బిఎస్‌పిదే ప్రభంజనం

**పెద్దపల్లి నియోజకవర్గ ఇంచార్జీ దాసరి ఉష**

కాల్వశ్రీరాంపూర్, ప్రభాత వార్త:



రాబోయే ఎన్నికల్లో బిఎస్‌పిదే ప్రభంజనం అని పెద్దపల్లి నియోజకవర్గ ఇంచార్జీ దాసరి ఉష అన్నారు. కాల్వశ్రీరాంపూర్ మండలంలోని పెద్దరాత్‌పల్లి, ఇదిలాపూర్ గ్రామాలలో మన ఊరు - మన ఉష 25వ రోజు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరై ప్రతి ఇంటికి వెళ్ళి ప్రజల సమస్యలు తెలుసుకుంటూ బహుజన రాజ్యంలో అందించే పథకాల గురించి తెలియజేశారు. బహుజనుల అధికార దిశగా నడవాలని, ఎండనక, వాననక భారీ వర్షంలో కూడా యాత్రను విజయవంతం చేస్తున్న ప్రతి ఒక్క కార్యకర్తకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఎస్‌పి పెద్దపల్లి నియోజకవర్గ ఉపాధ్యక్షులు నార్ల గోపాల్ యాదవ్, జిల్లా జోనల్ మహిళ కన్వీనర్ కుమ్మరి సవిత, జిల్లా మహిళ కన్వీనర్ పూరేళ్ళ స్వప్న గౌడ్, పెద్దపల్లి అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి సాతురి అనిల్, కోశాధికారి ఎండి. రియాజ్, శ్రీరాంపూర్ మండల అధ్యక్షులు కుమ్మరికుంట రవి కుమార్, శ్రీరాంపూర్ గ్రామ మహిళా కన్వీనర్ కుమ్మరికుంట శారద, ఓదెల మండల అధ్యక్షులు పల్లె ప్రశాంత్, ఓదెల మండల మహిళా కన్వీనర్ మేకల శోభ, జుల్లపల్లి మండల అధ్యక్షులు సేపెల్లి కొమురయ్య, సుల్తానాబాద్ మండల కోశాధికారి అల్లెపు చంద్రశేఖర్, బిఎస్‌పి జిల్లా కన్వీనర్ మచ్చ రాహుల్, స్థానికులు బండారి సదానందం, అల్లపటి తులసీరామ్, కొక్కిస నిఖిల్ గౌడ్, నాగరాజు, సాతూరి రాజేశం, కుమారస్వామి, వివిధ మండల కమిటీ సభ్యులు సీనియర్ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, బిఎస్‌పి టీం తదితరులు పాల్గొన్నారు.

# ఫోటో గ్రాఫర్ వీరేశంకు అంతర్జాతీయ పురస్కారం

ఓదెల, ప్రభాత వార్త:



ఓదెల మండలం జీలకుంట గ్రామానికి చెందిన ఔత్సాహిక ఫోటోగ్రాఫర్ ఇరుకుల్ల వీరేశంకు ఫోటోగ్రఫిలో అత్యంత ప్రతిష్టాత్మకమైన అంతర్జాతీయ అవార్డు లభించింది. ఫ్రాన్స్ కు చెందిన ది ఇంటర్నేషనల్ ఫెడరేషన్ ఆఫ్ ఫోటోగ్రఫిక్ ఆర్ట్ (ఎఎఫ్ఐఎపి)సంస్థ అంతర్జాతీయంగా పలు దేశాల నుండి ఫోటోగ్రాఫర్ లు తీసిన ఛాయాచిత్రాలను పోటికి సేకరించి ప్రతి ఏటా ఉత్తమమైన ఫోటోగ్రాఫర్లకు ప్రశంసా పత్రాలను అందజేస్తుంది. ఈ క్రమంలో పోత్కపల్లిలో మాస్టర్ ఫోటో స్టూడియో నిర్వహిస్తున్న ఇరుకుల్ల వీరేశం గత మూడు సంవత్సరాల కాలంలో విశేషంగా శ్రమించి అనేక అద్భుత దృశ్యాలను తన కెమెరాలో బంధించి ఫ్రాన్స్‌లోని ఈ అంతర్జాతీయ ఫోటోగ్రఫి సంస్థకు పంపించగా వారు ఇతను ప్రతిభను గుర్తించి ఈ సర్టిఫికేట్ పంపించారు. అంతర్జాతీయ ఫోటోగ్రఫి దినోత్సవం సందర్భంగా, ఫ్రాన్స్ లోని ఈ సంస్థ ఇండియాలో పనిచేస్తున్న ఫోటోగ్రఫి అకాడమి ఆఫ్ ఇండియా (పిఏఐ) సంస్థ ద్వారా ఉత్తమ ఫోటోగ్రాఫర్లకు పురస్కారాలు అందజేస్తుంది. పిఏఐ దేశంలోని ప్రతిభావంతులైన ఫోటోగ్రాఫర్లను గుర్తించి వివిధ ప్రదేశాలలో ప్రముఖుల సమక్షంలో వారిని సన్మానిస్తుంది. ఇందులో భాగంగా పిఏఐ సంస్థ 184వ ప్రపంచ ఫోటోగ్రఫి దినోత్సవ వేడుకలు 18 ఆగస్టు విజయవాడ లోని బాలోత్సవ్ భవన్ లో సంస్థ వ్యవస్థాపకులు, ఛైర్మన్ టి. శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నేషనల్ మెడికల్ కమీషన్ డైరెక్టర్ డా. జబి రావు, ఆంధ్రప్రదేశ్ మాజీ ఉప సభాపతి మండలి బుద్ధ ప్రసాద్, మాజీ పార్లమెంట్ సభ్యులు గోకరాజు గంగరాజు తదితరులు ముఖ్య అతిథులుగా పాల్గొని ఇరుకుల్ల వీరేశంకు అంతర్జాతీయ పురస్కారం వచ్చినందుకు గాను ప్రశంస పత్రం అందజేశారు. ఈ సందర్భంగా విజేత ఇరుకుల్ల వీరేశం మాట్లాడుతూ.... గత తొమ్మిది సంవత్సరాల నుండి తాను ఆర్ట్ ఫోటోగ్రఫిని కొనసాగిస్తున్నానని తెలిపారు. ఉత్తమ ఛాయచిత్రాల కొరకు తాను అరకులోయ, పాపికొండలు, రామప్ప తదితర పర్యాటక ప్రదేశాలు, ఒరిస్సాలోని గిరిజన ప్రాంతాలు, మహారాష్ట్రలోని పూణే, బొంబాయి తదితర ప్రదేశాల్లో విస్తృతంగా పర్యటించి తన కెమెరాతో ఈ ఛాయాచిత్రాలను బంధించి పోటీలకు



పంపుతున్నానని పేర్కొన్నారు. గిరిజనుల జీవితాలను కళ్ళకు కట్టినట్లుగా చిత్రించి ప్రపంచానికి పరిచయం చేయాలని తపన ఉందని తెలిపారు. దాంతో పాటు కళ్ళను కట్టిపడేసే సుందర ప్రకృతి ప్రాంతాలు ఎక్కడ ఉన్న తన కెమెరాతో చిత్రీకరిస్తుంటానని పేర్కొన్నారు. ఒక ఛాయాచిత్రం ఎన్నో భావాలను వ్యక్తం చేస్తుందని, మనిషిలో ఆలోచనను రేకెత్తింప చేస్తుందని, తాను సైతం సమాజానికి ఉపయుక్తమయ్యే ఛాయచిత్ర మాలికను రూపొందించాలనే ఆశయంతో ఈ వృత్తిని కొనసాగిస్తున్నానని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం కవులు, కళాకారులను గుర్తించి ప్రోత్సాహిస్తున్న విధంగా తమను సైతం ఆదుకోవాలని ఆయన ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. అంతర్జాతీయంగా ప్రతిష్టాత్మకమైన ఈ అవార్డును సాధించడం పట్ల లోక్ సత్తా ఉద్యమ సంస్థ రాష్ట్ర నాయకులు నోముల శ్రీనివాస్ రెడ్డి హర్షం వ్యక్తం చేస్తూ వీరేశంను అభినందించారు. భవిష్యత్తులో మరింతగా రాణించి ఫోటోగ్రఫి రంగంలో దేశ ఖ్యాతిని అంతర్జాతీయ స్థాయిలో నిలబెట్టాలని ఆకాంక్షించారు.

# మున్సిపల్ కమీషనర్ కు శుభాకాంక్షలు తెలిపిన సర్పంచ్ ఓదెలు

రామగిరి-ప్రభాతవార్త



పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ మున్సిపల్ కమిషనర్ గా బాధ్యతలు చేపట్టిన రామగిరి మండలం నాగేపల్లి వాస్తవ్యులు తాటి మల్లికార్జున్ గౌడ్ ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం ఇచ్చి శాలువాతో సన్మానించిన నాగేపల్లి సర్పంచ్ కొండవేన ఓదెలు యాదవ్,బిఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు గద్దల శంకర్,ఆలయ కమిటి చైర్మన్ వేగోళపు శ్రీనివాస్,కొండవేన ప్రభాకర్ యాదవ్.ఈ సందర్భంగా వృత్తి రిత్యా మంచి పేరు సంపాదించి రాబోయే రోజుల్లో మరిన్ని ఉన్నత పదవులు అలంకరించాలని మున్సిపల్ కమీషనర్ ను వారు కోరారు.

# నూతన సంఘ భవనం పూజలు

కోరుట్ల రూరల్, ప్రభాతవార్త:



మండలంలోని చిన్నమెట్‌పల్లి గ్రామంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘ నూతన భవనంలో హోం,ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా పీఏసీఎస్ నూతన భవనంలో పీఏసీఎస్ చైర్మెన్ బండి భూమయ్య,డైరెక్టర్లు పూజలు చేశారు. ఈకార్యక్రమంలో ఎంపీపీ తోట నారాయణ,జిల్లా సర్పంచుల ఫోరం అధ్యక్షుడు దారిశెట్టి రాజేష్, పీఏసీఎస్ వైస్ చైర్మెన్ బొల్లిశెట్టి రాజేందర్,డైరెక్టర్లు రాజేందర్,మానసరెడ్డి, హన్మక్క,రాజేశం,ధనుంజయ్,రాజేందర్,వెంకటేష్,అనంతరెడ్డి,నరేష్,సాయిప్రసాద్,పీఏసీఎస్ చైర్మెన్‌లు జగన్‌మోహన్‌రావు,అదిరెడ్డి, నర్సారెడ్డి,భూమరెడ్డి, సాయిరెడ్డి,అయా గ్రామాల సర్పంచులు మాల్లారెడ్డి,గంగరాజు, ముత్తయ్య, నర్సు రాజనర్సయ్య,నాయకులు శేఖర్,మారుతి,తదితరులు పాల్గొన్నారు.

# కోరుట్ల వార్త



## ఘనంగా అమ్మవారికి పుష్పార్చన

కోరుట్ల, ప్రభాతవార్త



పట్టణంలోని ఝాన్సీ రోడ్‌లో గల త్రిశక్తి ఆలయంలో శ్రావణ శుక్రవారం పురస్కరించుకొని అమ్మవారికి పుష్పార్చన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో అమ్మవారికి ప్రత్యే అలంకరణతో వేదమంత్రాలతో ప్రత్యేక పూజలు, అభిషేకార్చనలు, కుంకుమ పూజలు చేపట్టారు. ఈ వేడుకల్లో గణేశ నవదుర్గా మండలి సేవా సమితి మహిళలు పాల్గొని అమ్మవారిని దర్శించుకొని మొక్కులు తీర్చుకు న్నారు. ఈ కార్యక్రమంలో నవదుర్గా మండలి గౌరవాధ్యక్షుడు కట్ట నారాయణ, అధ్యక్షుడు కటుకం గణేష్, ఉపాధ్యక్షుడు తాటిపాముల రమేష్, కార్యదర్శి గజ్జెల శంకర్, సహాయ కార్యదర్శి పోతని రాజేశ్వర్, కోశాధికారి అడువాల ప్రభాకర్‌లతోపాటూ నిర్వాహకులు, మహిళలు, భక్తులు పాల్గొన్నారు.

## కోరుట్లలో 5కే రన్ విజయవంతం

కోరుట్ల, ప్రభాతవార్త



కోరుట్ల పట్టణంలో శనివారం నిర్వహించిన 5కే రన్ విజయవంతం అయ్యింది. "ఓటు ఫర్ మా య్యర్" కార్యక్రమంలో స్థానిక మురళి కృష్ణ ఆలయం నుండి జాతీయ రహదారి మీదుగా నంది చౌరస్తా వరకు నిర్వహించిన 5కే రన్‌లో అధికారులు, ప్రజాప్రతినిధులు, విద్యార్థులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పాలు పంచుకున్నారు. ఈ రన్‌ను ఆర్డీఓ రాజేశ్వర్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆర్డీఓ రాజేశ్వర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు విధిగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. ఈ నెల 21నుండి ఓటర్ నమోదు ప్రక్రియ ప్రారంభం అవుతుందని, ఓటు హక్కు లేని పేర్లు నమోదు చేసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ రాజేశ్వర్, తహశీల్దార్ కిషన్, సీఐ ప్రవీణ్‌కుమార్, ఎస్సై కిరణ్‌కుమార్, పలు పాఠశాలల, కళాశాలల కరస్పాండెంట్స్, స్వచ్ఛంద సంస్థల నిర్వాహకులు పాల్గొన్నారు.

## కోరుట్లలో భారీ వర్షం

కోరుట్ల, ప్రభాతవార్త



కోరుట్లలో గురువారం రాత్రి నుండి ఎడతెరపి లేకుండా 8సెంటిమీటర్ల భారీ వర్షం కురిసింది. ఈ వర్షంతో లోతట్టు ప్రాంతాలైన ముత్యాల వాడ, గోవిందగిరి కాలనీ, ప్రకాశంరోడ్ ఏరియాల్లో రోడ్లపై వరద నీరు ప్రవహించడంతో కాలనీ వాసులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. అంబేడ్కర్‌నగర్ ప్రాంతంలోని ప్రాథమిక పాఠశాల శిథిలావస్థకు చేరడం భవనం నుండి వర్షపు నీరు తరగతి గదుల్లోకి చేరడంతో ఎలాంటి ప్రమాదం జరగకుండా ఎంఈఓ గంగుల నరేశం పాఠశాల విద్యార్థులను ఇండ్లలోకి పంపించారు. పాత ఇండ్లు, మట్టి గోడలు ఉన్న ఇండ్లను ఖాళీ చేయాలని, వాగు పరిసర ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మున్సిపల్ కమీషనర్ రాజేశ్వర్ సూచించారు. శుక్రవారం రాత్రి భారీ వర్షం నమోదు అయ్యే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు సూచిస్తుండంతో జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఎలాంటి ఇబ్బందులున్నా మున్సిపల్ అధికారులకు సమాచారం అందించాలన్నారు.

# పెండింగ్ ఫీజు రియింబర్స్మెంట్ బకాయిలు విడుదల చేయాలి

**ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు కసిరెడ్డి మణికంఠ రెడ్డి**

జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :



పెండింగ్ ఫీజు రియింబర్స్మెంట్ బకాయిలు విడుదల చేయకుండ విద్యార్థుల జీవితాలతో కెసిఆర్ ప్రభుత్వం ఆటలాడుకుంటుందని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు కసిరెడ్డి మణికంఠరెడ్డి ఆరోపించారు.జగిత్యాల పట్టణంలో ఏఐఎస్ఎఫ్ జనరల్ బాడీ జిల్లా కౌన్సిల్ సమావేశం జిల్లా అధ్యక్షులు సమీర్ అధ్యక్షతన శనివారం నిర్వహించగా ముఖ్య అతిథిగా తెలగాణ రాష్ట్ర అధ్యక్షుడు కసిరెడ్డి మణికంఠరెడ్డి హాజరయ్యారు.ఈ సందర్భంగా మణికంఠరెడ్డి మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యం కోసం ఉద్యమించిన దేశంలోనే మొట్టమొదటి విద్యార్థి సంఘం ఏఐఎస్ఎఫ్ అని,పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రియింబర్స్మెంట్ బకాయిలు రెండు ఏళ్లుగా అందించకుండా తెలంగాణ ప్రభుత్వం పేద విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతుందని విమర్శించారు.పై చదువులకు వెళ్లాలంటే యాజమాన్యాలు ఫీజులు కట్టాలని ఒత్తిడి తెస్తున్నాయని ఫీజు రీయింబర్స్మెంట్ ప్రభుత్వం ఇవ్వడం లేదు.ఇటువంటి సందర్భంలో విద్యార్థులు ఉన్నత చదువులు ఎలా సాగుతాయని మండిపడ్డారు.రాష్ట్ర ప్రభుత్వం ఫీజు రియింబర్స్మెంట్ స్కాలర్షిప్ బకాయిలను వెంటనే విడుదల చేయని పక్షంలో ప్రగతిభవన్ ముట్టడిస్తామని మణికంఠరెడ్డి హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష,కార్యదర్శిలు సమీర్,అక్రమ్,ఉపాధ్యాక్షులు మేకల సంజయ్,బాచ్చల రమేష్,జిల్లా కార్యదర్శి పవన్,వంశీ,షారుఖ్,సోషల్ మీడియా కన్వీనర్ శివసాయిరెడ్డి,నాయకులు గణేష్,మహేందర్, అఖిల్,రాహుల్,రంజిత్,జస్వంత్,అభిరామ్, రోహిత్,వివిధ మండలాల అధ్యక్ష,కార్యదర్శులు పాల్గొన్నారు.

# జగిత్యాలలో పాటలు పాడుతూ ఏఎన్ఎంల నిరసన

జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా వ్యాప్తంగా ఎడతెరపి లేకుండా వర్షం కురుస్తున్న పట్టు వదలని విక్రమార్కుల్లుగా తమ హక్కుల సాధన కోసం కాంట్రాక్టు,ఔట్ సోర్సింగ్ ఎఎన్ఎంలు తడుస్తూనే నిరసన దీక్ష కొనసాగించారు.వర్షంలో తడుస్తూ నిరసన చేస్తున్న ఎఎన్ఎంల దగ్గరికి స్థానికులు వెళ్లి మీ సమస్యలను కెసిఆర్ ఎందుకు పరిష్కరించడం లేదని మీ ఉసురు తగులుతదని శాపనార్థాలు పెట్టారు.మహిళలై ఉండి కుటుంబాలను వదిలిపెట్టి కరోనా సమయంలో ప్రాణాలకు తెగించి సేవలు అందించిన మీ నౌకర్లను గవర్నమెంట్లో ఎందుకు కలపడం లేదని పలువురు వృద్ధ మహిళలు దుయ్యబట్టారు.గత కొన్ని రోజులుగా తమ సర్వీస్ను క్రమబద్ధీకరించాలని కోరుతూ ఎఎన్ఎంలు వివిధ రీతుల్లో నిరసనలు తెలుపుతున్నారు.ఎఐటియుసి అనుబంధంగా ఉన్న రాష్ట్ర ఎఎన్ఎంల సంఘం ప్రధాన కార్యదర్శి గాండ్ల మధురిమ నేతృత్వంలో ఎఎన్ఎంలు ఏ.పద్మ,శిరీషమేరి,నీరజ, సంధ్య, శైలజ,జమున,ఎలిజబేత్,స్వరూప,గణిత,జయప్రద,సుమలత,ఊర్మిళ,సరోజ,విజయలక్ష్మి,రజిత,శారద తదితరులు పాల్గొన్నారు.

# అనారోగ్యంతో బాధపడుతున్న వారిని పరామర్శించిన ఎమ్మెల్యే సంజయ్కుమార్

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



జగిత్యాల పట్టణ 10వ వార్డు లింగంపేట్కు చెందిన ఆర్ఎంపి స్వామి అనారోగ్యంతో బాధపడుతూ ఉండగా,ధ్యాగల లక్ష్మిరాజం అనారోగ్యంతో బాధపడుతూ ఉండగా వారిని పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్న జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్కుమార్.వెంట కౌన్సిలర్ భారతి రాజయ్య,శ్రీనివాస్రెడ్డి,రమేష్,మాజీ సర్పంచ్ నర్సయ్య, చిరంజీవి, లక్ష్మణ్,మహేష్,దేవేంధర్,ధర్మయ్య,ప్రవీణ్,రాజేంధర్,నరేష్,తదితరులు పాల్గొన్నారు.

# ఎగ్జిబిషన్ నిర్వహణకు బహిరంగ వేలం

జగిత్యాల అర్బన్,ప్రభాతవార్త :

జగిత్యాల పట్టణంలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవాలయం ధర్మశాలకు సంబంధించిన సర్వే నంబర్ 171 నందు దాదాపు విస్తీర్ణం రెండు ఎకరాల భూమిలో మూడు నెలల కాల పరిమితితో తేది 01/09/2023 నుండి 30/11/2023 వరకు ఎగ్జిబిషన్ నిర్వహణ నిమిత్తం లీజుకు ఇచ్చుటకు గాను బహిరంగ వేలం తేది 19/08/2023 శనివారం రోజున రంగు రవి కిషన్ ఇన్స్పెక్టర్ జగిత్యాల డివిజన్ పరివేక్షణలో నిర్వహించినట్టు ఆలయ ఈవో పి.వేణుగోపాల్ తెలిపారు.ఇట్టి వేలం పాటలో శ్రీ కమటం మల్లికార్జున్ వండర్ వరల్డ్ ఫేర్ ఎక్సిబిషన్ కరీంనగర్ వారు రూ.13.10 లక్షలుతో హెచ్చుపాటు దారునిగా ఎన్నిక అయినాడు.ఈ కార్యక్రమంలో ఈవో విక్రమ్,జూనియర్ అసిస్టెంట్లు రజినికాంత్,రఘు,భార్గవ్,రవీంధర్, ప్రశాంత్ బాబు,తదితరులు పాల్గొన్నారు.

# నేడు కరువు కాలంలో సైతం కోటి ఎకరాల మాగాణి సాగు అవుతుంది

సారంగాపూర్,ప్రభాతవార్త :



నేడు కరువు కాలంలో సైతం కోటి ఎకరాల మాగాణి సాగు అవుతుంది అని రాష్ట్ర టిఎస్సిఎబి చైర్మన్ రవీంధర్రావు పేర్కొన్నారు.మండలంలో ప్యాక్స్ ఆధ్వర్యంలో రేచపల్లి,నాగునూర్ గోదాంలను ప్రారంభించారు. ఆయనతో పాటు జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్కుమార్,ఎమ్మెల్సీ ఎల్.రమణ,జెడ్పి చైర్పర్సన్ దావ వసంత,ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.ఒకప్పుడు పనికి రాని ప్యాక్స్ సంఘాలు నేడు రైతులకు ఎంతగానో ఉపయోగం ఉందంటే సిఎం కెసిఆర్ కృషి కీలకం అని ఆయన అన్నారు.నాబార్డు ద్వారా ప్రతి ప్యాక్స్ సెంటర్కు దాదాపు 2 కోట్ల వరకు రుణాలు అందించారని తెలంగాణ రాష్ట్రం ఏర్పడక ముందు 4 లక్షల మెట్రిక్ టన్నుల గోదాం సామార్ధ్యం ఉంటే నేడు 28 లక్షల మెట్రిక్ టన్నుల గోదాంలో నిర్మించామని అన్నారు.జగిత్యాల నియోజకవర్గంలో గతంలో 24 వేల ఎకరాల్లో పంట సాగు చేస్తేనేడు 63 వేల ఎకరాల్లో పంట సాగు అయిందని అన్నారు.ఎమ్మెల్యే సంజయ్కుమార్ మాట్లాడుతూ ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో 127 ప్యాక్స్ కేంద్రాల అభివృద్ధి వైపు నడిపించడంలో రవీంధ్రరావు పాత్ర కీలకమని అన్నారు.పేద రైతులకు ప్రైవేట్ వడ్డీ వ్యాపారుల నుండి అధిక వడ్డీ బాధలు తప్పించడంలో రవీంధర్రావు కృషి అభినందనీయమని అన్నారు.సహకార సొసైటీలను కంప్యూటరీకరణ చేసిన మొదటి రాష్ట్రం తెలంగాణ అని గతంలో 60 కోట్ల నష్టంతో కొనసాగుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు,అధికారులు, దితరులు పాల్గొన్నారు.

# సిఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేత

కమాన్పూర్-ప్రభాతవార్త



కమాన్పూర్ మండలం గుండారం గ్రామానికి చెందిన రాచకొండ సరోజ,దండే కనకయ్య లు అనారోగ్యంతో బాధపడుతూ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొంది జెడ్పీ చైర్మన్ పుట్ట మధు ద్వారా ముఖ్యమంత్రి సహాయనిధికి సిఫార్సు చేసుకున్నారు.రాచకొండ సరోజకు 36,000,దండే కనకయ్యకు 18,000 రూపాయలు మంజూరు కాగా అట్టి సిఎంఆర్ఎఫ్ చెక్కులను జెడ్పీ చైర్మన్ పుట్ట మధు ఆదేశాల మేరకు శనివారం గుండారం లో స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులతో కలిసి చెక్కులు అంద జేశారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# జగిత్యాల వార్త



# గాంధీజీ చిత్రాన్ని వీక్షించడానికి బారులు తీరుతున్న విద్యార్థులు

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



ఐదు రోజుల్లో గాంధీజి చిత్రాన్ని చూసిన 23,177/-మంది విద్యార్థిని,విద్యార్థులు.విద్యార్థుల్లో దేశభక్తి,జాతీయ భావాన్ని పెంపొందించేందుకు గాంధీ గొప్పతనాన్ని నేటి తరానికి తెలియజేసినందుకు రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులు వారి తల్లిదండ్రుల కోసం ప్రత్యేకంగా గాంధీ చిత్రాన్ని ఉచితంగా ప్రదర్శిస్తున్న విషయం తెలిసిందే.ఈ చిత్రాన్ని ఈనెల 14 నుంచి ఉచితంగా ప్రదర్శిస్తున్నారు.తొలిరోజు 3,555 విద్యార్థులు,వారి తల్లిదండ్రులు వీక్షించారు.ఈనెల 15గా స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని చిత్ర ప్రదర్శనకు విరాళం ఇచ్చారు.కాగా ఈనెల 16న చిత్ర ప్రదర్శనను తిరిగి ప్రారంభించారు.ఈనెల 16న,6,177 మంది,ఈ నెల 17న 5,159 మంది,ఈనెల 18న 3,783 మంది,శనివారం 4,503 మంది చిత్రాన్ని వీక్షించారు.కాగా ఈ చిత్రాన్ని ఈనెల 24 వరకు జిల్లాలోని అన్ని థియేటర్లలో ఉచితంగా ప్రదర్శిస్తారు.

# నిరుపేద యువతి వివాహానికి చేయూత

ధర్మపురి,ప్రభాతవార్త :



ధర్మపురి మండలం కమలాపూర్ గ్రామానికి చెందిన ఇండ్ల శృతి అనే పేద యువతి వివాహానికి ఎల్ఎం కొప్పుల స్వచ్ఛంద సంస్థ ఫక్షాన రూ.10 వేలు సాయం అందించారు.శృతి తల్లి చిన్నతనంలో మరణించగా తన బంధువుల ఇంట్లో పెరిగింది.ఆర్థికంగా ఇబ్బందులు ఉన్న పరిస్థితిలో సదరు యువతి వివాహం అదే గ్రామానికి చెందిన ఓ యువకుడితో శనివారం జరగగా ఎల్ఎం కొప్పుల స్వచ్ఛంద సంస్థ చైర్పర్సన్ కొప్పుల స్నేహలత స్పందించి రూ.10 వేలు పంపించారు.వాటిని బిఆర్ఎస్ నాయకులు యువతికి అందించారు.

# ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులను ధరఖాస్తులు లేకుండా విచారణ జరిపి ఇవ్వాలి

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతి సంవత్సరం ఇచ్చే తెలంగాణ రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయుల అవార్డును ఉపాధ్యాయులచే ధరఖాస్తులు పెట్టి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు ఇవ్వాలనే విధానాన్ని రద్దు చేసి మండల స్థాయిలో సీనియర్ ఉపాధ్యాయులచే ఒక కమిటీ ఏర్పాటు చేసి వారిచే అన్ని రంగాల్లో నైపుణ్యం సాధించిన ఉపాధ్యాయులను ఎంపిక చేసి ఇవ్వాలని ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘం జగిత్యాల జిల్లా అధ్యక్షులు నునావత్రాజు,ప్రధాన కార్యదర్శి నిలేటి ఎల్లయ్య రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.అవార్డులకు ధరఖాస్తులు అవసరం లేదని మండల విద్యాశాఖ అధికారులే అంతర్గతంగా విచారణ జరిపి ఉపాధ్యాయుల యొక్క పనితీరు ఆధారంగా అవార్డులు ఇచ్చి సన్మానించి పదివేల నగదు పారితోషికం ఇవ్వాలని సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు.

# ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షం...మళ్ళీ తెగిన మోడల్ స్కూల్ రోడ్డు

మల్లాపూర్ - ప్రభాతవార్త :



ఎడతెరిపిలేకుండా రాష్ట్ర వ్యాప్తంగా కురుస్తున్న వర్షాల కారణంగా మల్లాపూర్ మండల కేంద్రంలోని మోడల్ స్కూల్ సమీపంలోని రోడ్డు శనివారం మళ్ళీ తెగిపోయింది. రోడ్డు తెగిన కారణంగా రహదారి గుండా పాఠశాలలకు వెళ్ళాల్సిన విద్యార్థులు, ఉపాధ్యాయులు ఆ రహదారి గుండా ప్రయాణించాల్సిన వాహనదారులు గమ్య స్థానానికి వెళ్ళలేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు గతంలో ఇలా ఎన్ని సార్లు మోడల్ స్కూల్ రోడ్డు తెగిన, కొట్టుకుపోయిన తరుణంలో ప్రజాప్రతినిదులు, అధికారులు వచ్చి పరిశీలించి తాత్కాలిక మరమ్మత్తులు చేయించి చేతులు దులుపుకోవడంతో మళ్ళీ రోడ్డు పరిస్థితి మొదటికి చేరుకుంటుంది. దీంతో విద్యార్థులు, ప్రజలు, రైతులు, ఉపాధ్యాయులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కాగా మోడల్ స్కూల్‌కు వెళ్ళే దారి పై భాగాన చెరువు ఉండడంతో భారీ వర్షాలకు నీరు భారీగా చెరువులో నిండడంతో చెరువు మత్తడితో పొంగి ఇలా రోడ్డు మీదకి రావడంతో రోడ్డుకు కోతకు గురవుతుంది. ఇలా వర్షపు వరద నీటి ప్రవాహానికి రోడ్డు చాలా సార్లు తెగిపోతుందని ప్రజాప్రతినిధులు, అధికారులు స్పందించి తెగిన రోడ్డుకు తాత్కాలిక మరమ్మత్తులు కాకుండా శాశ్వత పరిష్కారంగా రహదారిపై బ్రిడ్జి నిర్మాణం చేపట్టి విద్యార్థులకు, వాహనదారులకు, ప్రజలకు ఇబ్బందుల నుండి ఉపశమనం కల్గించాలని గ్రామస్థులు కోరుతున్నారు.

# మోడల్ స్కూల్ విద్యార్థుల సమస్యలపై అధికారులు స్పందించాలి

మల్లాపూర్ - ప్రభాతవార్త :

మల్లాపూర్ మోడల్ స్కూల్ సంక్షేమ హాస్టల్ విద్యార్థుల సమస్యలపై అధికారులు స్పందించకుంటే పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని బిజెవైఎం మండలాధ్యక్షుడు పందిరి నాగరాజు తెలిపారు. శనివారం మల్లాపూర్ మండల కేంద్రంలో బిజెవైఎం మండలాధ్యక్షుడు స్థానిక విలేకరులతో మాట్లాడుతూ మల్లాపూర్ మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాల హాస్టల్ విద్యార్థులు కనీస సౌకర్యాలు లేక రోడ్డు మీదకి వచ్చి ఆందోళన చేస్తున్నప్పటికి అధికారులకు చలనం లేదని రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు సన్నం బియ్యంతో భోజనం ఏర్పాటు చేస్తామని రాష్ట్ర శాసనసభలో సిఎం కెసిఆర్ ప్రకటించారాని ఆచరణలో మాత్రం టిఆర్ఎస్ ప్రభుత్వం విఫలమైందన్నారు. కేజి టు పిజి ఉచిత విద్య ఉత్త మాటలేనని విద్యార్థులు కనీస సౌకర్యాలు కల్పించాలని కోరడంలో ఎలాంటి తప్పు లేదని సాంఘిక సంక్షేమ హాస్టళ్ళు సంక్షోభ హాస్టల్‌గా మారాయని విద్యార్థులకు కనీస తాగునీటి సౌక్యం, హాస్టల్‌కు వెళ్ళడానికి సరైన రోడ్డు మార్గం, వేడినీళ్ళ సదుపాయం లేకపోవడం దారుణమన్నారు. మెను ప్రకారంగా భోజనం పెట్టకుండా విద్యార్థులను ఇబ్బంది పెట్టడం సిగ్గుచేటని పర్మినెంట్ వార్డెన్‌ను నియమించాలని విద్యార్థులు కోరుతున్నారాని తెలిపారు. తక్షణమే స్థానిక ఎమ్మెల్యే, జిల్లా కలెక్టర్, సంబంధితాధికారులు స్పందించి విద్యార్థుల సమస్యలు



పరిష్కారించాలని లేని పక్షంలో బిజెవైఎం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని తెలిపారు. టిఆర్ఎస్ ప్రభుత్వ హాయంలో సంక్షేమ హాస్టల్‌లు సంక్షోభ హాస్టల్‌లుగా ఎందుకు మారుతున్నాయో రాష్ట్ర ప్రభుత్వం సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెవైఎం, బిజెపి నాయకులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రపంచ ఫోటోగ్రఫి దినోత్సవం

మెట్‌పల్లి అర్బన్ - ప్రభాతవార్త :



ప్రపంచ ఫోటోగ్రఫి దినోత్సవంను పురస్కరించుకుని ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ ఆసోసియేషన్ ఆధ్వర్యంలో పట్టణంలోని ఓ ఫంక్షన్ హాల్‌లో కేక్ కట్ చేసి శనివారం సంబురాలు జరుపుకున్నారు. అనంతరం ఫోటో గ్రాఫర్‌లందరికి ఘన సన్మానం చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమయపాలన పాటించకుండా చేసే ఒకే ఒక వృత్తి ఫోటో అండ్ వీడియో వృత్తి అని ఒక ఫోటో ఎన్నో మధురానుభూతులను గుర్తుకు చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులు ముదాం శ్రీనివాస్, గుజ్జెటి శ్రీనివాస్, మహేష్, ఉదయ్ ప్రసాద్, రజినికాంత్, శ్యామ్, నవీన్, తదితరులు పాల్గొన్నారు.

## మల్లాపూర్‌లో...

ప్రపంచ ఫోటోగ్రఫి దినోత్సవంను పురస్కరించుకుని మల్లాపూర్ మండలంలోని వివిరావుపేట గ్రామంలో యువకులు, నాయకులు స్థానిక ఫోటోగ్రాఫర్స్ మిడిదొడ్డి మల్లేష్, పెంబి మహేష్, మామిడిపెల్లి నాగరాజులను శాలువతో శనివారం ఘనంగా సన్మానించారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు. ఈమేరకు ఫోటోగ్రాఫర్స్, వీడియో గ్రాఫర్స్ సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో నాయకులు పెనుకుల ఆశోక్, బిట్ల నరేష్, మచ్చర్ల దశరెడ్డి, డా.శేఖర్, నరేష్, మ్యాకల మహేష్, హైమద్, గ్రామస్థులు పాల్గొన్నారు.

# వర్షంలో సైతం ప్రజాసేవే లక్ష్యం..

## - మానకొండూర్ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్

తిమ్మాపూర్,ప్రభాత వార్త:

వర్షం ను సైతం లెక్కచేయకుండా ప్రజా సేవే తన తన లక్ష్యంగా ,ప్రతినిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యలను నేరుగా తెలుసుకుంటూ రోజు రోజు ప్రజాధరణ పొందుతూ తొలిపొద్దు పర్యటనతో దూసుకెళ్తుతున్నారు. రాష్ట్ర సాంస్కృతి సారధి చైర్మన్,మానకొండూర్ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ శనివారం వేకువ జామున తిమ్మాపూర్ మండలం రేణికుంట గ్రామానికి చేరుకొని వర్షంలో సైతం గ్రామంలో విస్తృతంగా పర్యటిస్తూ,ప్రజలతో మమేకమవుతూ సమస్యలను సత్వరమే పరిష్కరించారు. అనంతరం ఇటీవల అనేక కారణాలతో మృతి చెందన కుటుంబాలను ఎమ్మెల్యేరసమయి బాలకిషన్ పరామర్శించి తన సానుభూతి తెలిపారు. మండలంలోని ఇందిరా నగర్‌లో మన్నెంపల్లి గ్రామానికి చెందిన దుర్గం ప్రసాద్ యొక్క ఎస్‌బిఐ వినియోగదారుల సేవా కేంద్రాన్ని మానకొండూర్ శాసన సభ్యులు రసమయి బాలకిషన్



ప్రారంబించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు కాటిక వినోద రాజమౌళి, బోయిని కొంరయ్య,వైస్ యంపీపీ,వీరారెడ్డి,మన్నెంపల్లి ఉప సర్పంచ్ పొన్నంఅనిల్ గౌడ్,బిఆర్ఎస్ నాయకులు ఎలుక అంజనేయులు,దుర్శేటి లక్ష్మణ్ పారునంది జలపతి తదితరులు పాల్గొన్నారు.

# యాదవ జిల్లా ప్రధాన కార్యదర్శికి ఆత్మీయ సన్మానం

గోదావరిఖని, ప్రభాతవార్త.

రామగుండం కార్పొరేషన్ యాదవ సంఘం ఆధ్వర్యంలో ఇటీవల నూతనంగా అఖిల భారత యాదవ మహాసభ జిల్లా ప్రధాన కార్యదర్శిగా నియమితులైన గుంపుల ఓదెలు యాదవ్‌ను శనివారం గోదావరిఖనిలో ఆత్మీయంగా సన్మానించారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు మేకల మల్లేశం యాదవ్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ రాజేందర్ యాదవ్, పాతపల్లి రవి కుమార్ యాదవ్, ఆవుల రాజేష్ యాదవ్, మేకల పోశం యాదవ్, మేకల సమ్మయ్య యాదవ్ తదితరులున్నారు.



# మెట్‌పల్లి వార్త



# నిరుపేద కుటుంబానికి ఫ్రెండ్స్ వేల్ఫేర్ ట్రస్ట్ చేయూత

మల్లాపూర్ - ప్రభాతవార్త :



మల్లాపూర్ మండలంలోని మొగిలిపేట గ్రామానికి చెందిన న్యావనంది పోచన్న ఆనారోగ్యంతో మృతి చెందిన విషయాన్ని తెలుసుకున్న మెట్‌పల్లికి చెందిన ఫ్రెండ్స్ వెల్ఫేర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మృతుని కుటుంబాన్ని శనివారం పరామర్శించి చేయూతగా 25కెజిల రైస్ బ్యాగ్‌ను, నెలకు సరిపడా నిత్యావసర సరుకులను శనివారం అందజేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ అధ్యక్షుడు శ్రీనివాస్, సభ్యులు రాంప్రసాద్, రాజుకుమార్, విజయ్, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ టికెట్‌కు దరఖాస్తు చేసిన శ్రీనివాస్‌రెడ్డి

మెట్‌పల్లి అర్బన్ - ప్రభాతవార్త :



రాబోయే ఎలక్షన్ల దృష్ట్యా కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే టికెట్ కోసం మెట్‌పల్లి జడ్పిటిసి భర్త కాటిపెల్లి శ్రీనివాస్‌రెడ్డి శనివారం హైదరాబాద్ గాంధీ భవన్‌లో దరఖాస్తు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు మోహన్‌రెడ్డి, కిసాన్ సెల్ నాయకులు మహేంధర్‌రెడ్డి, నాయకులు గడ్డం లక్ష్మీరెడ్డి, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# యువజన కాంగ్రేస్ మానకొండూర్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శిగా మహ్మాద్ ఆశిక్ పాషా

తిమ్మాపూర్ ప్రభాత వార్త:



తిమ్మాపూర్ మండలం పోలంపల్లి గ్రామానికి చెందిన మహ్మాద్ ఆశిక్ పాషాను యువజన కాంగ్రేస్ మానకొండూర్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శిగా నియామించినట్లు యువజన కాంగ్రేస్ జిల్లా అద్యక్షులు పడాల రాహుల్ ఉత్తర్వులను అందించారు.ఈ సందర్భంగా అశిక్ పాషా మాట్లాడుతూ రాన్ను ఎన్నికల్లో కాంగ్రేస్ పార్టీ బారీ మెజార్టీతో గెలువటానికి శక్తి వంచనలేకుండా కృషిచేస్తానని అన్నారు.నా నియమాకానికి సహకరించిన ప్రతి ఒక్కరికికృతజ్ఞతలు తెలిపారు.

# ప్రతి ఒక్కరు తప్పనిసరిగా ఓటు హక్కు వినియోగించుకోవాలి

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త



జిల్లాలో ఓటు హక్కును కల్గిన వారందరు ఓటు హక్కును వినియోగించుకోవాలని అర్డీవో అనందర్ కుమార్ అన్నారు. శనివారం అంబేద్కర్ చౌరస్తా నుండి బతుకమ్మ ఘట్ వరకు ఓటరు అవగాహన 5కే రన్ నిర్వహించారు.ఈ సందర్భంగా అర్డీవో మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన యువతి,యువకులు ప్రతి ఒక్కరు ఓటరుగా నమోదు చేసుకోవలని అన్నారు.ప్రజల్లో చైతన్యం కలిగించేందుకు ఎన్నికల భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఐ ఓటు ఫర్ షుర్ నినాదంతో 5 కే రన్ నిర్వహించడం జరిగిందన్నారు. పోలింగ్ రోజున ఎన్ని సమస్యలు ఉన్న ప్రతి ఒక్కరు బాధ్యతగా ఓటు హక్కు వినియోగించుకోవాలని ప్రజాస్వామ్య దేశంలో ఓటు సక్రమంగా వినియోగించుకోవాలని అర్డీవో తెలిపారు.ఈ అవగాన 5కే రన్ లో ఎఈఅర్వో షరీఫ్, విద్యార్థులు, కళాశాల ప్రిన్సిపల్‌లు పాల్గొన్నారు.

## ఫొటో ఓ తీపి జ్ఞాపకం

ముత్తారం, ప్రభాతవార్త.



ఫొటో ఓ తీపి జ్ఞాపకమని ముత్తారం ఎంపిపి జక్కుల ముత్తయ్య అన్నారు. ముత్తారం మండల ఫొటో అండ్ వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు అనుము వీరాస్వామి ఆధ్వర్యంలో 183వ ప్రపంచ ఫొటో గ్రఫీ దినోత్సవ వేడుకలను మండల కేంద్రంలోని ఓ ఫంక్షన్ హాల్‌లో శనివారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంపిపి జక్కుల ముత్తయ్య పటేల్ హాజరయ్యారు. ఈ సందర్భంగా కెమెరా సృష్టి కర్త లూయిస్ జాక్వెస్ మండే దాగురే చిత్ర పటానికి పూలమాలలు వేసి, జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతీ ఫొటో ఒక సందర్భాన్ని గుర్తు చేస్తూ మిగిలే జ్ఞాపకమని అన్నారు. లూయిస్ దాగురే సృష్టించిన కెమెరాతో ఎంతో మంది జీవనోపాధి పొందుతున్నారని అన్నారు. ఫొటోగ్రాఫర్ల సేవలు వెలకట్టలేనివని అన్నారు. అనంతరం పలువురు ఫొటోగ్రాఫర్లను సన్మానించారు. కార్యక్రమంలో సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు నూనె కుమార్, మాజీ సర్పంచ్ చెలుకల అశోక్ యాదవ్, ఎఎంసి డైరెక్టర్ పప్పు చంద్రమౌళి, ఫొటోగ్రాఫర్ల ప్రధాన కార్యదర్శి వైద్య రాజేందర్, ఉపాధ్యక్షులు తిర్రి శ్రీనివాస్, కోశాధికారి గుట్ల తిరుపతి, సలహాదారుడు సముద్రాల శంకర్ తదితరులున్నారు.

## అర్హులైన ఫొటో, వీడియో గ్రాఫర్లందరికీ సంక్షేమ ఫలాలు అందేలా కృషి

గోదావరిఖని, ప్రభాతవార్త.



ప్రపంచ ఫొటో గ్రఫీ దినోత్సవాన్ని పురస్కరించుకొని గోదావరిఖని పట్టణ ఫొటో వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షులు రెడ్డి భాస్కర్ అధ్యక్షతన స్థానిక ఫంక్షన్ హాల్‌లో శనివారం వేడుకలను నిర్వహిచారు. ముఖ్య అతిథిగా రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన కేక్ కట్ చేసి పంచారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అర్హులైన ఫొటో, వీడియో గ్రాఫర్‌కు ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందేలా కృషి చేస్తానని అన్నారు. అర్హులైన ఫొటో, వీడియో గ్రాఫర్‌లకు బిసి బంధు, దళిత బంధు, మైనారిటీ బంధు అందిస్తామని అన్నారు. అనంతరం సీనియర్ ఫొటో గ్రాఫర్స్ దుస్స మహేష్, సంగ సురేందర్, కందికంట్ల రమేష్ దంపతులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి పోగుల విజయ్ కుమార్, మహిళా విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డివిఆర్ తులసి, గోదావరిఖని అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి శనిగరపు మల్లేష్, కోశాధికారి బండారి ప్రసాద్, కార్పొరేటర్లు జెవి రాజు, సాగంటి శంకర్, బాలరాజ్‌కుమార్, యూనియన్ కన్వీనర్ బైరం సతీష్, సలహాదారులు గుడూరి శ్యాంసుందర్, బాలసాని కుమారస్వామి, వేముల రమేష్, గడ్డం కుమారస్వామి, దాగం రాకేష్, గడమల్ల రఘు, శ్రీధర్, మోర విక్రమ్, ఇర్ఫాన్, సుబ్రహ్మణ్యం, శ్రీనివాస్, నామని గణేష్, గట్టు బీష్మ తదితరులున్నారు.

## మీ కోసం కార్యక్రమంతో అవగాహన కలిగి సిసి కెమెరాల ఏర్పాటు

ముస్తాబాద్, ప్రభాతవార్త.



ఎస్పీ అఖిల్ మహాజన్ ఆదేశాల మేరకు మండలంలో స్థానిక పోలీసులు నిర్వహించిన మీ కోసం కార్యక్రమం ద్వారా అవగాహన పొందిన సుభాష్ నగర్ ముదిరాజ్ కుల సంఘ సభ్యులు నేరాల నియంత్రణకు సిసి కెమెరాలు ఎంతగానో దోహద పడుతాయని గ్రహించి ముస్తాబాద్ సుభాష్ నగర్ ముదిరాజ్ కమ్యూనిటీ భవనం వద్ద సిసి కెమెరాలను ఏర్పాటు చేయగా, ఎస్ఐ శేఖర్ రెడ్డి వాటిని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఒక్క సిసి కెమెరా వంద మంది పోలీసులతో సమానమని, ప్రతీ ఒక్కరూ తమ ఇంటి పరిధిలో సిసి కెమెరాలను అమర్చుకోవలని, వాణిజ్య వ్యాపార సముదాయాలతో పాటు ప్రధాన కూడళ్ల వద్ద తప్పనిసరిగా సిసి కెమెరాలు అమర్చుకుంటే నేరాల నియంత్రణకు ఎంతగానో ఉపయోగం ఉంటుందని, ప్రజల రక్షణ కోసం పోలీసులు గా మా విధులు మేము బాధ్యతగా నిర్వహిస్తున్నామని, శాంతి భద్రతల పరిరక్షణలో మీవంతు సహాయ సహకారాలు కూడా అందించి, వాణిజ్య వ్యాపారస్తులు అందరూ సిసి కెమెరాల ఏర్పాటుకు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సుభాష్ నగర్ సంఘం నాయకులు, సభ్యులు తదితరులున్నారు.

## ఓటు హక్కు వినియోగంపై అవగాహన కార్యక్రమం

సైదాపూర్, ప్రభాత వార్త:



ఓటు హక్కు, వినియోగంపై అవగాహన కార్యక్రమం మండల తహశీల్దార్ దూలం మంజుల, ఎస్ఐ జన్ను ఆరోగ్యం ఆధ్వర్యంలో సైదాపూర్ మండల కేంద్రంలో జరిగింది. సైదాపూర్ మండల కేంద్రంలో శనివారం తెలంగాణ ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఓటు యొక్క ప్రాముఖ్యత, ఓటు హక్కు వినియోగించడం కోసం అవగాహన కార్యక్రమంలో భాగంగా కొత్త బస్టాండ్ ఆవరణ నుండి ఓట్ ఫర్ సూర్ 5 కె రన్ శనివారం ఉదయం 6 గంటలకు మండల తహశీల్దార్ దూలం మంజుల, ఎస్ఐ జన్ను ఆరోగ్యం ఆధ్వర్యంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ.... ప్రతి ఒక్కరు ఓటు హక్కును ఖచ్చితంగా వినియోగించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వాకర్స్ అసోసియేషన్ గ్రామ అధ్యక్షులు కూతురు విద్యాన్ రెడ్డి, ఆర్ఐ శరత్, సీనియర్ అసిస్టెంట్ రంజిత్, విక్రం రెడ్డి, సామాజిక కార్యకర్త గాదపాక కుమార్ రాజా, వాకర్స్ అసోసియేషన్ సభ్యులు తుమ్మ అశోక్, కొత్త మధుసూదన్ రెడ్డి, పోలోజు రాజు, బర్మవత్ అక్షయ శ్రీనివాస్, బోనగిరి అనిల్, మాడెపు రాహుల్, పోడిశెట్టి అరుణ్ కుమార్, వంగ సాగర్, మద్దెల లఖిల్, దొంత సురేష్, రామకృష్ణ, శివ ప్రసాద్, అభిషేక్, ప్రభుత్వ శాఖల సిబ్బంది, వివిధ మహిళ సంఘాల ప్రతినిధులు, గ్రామ నాయకులు, సామాజిక సేవకులు, యువకులు పాల్గొన్నారు.

# రాజన్న సిరిసిల్ల వార్త

## విద్యార్థుల చదువు వివరాలు ఎప్పటికప్పుడు ఉపాధ్యాయిలను అడిగి తెలుసుకోవాలి

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త



విద్యార్థుల చదువు,పాఠశాలలో బోధన తల్లి దండ్రులు తెలుసుకోవాలని డిఈవో రమేష్ అన్నారు. శనివారం కుసుమ రామయ్య పాఠశాలలో విద్యార్థులు వేసిన చిత్ర పటాల ప్రదర్శనను డిఈవో రమేష్ ప్రారంభించారు.అనంతరం పాఠశాలలో ఏర్పాటు చేసిన తల్లి దండ్రుల సమావేశంలో డిఈవో మాట్లాడుతూ పాఠశాలలో బోధన ఎలాగా జరుగుతుందో తెలుసుకోవాలని తల్లిదండ్రులకు సూచించారు.డిఈవో మాట్లాడుతూ విద్యార్థులకు ప్రభుత్వం మధ్యాహ్న భోజనం, రాగి జావ అందజేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి రఘుపతి, ప్రధానోపాధ్యాయిరాలు భాగ్యరేఖ, తిరుపతి, అర్చన మాధురి, విమోచన, విజలక్ష్మి, రమేష్, వెంకట్, రాములు, రవి, రవికిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ ఎంపికలో అన్ని మేనేజ్మెంట్‌ల ఉపాధ్యాయిలకు అవకాశం కల్పించండి

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త



ప్రభుత్వం విద్యాశాఖ ద్వారా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులకు అన్ని మెనేజ్మెంట్‌ల ఉపాధ్యాయిలకు అవకాశం కల్పించాలని టిపిటిఎఫ్ జిల్లా అధ్యక్షుడు దోర్నాల భూపాల్ రెడ్డి అన్నారు. శనివారం డిఈవో కార్యాలయంలో టిపిటిఎఫ్ అధ్వర్యంలో డిఈవో రమేష్‌కు వినతి పత్రం జిల్లా అధ్యక్షుడు అందజేశారు.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు మాట్లాడుతూ ఉత్తమ అవార్డుల ద్వారా సత్కరించబడే ఉపాధ్యాయిలగా ఎంపిక చేయబడే ప్రక్రియాలో జిల్లా పరిషత్, ప్రభుత్వ ఉపాధ్యాయిలతో పాటు మోడల్ పాఠశాల, కస్తూర్బా అర్బన్ రెసిడెన్షియల్ ఉపాధ్యాయిలను పరిగణిలోకి తీసుకోవాలని అన్నారు. 10 సంవత్సరం సేవ కాలం పూర్తి కానందున గతంలో మోడల్ స్కూల్ ఉపాధ్యాయిలకు ఉత్తమ ఉపాధ్యాయ కేటగిరిలో అవకాశం ఇవ్వబడలేదని అన్నారు.10 సంవత్సర కాలం పూర్తి అయినందున పరిగణలోకి తీసుకోవాలని అన్నారు. ఎస్ఎస్‌సి విద్యార్థులకు మన జిల్లాలో ప్రత్యేకంగా నిర్వహించబడుతున్న నెల వాని పరీక్షలకు రెండు చొప్పున నిర్వహించడం వలన ప్రతి నెల 3 రోజుల పని దినాలని కోల్పవలసి వస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో రమానాథ్ రెడ్డి పాల్గొన్నారు.

## చందుర్తిలో ప్రపంచ ఫొటో గ్రఫీ దినోత్సవ వేడుకలు

చందుర్తి, ప్రభాతవార్త.

184వ ప్రపంచ ఫొటో గ్రఫీ దినోత్సవ వేడుకలను చందుర్తి మండల కేంద్రంలో శనివారం ఛాయచిత్ర ఫొటో, వీడియో గ్రాఫర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఫొటోగ్రఫీ విశిష్టతను వివరించారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ తిప్పని శ్రీనివాస్, సెస్ డైరెక్టర్ పొన్నాల శ్రీనివాస రావు, మండల కో ఆప్షన్ సభ్యులు బత్తుల కమలాకర్, ఫొటో గ్రాఫర్ అసోసియేషన్ అధ్యక్షుడు కైర లింగయ్య, ప్రధాన కార్యదర్శి తాటికొండ నరేష్, కోశాధికారి ఉదయ్ కుమార్, గౌరవ అధ్యక్షులు తౌటు సురేష్, ఆసినిపర్తి కుమార్, ఉపాధ్యక్షులు బండ శ్రీకాంత్, నాయకులు సిరికొండ శ్రీనివాస్, పులి సత్యం గౌడ్ తదితరులున్నారు.

# ఇప్పుడు ఇదంత ట్రాయల్.. బిజెపి రాష్ట్ర ఎన్నికల కన్వీనర్ ఈటల

## రేపు జరగబోయే ఎన్నికల్లో.. సినిమా చూపించేది ప్రజలు..

## చూడబోయేది బిఆర్ఎస్ నేతలు

**జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రం ఆవిర్భావించిన తర్వాత కట్టుకథలకు పుట్టినిల్లుగా మారిన ప్రగతి భవన్ ప్రజాపరిపాలన, అన్ని వర్గాల ప్రజలను తొమ్మిదిన్నర సంవత్సరాల కాలంలో మసిపూసి మారెడుకాయ చేసి, ఇప్పుడు తిరిగి ఎన్నికలు వస్తున్న తరుణంలో ముఖ్యమంత్రి కేసిఆర్‌కు ప్రజలు, సంక్షేమ పథకాలు అందరు గుర్తుకువస్తారని ఈటల రాజేందర్ బిఆర్ఎస్ ప్రభుత్వంపై శనివారం విరుచుకుపడ్డారు. విలేకరుల సమావేశంలో శుక్రవారం రాష్ట్ర ఐటి శాఖ మంత్రి కేటిఆర్ విలేకరులతో మాట్లాడిన సందర్భంలో ఇందాక చూసింది ట్రాయల్ మాత్రమే.. ఇక ముందు సినిమా చూపిస్తామన్న మాటలను విలేకరులు శనివారం ఈటల రాజేందర్ దృష్టికి తీసుకుపోగా, ఘాటుగా స్పందిస్తూ బిజెపి ఎన్నికల కన్వీనర్ ఈటల రాజేందర్ ప్రభుత్వ పరిపాలన తీరును పసగడుగుల కడిగిపారబోసారు. ఈటల రాజేందర్ మాట్లాడుతూ రేపు జరగబోయే ఎన్నికలలో సినిమా చూపించేది తెలంగాణ రాష్ట్ర ప్రజలని.. సినిమా చూడబోయేది బిఆర్ఎస్ పార్టీ నేతలని, ఇప్పుడు చూస్తున్నదంతా ట్రాయల్ అని ఈటల రాజేందర్ స్పందించారు. కేసిఆర్ తెలంగాణ రాష్ట్రం సాధించిన తర్వాత గడిచిన రెండు సాధారణ ఎన్నికలలో ప్రజలకు ఇచ్చిన ఏ హామీలను నెరవేర్చారో...తేటతెల్లం చేయాలని ఈటల రాజేందర్ డిమాండ్ చేసారు. దళితున్ని ముఖ్యమంత్రిని చేసావా..? దళితుల కుటుంబానికి 3ఎకరాల భూమికి సాగుభూమి ఇచ్చావా..? నిరుద్యోగ యువతకు ప్రతియేటా లక్ష ఉద్యోగాలు భర్తీ చేసావా..? కేజి టు పిజి వరకు ఉచిత విద్యను అందించావా..? నిరుద్యోగ భృతి ఇస్తానని గత ఎన్నికల్లో మాట ఇచ్చి ఈ రోజు వరకు ఇచ్చావా..? రాష్ట్రంలో ముఖ్యంగా మహిళలకు రక్షణ లేకుండా పోయిందని, అర్ధరాత్రి విషయం పక్కనబెడితే, పట్టపగలు రాష్ట్ర రాజధానిలో మహిళలకు రక్షణ ఉందా అని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు..? 2021 ఉప ఎన్నికలలో హుజురాబాద్‌లో బిజెపి అభ్యర్థిగా నన్ను ఓడించడానికి ప్రగతిభవన్ నుండి నీవు పంపించిన వేల కోట్ల ధనం, దళితులను మభ్యపెట్టి దళితబంధు పథకం ప్రవేశపెట్టి పైలేట్ ప్రాజెక్టుగా తీసుకున్న హుజురాబాద్‌లో రెండు సంవత్సరాలు గడిచిన అర్హులైన దళితులందరికి దళితబంధు ఇచ్చావా..? అంటూ కేసిఆర్ పాలనను వద్దు తూర్పారా పట్టినట్లు ఈటల రాజేందర్ పట్టివేసారు. రాష్ట్రంలో ప్రజలు కేసిఆర్ రాచరిక నియంతపాలనను నిశితంగా పరిశీలిస్తున్నారని, ప్రజాస్వామ్య పాలన, కుటుంబపాలనగా కే ంద్రీకృతమైపోయిందని, అధికారం కోసం ఎంతటి దుర్మార్గాలకైన పాల్పడడానికి బిఆర్ఎస్ ప్రభుత్వం కుట్రలు, కుతంత్రాలకు పాల్పడుతూ పావులు కదుపుతున్నదని, రేపు జరగబోయే ఎన్నికలలో బిజెపి పార్టీ శ్రేణులు అడుగడుగున బిఆర్ఎస్ పార్టీ అక్రమాలను అడ్డుకుంటూ, ప్రజలు స్వేచ్ఛగా ఓటు వినియోగించుకునే విధంగా ప్రశాంత వాతవారణాన్ని ప్రజాస్వామ్యబద్ధంగా సమకూరుస్తారన్నారు. ఖమ్మంలో ఈ నెల 27న కేంద్ర హోం మంత్రి అమిత్ అనిల్ చంద్ర షా (అమిత్ షా) బహిరంగ సభలో బిఆర్ఎస్, కాంగ్రెస్, ఇతర పార్టీల నుండి బలమైన 22మందికి పైగా ముఖ్య నేతలు భారతీయ జనతా పార్టీలో చేరడానికి సిద్ధంగా ఉన్నట్లు, దానిని ఎవరు ఆపలేరని ఈటల రాజేందర్ స్పష్టం చేసారు. బహిరంగ సభ అనంతరం ప్రతిరోజు భారతీయ జనతా పార్టీలో చేరికలు కొనసాగుతూనే ఉంటాయని ఈటల రాజేందర్ జోస్యం చెప్పారు. రేపు రాష్ట్రంలో అధికారంలోకి రాబోయేది భారతీయ జనతా పార్టీయేనని, రాష్ట్ర వ్యాప్తంగా అన్ని సామాజిక వర్గాల నుండి ప్రజలు అమోదయోగ్యం పొందిన బలమైన అభ్యర్థులను పోటికి దింపుతున్నామని ఈటల రాజేందర్ పేర్కొన్నారు. హుజురాబాద్ ప్రజల ఆశీస్సులు ఉన్నంత కాలం నా గెలుపుకు ఎలాంటి డోకలేదని, ఏ దుష్టశక్తులు అడ్డుపడ్డ నన్ను ఏడు సార్లు ఆశీర్వదించి గెలిపించిన నా హుజురాబాద్ ప్రజలు, నాకు కాలికి ముళ్ళు అంటకుండా కాపాడుతున్నారని ఈటల రాజేందర్ పరిపూర్ణంగా ఆశభావం వ్యక్తం చేసారు. నా జీవితం హుజురాబాద్ ప్రజలకోసం చివర క్షణం వరకు ఋణపడి ఉంటుందని ఈటల రాజేందర్ తెలిపారు.



# గుండారంలో ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా పంచాయతీ అధికారి



**కమాన్‌పూర్-ప్రభాతవార్త:** కమాన్‌పూర్ మండలం గుండారం గ్రామంలో జిల్లా పంచాయతి అధికారి చంద్రమౌళి శనివారం రోజు ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. పంచాయతి కార్యదర్శితో కలిసి సెగ్రిగేషన్ షెడ్డు దగ్గర జరుగుతున్న చెత్త సేకరణకు సంబంధించిన పూర్తి వివరములు అడిగి తెలుసుకున్నారు. వారివెంట మండల పంచాయతీ అధికారి శేషయ్య సూరి, పంచాయతి కార్యదర్శి నరేష్, కారోబార్ బీమా రాజు పాల్గొన్నారు.

# ఓటు అనే ఆయుధాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**- ఓటరు నమోదు కోసం ప్రచారం చేయటం భాదాకరం - జడ్పీ చైర్మన్ పుట్ట మధు**



**మంథని - ప్రభాతవార్త :** బాబాసాహెబ్ అంబేద్కర్ కల్పించిన ఓటు హక్కును ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని స్వాతంత్ర్యం వచ్చి 77 సంవత్సరాలు గడిచినను ఇంకా ఓటు హక్కు నమోదు కోసం ప్రచారం చేయటం భాదాకరమని జడ్పీ చైర్మన్ పుట్ట మధు అన్నారు. శనివారం ఎన్నికల కమీషన్ అదేశాల మేరకు ఆర్డీవో హనుమ నాయక్ ఆధ్వర్యంలో ఐ ఓట్ ఫర్ షూర్ అనే నినాదంతో చేపట్టిన 5కె రన్ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ 5కె రన్ స్థానిక ప్రభుత్వ జూనియర్‌కళాశాల నుండి అంబేద్కర్ చౌక్ నుండి పాత పెట్రోల్ బంక్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో చదువుకున్న మేధావులు ఓటువిలువను అర్థం చేసుకోవటం లేదన్నారు. చదువుకోని వారు ఎన్నికల సమయలో ఎక్కడన్న వచ్చి ఓటు వేస్తారని ఓటు వేయకపోతే చనిపోయినట్లే నని పల్లెటూర్లలో ప్రజలుభావిస్తారతని ఆయన అన్నారు. ఓటు వేసే ముందు మనం ఎన్నుకునే వ్యక్తి గురించి తెలుసుకోవాలన్నారు. ప్రజల కష్టాలు తీర్చే నాయకున్ని ప్రజాప్రతినిధిగా ఎన్నుకోవాలన్నారు. బుల్లెట్ కన్నా బ్యాలెట్ చాలా గొప్పదని సంపన్నులైన నిరుపేదలైన ఓటు విలువ సమానమన్నారు. ప్రతి ఒక్కరు మంచి సమాజం కోసం ఆలోచన చేసి ఓటు అనే అయుధాన్ని సక్రమంగా వినియోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్టీవో హనుమ నాయక్, మున్సిపల్ చైర్‌పర్సన్ పుట్ట శైలజ, వైస్ చైర్మన్ ఆరెపల్లి కుమార్, తాహసీల్దార్ రాజయ్య, ఎంపిడివో రమేష్, ఆర్ఐ రాజిరెడ్డితో పాటు వివిధ శాఖ అధికారులు ప్రజాప్రతినిదులు పాల్గొన్నారు.

# గాంధీజీ చిత్రాన్ని వీక్షించడానికి బారులు తీరుతున్న విద్యార్థులు





**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** ఐదు రోజుల్లో గాంధీజి చిత్రాన్ని చూసిన 23,177/-మంది విద్యార్థిని, విద్యార్థులు. విద్యార్థుల్లో దేశభక్తి,జాతీయ భావాన్ని పెంపొందించేందుకు గాంధీ గొప్పతనాన్ని నేటి తరానికి తెలియజేసినందుకు రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులు వారి తల్లిదండ్రుల కోసం ప్రత్యేకంగా గాంధీ చిత్రాన్ని ఉచితంగా ప్రదర్శిస్తున్న విషయం తెలిసిందే. ఈ చిత్రాన్ని ఈనెల 14 నుంచి ఉచితంగా ప్రదర్శిస్తున్నారు. తొలిరోజు 3,555 విద్యార్థులు, వారి తల్లిదండ్రులు వీక్షించారు. ఈనెల 15గా స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని చిత్ర ప్రదర్శనకు విరాళం ఇచ్చారు. కాగా ఈనెల 16న చిత్ర ప్రదర్శనను తిరిగి ప్రారంభించారు. ఈనెల 16న, 6,177 మంది, ఈ నెల 17న 5,159 మంది, ఈనెల 18న 3,783 మంది, శనివారం 4,503 మంది చిత్రాన్ని వీక్షించారు. కాగా ఈ చిత్రాన్ని ఈనెల 24 వరకు జిల్లాలోని అన్ని థియేటర్‌లలో ఉచితంగా ప్రదర్శిస్తారు.

# చినుకుపడితే రోడ్డంతా చిత్తడే

**- అడుగడుగునా గుంతలే - తారు లేని రోడ్డు మంగళ్లపల్లే**

**- నిత్యం ఇబ్బందులు పడుతున్న ప్రజలు**

**- తారు వేయాలంటున్న స్థానికులు - పట్టించుకోని అధికారులు**

**కోనరావుపేట,ప్రభాతవార్త:** చినుకుపడితే చాలు రోడ్డంతా బురుదగా మారుతోంది. అడుగడుగునా గుంతల మాయం కావడంతో రాకపోకలకు నిత్యం వాహనదారులు అవస్థలు పడుతున్నారు. మండలంలోనే తారు లేని రోడ్డుగా మిగిలిపోయింది. పలుమార్లు పాలకులకు, అధికారులకు ప్రజలు విన్నవించుకున్న పట్టించుకున్న వారే కరువయ్యారు. కోనరావుపేట మండలం మంగళ్లపల్లి గ్రామానికి వెళ్లె రోడ్డంతా బురద మాయంగా మారింది. గ్రామానికి వెళ్లాలంటే నిత్యం వాహనదారులకు నడకదారులకు అవస్థలు పడుతున్నారు. రెండు రోజులుగా కురుస్తున్న వానలకు రోడ్డంతా బురదతో పాటుగా గుంతలు కావడంతో రోడ్డు ఎక్కడ ఉందో వాహనదారులు వెతకాల్సిన పరిస్థితి నెలకొంది. గ్రామం నుంచి వేములవాడ మండలం లింగంపల్లి గ్రామానికి వెళ్లెందుకు గ్రామ శివారు నుంచి తారు రోడ్డు ఉన్నప్పటికి, గ్రామం నుంచి సిరిసిల్లకు వెళ్లెందుకు సుద్దాల క్రాస్ రోడ్డు వరకు మట్టి రోడ్డు ఉండడంతో వాహనదారులకు ఇక్కట్లు తప్పడం లేదు. గతంలోఈ రోడ్డు మీద మొరం పోసి తాత్కాలికంగా పనులు చేసి వదిలిపెట్టారు. వానకాలంలో ఆ మొరం కాస్త కొట్టుకుపోయి గుంతలుగా మారింది. ఆ గుంతల్లో వర్షం నీరు నిల్వడంతో ద్విచక్ర వాహనాలు ప్రమాదాలకు గురి అవుతున్నాయి. ఇప్పటికైనా పాలకులు, అధికారులు స్పందించి గ్రామానికి తారు రోడ్డు వేసి, వాహనాల రాకపోకలకు ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని స్థానికులు, వాహనదారులు కోరుతున్నారు.





# ప్రభుత్వ పాఠశాలలో ఉచిత వైద్య శిబిరం

**ప్రభాతవార్త, ఇల్లందకుంట:** ఇల్లందకుంట మండల ప్రాథమిక ఆరోగ్యకేంద్ర పరిధిలో గల కస్తూరిబా గాంధి బాలికల గురుకుల పాఠశాలలో, రాచపల్లి, కనగర్తి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలోని విద్యార్థిని విద్యార్థులకు మండల వైద్యాధికారి డాక్టర్ తులసీదాస్ ఆధ్వర్యంలో మెడికల్ క్యాంప్స్‌ను శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా కేజిబివి పాఠశాలలో 256, రాచపల్లిలో 59, కనగర్తిలో 16 మంది విద్యార్థులకు వైద్యపరీక్షలు నిర్వహించి మందులను పంపిణీ చేశారు. అనంతరం వైద్యాధికారిణి డాక్టర్ కుదిషియ విద్యార్థులకు మానసిక రుగ్మతల గురించి, సీజనల్ వ్యాధుల గురించి, వ్యక్తిగత పరిశుభ్రత గురించి క్లుప్తంగా విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ మొగిళి, డాక్టర్ అఖిల, సిహెచ్‌వో శ్యామల, హెల్త్ ఎడ్యుకేటర్ ఏ.మోహన్‌రెడ్డి, ఫార్మాసిస్ట్ స్వప్న, ఏఎన్ఎమ్ ప్రమీల, స్వప్న, అనిత, కేజిబివి ప్రధానోపాధ్యాయులు రమాదేవి, ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆశ, రాణి, విద్యార్థులు పాల్గొన్నారు.



# కళకు వన్నె వెచ్చిన అల్ఫోర్స్ ఎన్‌లైవన్ 2023





**కరీంనగర్ ఎడ్యుకేషన్, ప్రభాతవార్త:** అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్‌రెడ్డి ఇతర అతిథులతో కలిసి స్థానిక రేకుర్తిలోని ఒక ప్రైవేట్ వేడుక మందిరంలో అల్ఫోర్స్ జూనియర్ కళాశాల వారి ఆధ్వర్యంలో కళకు వన్నెతెచ్చే విధంగా విద్యార్థుల కేరింతల మధ్య అల్ఫోర్స్ ఎన్‌లైవన్ 2023 పేరుతో నిర్వహించినటువంటి సాంస్కృతిక కళావైభవాన్ని ముఖ్యఅతిథిగా హాజరై, సాంప్రదాయబద్ధంగా జ్యోతి ప్రజ్వలన చేసి చదువుల తల్లి సరస్వతి మాత విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. నేటి కాలంలో విద్యార్థులకు సామాజిక స్పృహ చాలా అవసరమని, దాని ద్వారా విద్యార్థులు చాలా ఉత్సాహంగా ఉంటారని అన్నారు. అల్ఫోర్స్ విద్యాసంస్థల్లో విద్యార్థులను అన్ని రంగాల్లో ప్రోత్సహిస్తున్నామని తెలుపుతూ ప్రతి విద్యార్థి లక్ష్యంవైపు అడుగులు వేయడమే కాకుండా ఘనవిజయాలను సాధించాలని కోరారు. విద్యార్థులు తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చి ఉత్తమంగా సమాజంలో ఉండాలని కోరారు. విద్యార్థులంటేనే ఒక సంచలనం, ట్రెండ్ అని అభివర్ణించారు. వారు చేసే కృషి చాలా స్ఫూర్తిదాయకమని కొనియాడారు. ప్రతి ఒక్క విద్యార్థి నిర్దేశించిన లక్ష్యాలను సాధించి ఉన్నతంగా ఉపాధి అవకాశాలను ఉపయోగించుకొని ఆదర్శంగా ఉండాలని కోరారు. సమయం చాలా విలువైనదని, దానిని సద్వినియోగం చేసుకోని ప్రశంసించబడాలని సూచించారు. వేడుకలను పురస్కరించుకొని అత్యుత్తమ ప్రదర్శన కనబర్చిన విద్యార్థులకు బహుమతులను ప్రధానం చేశారు. అదేవిధంగా విద్యార్థులు ప్రదర్శించినటువంటి నృత్యాలు చాలా అలరించాయి. ఈ కార్యక్రమంలో వివిధ బ్రాంచీల ప్రిన్సిపాల్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# అబ్బురపరచిన అల్ఫోర్స్ వైల్డ్ లైఫ్ డే



**కరీంనగర్ ఎడ్యుకేషన్, ప్రభాతవార్త:** వన్యప్రాణులను సంరక్షించడం చాలా ముఖ్యమైనదని, వాటికి ఎటువంటి హానీ జరగకుండా చూడాలని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్‌రెడ్డి అన్నారు. శనివారం స్థానిక వావిలాలపల్లిలోని అల్ఫోర్స్ టైనిటాట్స్ ప్రాంగణంలో నిర్వహించినటువంటి వైల్డ్ లైఫ్ డేకు ముఖ్యఅతిథిగా వారు హాజరై, మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరు వన్యప్రాణులను అన్ని రకాలుగా కాపాడి వాటి సంపదను సంరక్షించడమే కాకుండా సంఖ్యను పెంచాలని సూచించారు. పర్యావరణంలో జీవకోటికి ఇచ్చే ప్రాముఖ్యత, వన్యజీవి రక్షణ చేయూతనివ్వాలని పిలుపునిచ్చారు. విద్యార్థులకు వన్యప్రాణుల గురించి తెలియజేయడానికై, వాటి గుణాలను తెలియజేయడానికై పాఠశాలలో వనంలాంటి నమూనాను ఏర్పాటు చేసి అందులో వివిధ జంతువుల గురించి చాలా అద్భుతంగా తెలియజేసే విధంగా పలు పద్ధతులను గురించి చెప్పారు. సుమారు 75 మంది విద్యార్థులు వివిధ జంతువుల ఆకారాలలో విచ్చే ఆనందపర్చారు. విద్యార్థులు చేసిన నృత్యాలు చాలా అలరించాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆర్విన్ ట్రీ పాఠశాలలో ఘనంగా రెడ్ డే



**కరీంనగర్ ఎడ్యుకేషన్, ప్రభాతవార్త:** ఎరుపు రంగు గొప్పదనాన్ని వర్ణించడం అంతా ఇంతా కాదని, చిన్న పిల్లలకు ఆ రంగు నుంచే వారిలో దాగున్న సృజనాత్మక శక్తిని ఉపయోగిస్తారని స్థానిక ఆర్విన్‌ట్రీ పాఠశాల చైర్మన్ బి.రమణారావు, డైరెక్టర్ బి.విజయలక్ష్మి అన్నారు. స్థానిక ఆర్విన్‌ట్రీ పాఠశాలలో రెడ్ కాన్సెప్ట్ డేని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా పాఠశాల పరిసరాలన్నీ ఎరుపు వర్ణంలోని వస్తువులతో, బొమ్మలతో, బెలూన్లతో అలంకరించారు. అంతే కాకుండా విద్యార్థులంతా ఎరుపు రంగు దుస్తులతో మురిపించారు. ఈ సందర్భంగా రమణారావు, విజయలక్ష్మి మాట్లాడుతూ.. చిన్నారులకు ఎర్ర రంగు గురించిన విషయాలను, ఆ రంగులో ఉండే పండ్లు, కూరగాయల గొప్పదనాన్ని గురించి వివరించారు. కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు ప్లాస్టిక్ వల్ల వచ్చే నష్టాలను వివరించారు. విద్యార్థులకు ప్లాస్టిక్ క్యారీబ్యాగ్‌ల వల్ల ఏర్పడేటువంటి కాలుష్యాన్ని గురించి తెలిపారు. రెడ్ డే కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు కలరింగ్ పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో 5కె రన్ విజయవంతం

- ఓటర్లకు అవగాహన నిమిత్తం అయిదు కిలోమీటర్ల పరుగు
- ఆసక్తిగా పాల్గొన్న ప్రభుత్వ శాఖల అధికారులు, ఉద్యోగులు



**చిగురుమామిడి, ప్రభాతవార్త :** ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని, ఓటర్ జాబితాలో తమ పేరు ఉన్నదో లేదో తెలుసుకోవాలని, 18సంవత్సరాల వయస్సు నిండిన యువతీ యువకులు తమ ఓటు హక్కును తప్పనిసరిగా నమోదు చేయించుకోవాలని తహశీల్దార్ ఇప్ప నరేందర్ మండల ప్రజలకు పిలుపునిచ్చారు. ఓటర్లకు అవగాహన కల్పించే నిమిత్తం తెలంగాణ రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు నా ఓటు నేను తప్పకుండా వేస్తాను అనే నినాదంతో మండల కేంద్రంలో శనివారం రోజున పెద్ద ఎత్తున 5కె రన్ నిర్వహించారు. స్థానిక బస్టాండు నుండి పొంబండ వరకు తిరిగి పొంబండ నుండి బస్టాండు వరకు దాదాపు అయిదు కిలోమీటర్ల దూరం వరకు ఓటర్లలో చైతన్య స్ఫూర్తిని నింపుతూ రన్నింగ్ చేసుకుంటూ వచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి కొత్త వినీత శ్రీనివాస్‌రెడ్డి, ఎస్సై సామల రాజేష్, ఫ్యాక్స్ చైర్మెన్ జంగ వెంకటరమణారెడ్డి, సర్పంచ్ బెజ్జంకి లక్ష్మణ్, మండల పరిషత్ సూపరింటెండెంట్ ఎండీ ఖాజామొయినొద్దిన్, రెవెన్యూ, మండల పరిషత్, పోలీస్ శాఖల సిబ్బంది, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఉపసర్పంచ్‌లు, పంచాయితీ కార్యదర్శులు, అంగన్‌వాడీ టీచర్లు, ఏఎన్ఎంలు, ఆశ కార్యకర్తలు, మీసేవ నిర్వాహకులు, మహిళా సంఘాలు, యువజన సంఘాలు, స్థానిక గ్రామపంచాయితీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. 5కె రన్ విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి రెవెన్యూ శాఖ కృతజ్ఞతలు తెలిపింది.

# కరీంనగర్ వార్త

## ఇక రాజ్యం ఏలాల్సింది బీసీలే

- బీసీ రాజ్యాధికార సమితి జాతీయ అధ్యక్షులు దాసు సురేష్



**కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:** కరీంనగర్ జిల్లా కేంద్రంలోని రెవెన్యూ గార్డెన్‌లో బీసీ శంఖారావం కార్యక్రమాన్ని ఆహ్వాన కమిటీ చైర్మన్ వంగ వెంకటేశ్వర్లు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. మహనీయుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం కళాకారులు బీసీల యొక్క వివిధ సాంస్కృతిక కళారూపాలను తెలియజేస్తూ శంఖారావం సభను హోరెత్తించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన బీసీ రాజ్యాధికార సమితి జాతీయ అధ్యక్షులు దాసు సురేష్ మాట్లాడుతూ.. స్వాతంత్ర్యం వచ్చి 77 ఏళ్ల గడుస్తున్న బీసీల బతుకుల ఎక్కడ వేసిన గొంగళి అక్కడే ఉన్నాయని అసెంబ్లీ పార్లమెంట్‌లలో బీసీలు జనాభా పరంగా జనాభా ప్రాతిపదికన మెజార్టీగా ఉన్న స్థానాల నుండి అసెంబ్లీలకు పార్లమెంటులకు పంపడమే ప్రధాన కార్యచరణగా బీసీ రాజ్యాధికార సమితి ముందుకు వెళ్తుందని అవసరమైన సమయంలో రాజకీయ పార్టీగా ద్రువిస్తుందని బీసీ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు రాష్ట్రంలోని దేశంలోని ప్రధాన పార్టీలకు సభకు హాజరైన బీసీ నాయకులు ముక్తకంఠంతో ఉద్ఘాటించారు. రానున్న ఎన్నికల్లో బీసీ మెజార్టీ స్థానాలు బీసీలకే ఇవ్వాలని, బీసీలనే అసెంబ్లీకి పంపుతామని, అడ్డుపడితే దూరాలను ఓటుతో గద్దె దించుతామని నాయకులు అందరూ తెలిపారు. ప్రధాన పార్టీల అభ్యర్థుల లిస్టులను విడుదల చేస్తున్న సమయంలో ఈ విషయాన్ని గమనించాలని, లేనిచో ప్రజాక్షేత్రంలో కనీవినీ ఎరగని రీతిలో బంగపాటు తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ విటల్, మాజీ జెడ్పీ చైర్మన్ తుల ఉమా, గౌరవ అధ్యక్షులు దొంత ఆనందం, ప్రధాన కార్యదర్శి సుతారి లచ్చన్న, తెలంగాణ అధికార ప్రతినిధి అతికం రాజశేఖర్ గౌడ్, జిల్లా అధ్యక్షులు కడారి ఐలన్న, ప్రధాన కార్యదర్శి బండి మల్లయ్య యాదవ్, జిల్లా వర్కింగ్ అధ్యక్షులు విరలేశ్వర్, కార్యదర్శిలు రజినీకాంత్, కుమార్ గౌడ్, కొండా రవీందర్ తదితరులు నాయకులు పాల్గొన్నారు.

## ధరణి దరఖాస్తులు పెండింగ్ లేకుండా చూడాలి


మొదటి పేజీ తరువాయి..

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలో ధరణిలో వచ్చే దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించాలని, టైటిల్, పాస్ బుక్, ఫిజికల్‌గా ఉంటున్నారని, రిజిస్ట్రేషన్ తదితర అంశాలను పరిశీలించాలన్నారు. ధరణిలో వచ్చే దరఖాస్తులను ప్రతిరోజు పరిశీలించి వాటిపై చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. గృహలక్ష్మీ పథకంలో ఇప్పటి వరకు జిల్లాలో 36123 దరఖాస్తులను స్వీకరించడం జరిగిందని, 19028 దరఖాస్తులు వెరిఫికేషన్ పూర్తి చేసి 10414 మందిని అర్హులుగా గుర్తించడం జరిగిందని తెలిపారు. లబ్ధిదారు ఆధార్ నెంబర్ వివరాలు సరిగా ఉండాలని, ఆహార భద్రత, ఓటరు ఐడి కలిగి ఉన్న చోట స్వంత స్థలం కలిగి ఉండాలని, బ్యాంకు అకౌంట్, మొబైల్ నెంబరు మొదలగు అంశాలను ప్రభుత్వ ఆదేశాల మేరకు పరిశీలించాలన్నారు. జీఓ 59 క్రింద దరఖాస్తులు వచ్చిన దరఖాస్తులపై చర్యలు తీసుకోవాలని తెలిపారు. దళితబంధు పథకాన్ని ప్రారంభించి రెండు సంవత్సరాలు పూర్తైన సందర్భంగా అధికారులకు శుభాకాంక్షలను తెలియజేశారు. రెండవ విడత దరఖాస్తులపై చర్యలు తీసుకోవడం ఆలస్యం జరగకుండా చూడాలని, దళితబంధు ద్వారా గ్రౌండింగ్ చేసుకునే యూనిట్‌ను పూర్తిస్థాయిలో లబ్ధిదారుడు సద్వినియోగం చేసుకునేలా అవగాహన అవసరమైన శిక్షణ అందించేలా చూడాలని, డిమాండ్, సప్లై ఉండే యూనిట్లను లబ్ధిదారులకు అందించేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, కరీంనగర్ ఆర్డిఓ కె.మహేశ్వర్, క్లస్టర్ అధికారులు, తహసిల్దార్లు పాల్గొన్నారు.



# విద్యార్థులకు మాక్ పోలింగ్ నిర్వహించిన న్యూ మిలీనియం ప్లే స్కూల్ యాజమాన్యం

జమ్మికుంట, ప్రభాత వార్త:



న్యూ మిలీనియం ప్లే స్కూల్ లో శనివారం విద్యార్ధులకు మాక్ పోలింగ్ నిర్వహించారు. ఓటు హక్కును వినియోగించేందుకు విద్యార్ధులు బారులు తీరారు. ఓటర్ల జాబితా చూసి ఎన్నికల అధికారులు ఓట్లు వేయించారు. బ్యాలెట్ పేపర్ పై ఓటు వేయడంతో ప్రక్రియ ముగిసింది. ఇదంతా న్యూ మిలీనియం ప్లే స్కూల్ లో విద్యార్ధులకు అవగాహన కల్పించడంకోసం ఏర్పాటు చేసిన మాక్ పోలింగ్ కోసం ఏర్పాటు చేసిన ప్రక్రియ అని పాఠశాల ప్రిన్సిపల్ వరుణ్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. న్యూ మిలీనియం స్కూల్స్ చైర్మన్ ముసిపట్ల రేణుక తిరుపతి రెడ్డి ఆదేశాల మేరకు శనివారం విద్యార్ధులకు ఎన్నికలపై అవగాహన, ఓటు హక్కును ఎలా వినియోగించుకోవాలి, ఓటు వేసే విధానం ప్రతి ఒక్కటి పిల్లలకు అర్ధమయ్యే రీతిలో చెప్పడం జరిగిందని వరుణ్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..... రాబోయేది ఎన్నికల కాలమని, విద్యార్ధులకు ఓటు హక్కును ఎలా వినియోగించుకోవాలని, దొంగ ఓట్లు ఎలా వేయకూడదు అనే అంశంపై వారికి ప్రాక్టికల్ గా మాక్ ఎన్నికలు నిర్వహించి వారికి అవగాహన కల్పించడం జరిగిందని వారు తెలిపారు. ఈవీఎం ల పనితీరు బ్యాలెట్ పత్రాల పనితీరుపై పిల్లలకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించడమే ఈ మాక్ పోలింగ్ ఎన్నికల లక్ష్యమని వారు అన్నారు. న్యూ మిలీనియం ప్లే స్కూల్ లో ప్రతి శనివారం విద్యార్ధులకు ఎన్నికలపై అవగాహన కల్పించినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల అధ్యాపక బృందం విద్యార్థిని, విద్యార్ధులు తదితరులు పాల్గొన్నారు.

## వరంగల్ లయన్స్ క్లబ్ వారిని అభినందించిన ఎస్సి కార్పొరేషన్ చైర్మన్ బండ శ్రీనివాస్

సైదాపూర్, ప్రభాత వార్త:



సైదాపూర్ మండలం దుద్దెనపల్లి గ్రామపంచాయతీకి వరంగల్ లయన్స్ క్లబ్ వారు శనివారం శవపేటికను బహుకరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అతిథిగా హాజరైన ఎస్సి కార్పొరేషన్ చైర్మన్ బండ శ్రీనివాస్ లయన్స్ క్లబ్ వారిని అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... చాలా కష్టపడి చదివి ఉద్యోగాలు పొంది తమకు తోచినంత సహాయంగా సామాజిక సేవ కార్యక్రమాలు చేస్తూ తమకు జన్మనిచ్చిన గ్రామాలకు సహాయం చేస్తున్న లయన్స్ క్లబ్ వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ యుగేందర్ రెడ్డి, ఉప సర్పంచ్ హరీష్, లయన్స్ క్లబ్ అధ్యక్షులు సత్యనారాయణ, ప్రాణదాత కామినేని తిరుమల్ రావు, సిఈ విద్యుత్ శాఖ వరంగల్, నీట్ ప్రొఫెసర్ ఆనంద్ కిషోర్, బిఆర్ఎస్ మండల పార్టీ మండల అధ్యక్షులు సోమరపు రాజయ్య, తహశీల్ధార్ దూలం మంజుల, ఎస్ఐ జన్ను ఆరోగ్యం, రెవెన్యూ ఇన్స్పెక్టర్ శరత్, పంచాయతీ కార్యదర్శి సుష్మ, వార్డు సభ్యులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి యుప్ టివి అధినేత ఆర్ధిక సహాయం

వీణవంక, ప్రభాత వార్త:



వీణవంక మండల కేంద్రానికి చెందిన ఓరెం శంకరయ్య రెండు నెలల క్రితం మరణించగా తన అనుచరుల ద్వారా సమాచారం అందుకున్న యుప్ టివి అధినేత పాడి ఉదయనందన్ రెడ్డి 5వేల రూపాయలను అందించాలని ఆదేశించగా శనివారం తమ బృందం బాధిత కుటుంబానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో సమిండ్ల చిట్టి, మాదాసు సునీల్, లోకేష్, వీరస్వామి, అశోక్, శ్రీకాంత్, కుమారస్వామి, శేఖర్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఫోటోగ్రఫి దినోత్సవసంబరాలు

చిగురుమామిడి, ప్రభాతవార్త



చిగురుమామిడి మండల కేంద్రంలో శనివారం రోజున ప్రపంచ 184వ ఫోటోగ్రఫి దినోత్సవ సంబరాలు ఫోటో అండ్ వీడియో గ్రాఫర్ల ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని కేక్ కట్ చేసి అనంతరం మాట్లాడుతూ ఫోటో అనేది మధురమైన దృశ్యాల్ని, జ్ఞాపకాల్ని బంధించి పది కాలాల పాటు గుర్తుకు తెచ్చేదే ఫోటోగ్రఫి అని, మనిషి జీవితంలో ఫోటో గ్రఫి అనేది ఒక ప్రత్యేక స్థానాన్ని కలిగి ఉంటుందని తెలుపుతూ మండల ప్రజలకు ప్రపంచ ఫోటోగ్రఫి దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫోటో అండ్ వీడియో యూనియన్ మండల అధ్యక్షులు పెనుకుల సురేష్, సలహాదారులు బరిగెల సదానందం, మంచికట్ల కనుకయ్య, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## కలుపు నివారణపై రైతులకు అవగాహన

రుద్రంగి, ప్రభాత వార్త:



రుద్రంగి మండల కేంద్రంలో కలుపు మొక్కల నివారణ పై గ్రామస్థులకు అవగాహన గ్రామీణ వ్యవసాయ కృషి అనుభవ కార్యక్రమంలో భాగంగా రాజన్న సిరిసిల్ల జిల్లాలోని జిల్లెల బాబు జగ్జీవన్ రాం వ్యవసాయ కళాశాలకు చెందిన విద్యార్థులు రుద్రంగి మండల కేంద్రంలో పర్యటిస్తూ వయ్యారి భామ అనే కలుపు మొక్క నివారణ పై గ్రామస్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా విద్యార్థులు మాట్లాడుతూ.... గ్రామంలో రైతులు పండిస్తున్న పంటల విధానం పై అవగాహన పెంచుకోవడంతో పాటు తమకు తెలిసిన మెలకువలను రైతులకు, గ్రామస్థులకు వివరించడం జరుగుతుందన్నారు. వయ్యారి భామ అనే కలుపు మొక్క అత్యంత సులభంగా వ్యాపించి ఏపుగా పెరిగి పంట పొలాలను నిర్వీర్యం చేస్తుందన్నారు. ప్రజలపై, పశువుల ఆరోగ్యంపై దుష్ప్రభావం చూపుతుందన్నారు. వయ్యారి భామ నివారణ చర్యల గురించి రైతులకు, గ్రామస్థులకు తెలపడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో రైతుబంధు సమితి గ్రామ అధ్యక్షుడు అల్లూరి రాజిరెడ్డి, తర్రే మనోహర్, మాడిశెట్టి అభిలాష్, గణేష్, వ్యవసాయ కళాశాల విద్యార్థులు మౌనిక, మనీష, అనూష, ధన్విక్ష, నహిద్ పర్విన్, మహిళలు, రైతులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## ఇప్పలపల్లి మత్స్యపారిశ్రామిక సంఘం సొసైటి అధ్యక్షుని ఎన్నిక

వీణవంక, ప్రభాత వార్త:



వీణవంక మండలంలోని ఇప్పలపల్లి మత్స్యపారిశ్రామిక సహాకర సంఘం అధ్యక్షుని ఎన్నిక శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నుకొన్నట్లు ఎన్నికల అధికారి అలీం తెలిపారు. అధ్యక్షునిగా ఎలవేని శ్యాం సుందర్, కార్యదర్శిగా కొలిపాక రవి లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు మాట్లాడుతూ.... సంఘ సభ్యుల సహకారంతో సంఘాభివృద్ధికి పాటు పడతానని తెలిపారు. ఈ కార్యక్రమంలో సభ్యులు చుక్క కుమారస్వామి, తవిటి ఓదెలు, కొలిపాక తిరుపతి, గట్టు శంకర్, కొలిపాక సదయ్య, చుక్క మల్లయ్య, ఎలవేని సదయ్య, ఎలవేని స్వామి లు పాల్గొన్నారు. చారం అందుకున్న యుప్ టివి అధినేత పాడి ఉదయనందన్ రెడ్డి 5వేల రూపాయలను అందించాలని ఆదేశించగా శనివారం తమ బృందం బాధిత కుటుంబానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో సమిండ్ల చిట్టి, మాదాసు సునీల్, లోకేష్, వీరస్వామి, అశోక్, శ్రీకాంత్, కుమారస్వామి, శేఖర్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## వేములవాడ పట్టణంలోని కొన్ని ప్రాంతాలలో విద్యుత్ సరఫరాలో అంతరాయం

వేములవాడ ప్రభాతవార్త:

వేములవాడ పట్టణంలోని మల్లారం రోడ్డు కోరుట్ల బస్టాండ్ ఏరియాలలో ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ లైన్ల మరమ్మత్తులో భాగంగా సరఫరాలో అంతరాయం ఉంటుందని సెస్ ఏఈ తెలిపారు. వినియోగదారులు సహకరించాలని కోరారు.

# హుజూరాబాద్ వార్త

## ఘనంగా ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం

జమ్మికుంట, ప్రభాత వార్త:



జమ్మికుంట పట్టణంలోని ఫోటోగ్రాఫర్ల ఆధ్వర్యంలో 186వ ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా కేక్ కట్ చేసి ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. శనివారం జరిగిన 186 వ ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా స్థానిక బొమ్మల గుడి శివాలయంలో పేద ప్రజలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు బికె వెంకన్న, రచ్చ గణేష్, ముఖ్య సలహాదారులు శివన్న, మయూరి శ్రీధర్, అధ్యక్షులు చిన్నింటి నాగేందర్, ఉపాధ్యక్షులుగా మెగా అజర్, ప్రధాన కార్యదర్శి బిట్ల తిరుపతి, కార్యదర్శి మోరే జాన్, సభ్యులు శ్రీరాములు, విగ్నేష్, రాజేందర్, నిఖిల్, కుమార్, రజనీకాంత్, ఉపేందర్, విజయ్, ఇతర ఫోటోగ్రాఫర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఔట్ సోర్సింగ్ సిబ్బందిని పర్మినెంట్ చేయాలని కమీషనర్‌కు వినతి పత్రం

జమ్మికుంట, ప్రభాత వార్త:



జమ్మికుంట మున్సిపాలిటీలో గత కొన్ని సంవత్సరాలుగా ఔట్ సోర్సింగ్ విధానంలో పనిచేస్తున్న ఔట్ సోర్సింగ్ సిబ్బందిని పర్మినెంట్ చేయాలని జమ్మికుంట మున్సిపల్ కమీషనర్ బి. శ్రీనివాస్‌కు అవుట్ సోర్సింగ్ సిబ్బంది జమ్మికుంట మున్సిపాలిటీ కార్యాలయంలో శనివారం వినతి పత్రం సమర్పించారు. మున్సిపల్ కమీషనర్ వినతి పత్రం సమర్పించిన అనంతరం ఔట్ సోర్సింగ్ జేఏసి నాయకులు మాట్లాడుతూ.... ఎన్నో సంవత్సరాలుగా అవుట్ సోర్సింగ్ పద్ధతిలో పనిచేస్తున్న సిబ్బంది పరిస్థితిని ఆలోచించి మమ్మల్ని పర్మినెంట్ చేయాలని వారు ప్రభుత్వాన్ని అధికారులను వేడుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో ఔట్ సోర్సింగ్ జేఏసి నాయకులతో పాటు అవుట్ సోర్సింగ్ సిబ్బంది డి. రాజేందర్, జి. సారయ్య, డి. రాజు, డి. సంపత్, కె. సదాశివ రెడ్డి, టి. ప్రవీణ్ రెడ్డి, పాషా, చందు, రాజేందర్, కుమార్, సరోజన, రజిత, తిరుపతమ్మ తదితరులు పాల్గొన్నారు.

## అగ్రికల్చర్ సీడ్స్ అండ్ పెస్టిసైడ్స్ యూనియన్ ఎంప్లాయిస్ నూతన కమిటి ఎన్నిక

జమ్మికుంట, ప్రభాత వార్త:

జమ్మికుంట మండల అగ్రికల్చర్ సీడ్స్ పెస్టిసైడ్స్ యూనియన్ ఎంప్లాయిస్ నూతన కమిటిని ఎన్నుకున్నారు. దేశానికి రైతు వెన్నుముక అయితే, రైతు వెనక ఉండి పంట దిగుబడి కోసం, రైతులకు సూచనలిస్తూ, నిరాశతో ఉన్న రైతులకు భరోసాకు కల్పిస్తూ, రైతులకు అలాగే పెస్టిసైడ్ అండ్ సీడ్స్ కంపెనీకి వారిదిగా పనిచేస్తున్న, అగ్రికల్చర్ సీడ్స్ అండ్ పెస్టిసైడ్స్ ఎంప్లాయిస్ యూనియన్ శనివారం గ్రేన్ మార్కెట్ ప్రాంగణంలో నూతన కమిటిని ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షులుగా వంగ లింగారెడ్డి, ఒల్లాల మురళి, దొడ్డే కుమారస్వామి, ఉప్పల్ మహేందర్ రెడ్డి, అధ్యక్షులుగా అంబాల రజనీకాంత్, ఉపాధ్యక్షులుగా కడిపిటికొండ తిరుపతి రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా సాగర్ల సంపత్, కోశాధికారిగా పైసా రాజేష్, ప్రచార కార్యదర్శిగా కొత్త మండికృష్ణ, కమిటి సభ్యులుగా బండి సాంబరాజు, సుంకరి కిరణ్ రెడ్డి, కరట్లపల్లి రాజు, పడికటి చిరంజీవి, ఏడై రాజు, తంగెళ్ళ రాజు సంఘ సమక్షంలో వీరిని ఎన్నుకున్నారు. ఈ పదవి కాలం రెండు సంవత్సరాల పాటు ఉంటుందని వారు తెలిపారు.

# అభివృద్ధిని చూసి... మళ్లీ ఆశీర్వదించండి

**- ఓసిపి 5పై బాయి బాటలో**

**మాజీ ఎమ్మెల్యే సోమారపు**

గోదావరిఖని, ప్రభాతవార్త.

ఒక సారి మున్సిపల్ ఛైర్మన్‌గా, రెండు సార్లు ఎమ్మెల్యేగా రామగుండం నియోజక వర్గంలో తాను చేసిన అభివృద్ధి చూసి, రానున్న ఎన్నికల్లో మళ్లీ ఆశీర్వదించాలని మాజీ ఎమ్మెల్యే, మాజీ ఆర్టీసీ ఛైర్మన్ సోమారపు సత్యనారాయణ అన్నారు. సింగరేణి ఆర్జీ 1 పరిధిలోని ఓసిపి 5 ప్రాజెక్ట్‌పై శనివారం ఆయన బాయి బాట నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన కార్మికులను కలుసుకొని వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మాట్లాడుతూ ఈ ప్రాంతంలో తాను ఒకసారి మున్సిపల్ ఛైర్మన్‌గా, రెండు సార్లు ఎమ్మెల్యేగా పని చేసి ఈ ప్రాంతాన్ని ఎంతో అభివృద్ధి పరిచానని అన్నారు. కానీ ఏనాడూ కూడా ఉద్యోగాల విషయంలో కానీ, మరేతర విషయంలో కానీ ప్రజల నుంచి డబ్బులు వసూలు చేయలేదని అన్నారు. కానీ ఇప్పుడున్న వారు ఉద్యోగాలు పెట్టిస్తామని చెప్పి అమాయక నిరుద్యోగుల నుంచి డబ్బులు వసూలు చేయించి, తీరా ఉద్యోగాలు పెట్టించక మోసం చేశారని అన్నారు. దీంతో ఎన్నో కుటుంబాలు రోడ్డున పడ్డాయని అన్నారు. కేవలం ఈ ప్రాంత అభివృద్ధి, సంక్షేమం పని చేయగలిగే నాయకుడిని తాను మాత్రమేనని అన్నారు. అయితే ఇప్పుడు ఎన్నికలు సమీపిస్తుండటంలో ఎంతో మంది నాయకులను అబద్ధపు మాటలు చెబుతూ ప్రజల ముందుకు వస్తున్నారని, వారిని నమ్మి మోసపోవద్దని అన్నారు. కేవలం ఈ ప్రాంతంలో తాను చేసిన అభివృద్ధి చూసి, ప్రజలు మళ్లీ ఆశీర్వదించాలని ఆయన కోరారు. ఆయన వెంట నాయకులు మొలుగూరు వీరన్న, పిడుగు క్రిష్ణ, దీటి వెంకటస్వామి, మంచికట్ల బిక్షపతి, సోమారపు అరుణ్ కుమార్, కోదాటి ప్రవీణ్, సంపంగి శ్రీను, సంజీవ్, మామిడి వీరేశం, బుంగ మహేష్ తదితరులున్నారు.



# ఓటు హక్కు వినియోగించుకొని ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేయాలి

**- పెద్దపల్లి జిల్లా అదనపు కలెక్టర్**

**జివి.శ్యాంప్రసాద్ లాల్**

గోదావరిఖని, ప్రభాతవార్త.




ఓటు హక్కు వినియోగించుకొని ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేయాలని పెద్దపల్లి జిల్లా అదనపు కలెక్టర్ జివి.శ్యాంప్రసాద్ లాల్ అన్నారు. ఓటు వినియోగంపై ప్రజల్లో అవగాహన పెంపొందించేందుకు రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయం నుంచి గోదావరిఖని ప్రధాన చౌరస్తా వరకు శనివారం ఉదయం నిర్వహించిన 5కె రన్ అనంతరం ఆయన మాట్లాడారు. ఎన్నికల రోజున సెలవు దినంగా భావించి ఇతర పనుల్లో నిమగ్నమై మరిచి పోకుండా ముందుగా ఓటు హక్కు వినియోగించుకోవాలని అన్నారు. సమర్థవంతమైన నాయకులను ఎన్నుకోవడానికి ప్రజాస్వామ్యంలో ఓటు ఆయుధమని అన్నారు. కార్యక్రమంలో రామగుండం నగర పాలక సంస్థ కమీషనర్ సిహెచ్.నాగేశ్వర్, గోదావరిఖని వన్‌టౌన్ సిఐ ప్రమోద్ రావు, నగర పాలక సంస్థ సూపరింటెండెంట్ మనోహర్, రెవెన్యూ, మున్సిపల్, మెప్మాచ, ఐసిడిఎస్ విభాగాల సిబ్బంది, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

## బదిలీపై వెళ్తున్న జిఎంకు ఘన సన్మానం

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.



సింగరేణి ఆర్జీ 2 జిఎంగా విధులు నిర్వహించి, మందమర్రి ఏరియాకు బదిలీపై వెళ్తున్న జిఎం ఎ.మనోహర్‌ను జిఎం కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్‌లో ఏరియాలోని అన్ని విభాగాల ముఖ్య అధికారులు శనివారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా శాలువాలు కప్పి, పూలమాలలు వేసి, జ్ఞాపికను అందజ.ఏశారు. అనంతరం బదిలీపై వెళ్తున్న జిఎం మాట్లాడుతూ విధి నిర్వహణలో తనకు అన్ని విధాలుగా సహకరించిన అధికారులకు, ఉద్యోగులకు వారు కృతజ్ఞతలు తెలిపారు. నూతనంగా వస్తున్న ఏరియా జిఎంకు కూడా ఇదేవిధంగా సహకరించి, ఆర్జీ 2 ఏరియాను ముందు వరుసలో నిలపడంలో కృషి చేయాలని కోరారు. ఎస్ఓటూజిఎం అబ్దుల్ సలీం, వికెపి ప్రాజెక్ట్ అధికారి శ్రీనివాస్ రెడ్డి, ప్రాజెక్ట్ అధికారి మధుసూదన్, ఏరియా రక్షణాధికారి బి.రవీందర్, ఏరియా ఇంజనీర్ నర్సింహ రావు, డిజిఎం పర్సనల్, అధికార ప్రతినిధి జి.రాజేంద్ర ప్రసాద్, డిజిఎం సివిల్ ధనుంజయ, డిజిఎం వర్క్‌షాప్ ఎర్రన్న, డిజిఎం ఐఇ మురళీక్రిష్ణ, డిజిఎం ఓసిపి 3 స్టోర్స్ హరినారాయణ, పర్యావరణ అధికారి రాజారెడ్డి, సీనియర్ ఎస్టేట్స్ అధికారి సునీత, డిప్యూటీ మెనేజర్ క్వాలిటీ వెంకట మోహన్, రెస్క్యూ సూపరింటెండెంట్ మాధవ రావు, మెనేజర్ డి.రమేష్, సర్వే అధికారి నర్సింగ రావు, సీనియర్ సెక్యూరిటీ అధికారి షరీఫ్ మహమ్మద్, సిహెచ్‌పి ఎస్ఇ సదానందం తదితరులున్నారు.

## గృహలక్ష్మి దరఖాస్తులపై గ్రామాల్లో సర్వే

చందుర్తి, ప్రభాతవార్త.

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిరుపేదలకు గృహలక్ష్మి పథకాన్ని ప్రవేశ పెట్టగా, గృహలక్ష్మి పథకానికి చందుర్తి మండలంలో 1153 దరఖాస్తులు సమర్పించగా, ఈ దరఖాస్తులపై చందుర్తి మండలంలోని అన్ని గ్రామాల్లో ప్రత్యేక అధికారులను నియమించి, విచారణ నిర్వహిస్తున్నారు. దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారుని ఇంటికి వెళ్లి వివరాలు, ఆధార్ కార్డు, ఇంటి స్థలం, పాత నివాస గృమం, ఇతర వివరాలను క్షుణ్ణంగా పరిశీలించి, ఫొటోలను సేకరిస్తున్నారు. ఈ సర్వే ఈ నెల 20వ తేదీ వరకు ఉంటుందని ఎంపిడిఓ రవీందర్ తెలిపారు.

## ఆయుర్వేదంతో దీర్ఘకాలిక వ్యాధులు నయం

గోదావరిఖని, ప్రభాతవార్త.

ఆయుర్వేద వైద్యంతోనే దీర్ఘకాలిక వ్యాధులు నయం అవుతాయని ఆయుర్వేద వైద్య నిపుణులు డాక్టర్ విశ్వనాథ మహర్షి అన్నారు. సింగరేణి ఆర్జీ 1 ఏరియాలోని స్థానిక ఆర్‌సిఓఎ క్లబ్‌లో సింగరేణి సేవా సమితి ఆధ్వర్యంలో హైదరాబాద్‌కు చెందిన మాతా రిసేర్చ్ సెంటర్ ఆధ్వర్యంలో శనివారం ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయుర్వేద వైద్య నిపుణులు డాక్టర్ విశ్వనాథ మహర్షి వైద్య పరీక్షలు చేపట్టారు. ప్రతీ నెల నిర్వహించే ఈ శిబిరాన్ని ఉద్యోగులు, స్థానిక ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో సీనియర్ పివో బంగారు సారంగపాణి, సేవా అండ్ కమ్యూనికేషన్ కో ఆర్డినేటింగ్ అధికారి హనుమంత రావు, కోఆర్డినేటర్ మేడి తిరుపతి, నగునూరి రవి కుమార్ తదితరులున్నారు.

## లయన్స్ క్లబ్ సామాజిక సేవా కార్యక్రమాలు

గోదావరిఖని, ప్రభాతవార్త.



రామగుండం లయన్స్ క్లబ్ శనివారం పలు సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టింది. స్థానిక మార్కండేయకాలనీలోని రెయిన్‌బో పాఠశాలలో విద్యార్థులకు శ్రీకాంత్ కంటి ఆసుపత్రి వారి సౌజన్యంతో ఉచిత కంటి వైద్య పరీక్షలు నిర్వహించారు. అలాగే రామగుండం లయన్స్ క్లబ్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మీల్స్ ఆన్ వీల్స్‌లో భాగంగా గోదావరిఖని వారసంతలో ఉచిత అన్నదానం చేపట్టారు. మాజీ గవర్నర్ ఎస్‌వి కపాడియా భార్య కీర్తిశేషులు కాంత దేవి జ్ఞాపకార్థం గోదావరిఖని గోసాల గోవులకు పదివేల రూపాయల గ్రాసం, అరటి పండ్లు, బెల్లం పంపిణీ చేశారు. అనంతరం ప్రపంచ ఫొటో గ్రఫీ దినోత్సవాన్ని పురస్కరించుకొని సీనియర్ ఫొటో గ్రాఫర్ దబ్బెట శంకర్‌ను శాలువాతో సత్కరించి, జ్ఞాపిక అందజేశారు. లయన్స్ క్లబ్ అధ్యక్షులు తానిపర్తి విజయలక్ష్మి, సెక్రటరీ బంక కళావతి అధ్యక్షతన వేర్వేరుగా జరిగిన ఈ కార్యక్రమాల్లో సీనియర్ సభ్యులు మేడిశెట్టి గంగాధర్, బంక రామస్వామి, తిలక్ చక్రవర్తి, పోకల ఆంజనేయులు, కజాంపురం జయప్రద, గుగ్గిళ్ల ఉమారాణి, పార్వతి, వి.ఉమా తదితరులున్నారు.

# పెద్దపల్లి వార్త

## ఒక్క ఫొటో ఎన్నో జ్ఞాపకాలు

**- గోదావరిఖని టూటౌన్ సిఐ 2 అఫ్జలోద్దీన్**

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.



ఒక్కొ ఫొటో వెనుక ఒక కథ ఉంటుందని, వాటి వెనుక ఎన్నో జ్ఞాపకాలు ఉంటాయని గోదావరిఖని టూటౌన్ సిఐ అఫ్జలోద్దీన్ అన్నారు. 184వ అంతర్జాతీయ ఫొటో గ్రఫీ దినోత్సవం సందర్భంగా యైటింక్లయిన్‌కాలనీ ప్రెస్‌భవన్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా యైటింక్లయిన్‌కాలనీ ఫొటో గ్రాఫర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో లూయిస్ డాగురే చిత్రపటానికి పూలమాలలు వేసి, కేక్ కట్ చేసి ప్రపంచ ఫొటో గ్రఫీ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. అనంతరం ఫొటోగ్రాఫర్లు సిఐని పూలమాలతో సత్కరించి, మెమోంటోను అందజేశారు. యైటింక్లయిన్‌కాలనీ ఫొటోగ్రఫీ యూనియన్ అధ్యక్షులు అమ్మ చంద్రమౌళి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సీనియర్ ఫొటోగ్రాఫర్లు లలిసెట్టి చంద్రమౌళి, గుండా అశోక్, నూతి రాజు, అమ్మ చంద్రమౌళి, దమ్మాల తులసిలను తోటి ఫొటో గ్రాఫర్లు పూలమాలతో సత్కరించి, మెమోంటోలను అందజేశారు. కార్యక్రమంలో యూనియన్ కోశాధికారి శ్రీపోలు నరేష్, ఉపాధ్యక్షులు తాళ్ల రమేష్, కోటగిరి శ్రీనివాస్, సింధు, మల్లేష్, బొడ్డుపల్లి రవీందర్, గోనె మోహన్, స్వాతి, అనిల్, దొరికొండ నరేష్, సతీష్ తదితరులున్నారు.

## ఫిట్ సెక్రటరీగా ఎన్నికైన సాధిఖ్ పాషాకు ఘన సన్మానం

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.

సింగరేణి సంస్థ క్లరికల్ అసోసియేషన్ ఆర్జీ 2 ఏరియాలోని ఓసిపి 3 ఫిట్ కార్యదర్శిగా ఎన్నికైన సాధిఖ్ పాషాను ఆల్ మైనారిటీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ పెద్దపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి గౌస్ పాషా, రిలే బి సమక్షంలో ఘనంగా సన్మానించారు. ఈ మేరకు శనివారం సన్మాన కార్యక్రమాన్ని ఓసిపి 3 కృషి భవన్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా గౌస్ పాషా మాట్లాడుతూ భవిష్యత్‌లో మరెన్నో పదువులు అధిరోహించాలని ఆయన ఆకాంక్షించారు. అనంతరం సన్మాన గ్రహిత సాధిఖ్ పాషా మాట్లాడుతూ నాకు వచ్చిన ఈ పదవీని ఒక బాధ్యతలాగా తీసుకొని పని చేస్తానని హామీ ఇచ్చారు. తనపై నమ్మకంతో బాధ్యలు అప్పగించిన క్లరికల్ అసోసియేషన్ అధినాయకత్వానికి ధన్యవాదాలు తెలిపారు. ఓసిపి 3లో పని చేస్తున్న వివిధ విభాగాల కార్మికులు పెద్ద ఎత్తున ఈ కార్యక్రమంలోపాల్గొన్నారు. కార్యక్రమంలో ఆల్ మైనారిటీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు ఉస్మాన్, అంజద్ ఖాన్, తాజ్, రఫీ, రాజ్‌మహ్మద్, గౌస్, యాకుబ్, జహీర్, అరిగల సత్యనారాయణ, పోచంపల్లి మధు, జాదవ్, జగదీష్, సలిగంటి రాములు తదితరులున్నారు.

## కస్తూర్బా గాంధీ పాఠశాలలో ఈ నెల 21వ తేదీన ఇంటర్వ్యూలు

చందుర్తి, ప్రభాతవార్త.

కస్తూర్బా గాంధీ పాఠశాలలో వంట మనిషి, సహాయ వంట మనిషి పోస్టులకు దరఖాస్తులు చేసుకున్న వారికి ఈ నెల 21వ తేదీన ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నట్లు చందుర్తి మండల విద్యాధికారి శ్రీనివాస దీక్షితులు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. మండల విద్యా వనరుల కేంద్రంలో ఉదయం 11గంటలకు తహశీల్దార్, ఎంపిడిఓ, మండల విద్యాధికారి సమక్షంలో ఇంటర్వ్యూ నిర్వహించడం జరుగుతుందని, పోస్టులకు దరఖాస్తు చేసుకున్న వారు ఒరిజినల్ సర్టిఫికేట్లతో ఇంటర్వ్యూకు హాజరు కావాలని విద్యాధికారి తెలిపారు.

# ఘనంగా ప్రపంచ ఫోటోగ్రాఫీ దినోత్సవ వేడుకలు

చొప్పదండి ప్రభాతవార్త:



చొప్పదండి పట్టణంలో మండల ఫోటో అండ్ వీడియో గ్రాఫర్ అసోసియేషన్ఆధ్వర్యంలో

ప్రపంచ ఫోటోగ్రాఫీ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని తెలంగాణ చౌరస్తా వద్ద నిర్వహించిన వేడుకలకు ఎస్సై ఉపేంద్రచారి హాజరై కేక్ కట్ చేసి స్వీట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ గతంలో జరిగిన సంఘటనలను చిన్ననాటి మధుర స్మృతులను నెమరు వేసుకునేందుకు అద్దం పట్టేదిగా ఫోటోగ్రాఫీ ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. ఫోటోగ్రాఫీ రంగంపై ఎందరో యువకులు ఆధారపడి జీవిస్తున్నారని నేటి ఆధునిక యుగంలో వస్తున్న సాంకేతిక పరిజ్ఞానాన్ని ఫోటోగ్రాఫర్లు సద్వినియోగం చేసుకుని స్థిరపడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఫోటో అండ్ వీడియో గ్రాఫర్ అసోసియేషన్ అధ్యక్షులు బొడిగెఅజయ్‌కుమార్, ఉపాధ్యక్షులు నాంపల్లి నరేష్, ప్రధాన కార్యదర్శి తెలుకుంట్ల వేణు, కోశాధికారి సామలకిషోర్, ప్రచార కార్యదర్శి పెద్దెల్లి శ్యామ్, సభ్యులు సిరిపురం శ్రీనివాస్, తాటిపెల్లి శివ, సామనపల్లి సుధాకర్, గంధం సుమన్, అనుమాండ్ల మహేష్, సింహచలం కన్నా, నెల్లి శేఖర్, బత్తిని రమేష్, పడకంటి రాజు, పంజాల సురేష్, శేఖర్, బుర్ర వంశీ, శంకర్, మామిడాల చింటూ పాల్గొన్నారు.

# మహిళలపై అఘాత్యాలు జరిగినామహిళ కమిషన్ చర్యలు ఏవి?

**బిజెపి రాష్ట్ర నాయకురాలు**

**చింతకింది అనసూయ**

పెగడపల్లి, ప్రభాతవార్త :

తెలంగాణ రాష్ట్రంలో పేద, అమాయక మహిళలపై అఘాత్యాలు జరిగితే రాష్ట్రంలో పట్టించుకునే వారు లేరని మహిళ కమిషన్ ఏమి చర్యలు తీసుకున్నదని బిజెపి మహిళ మోర్చ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు చింతకింది అనసూర్య ప్రశ్నించారు. పెగడపల్లిలో ఆమె మట్లాడుతూ హైదరబాద్ నగరంలో నివాసం ఉంటున్న గిరిజన మహిళ వద్య లక్ష్మీని అకారణంగా పోలీస్ స్టేషన్‌కు తీసుకెళ్లి పోలీసులు విచక్షణ రహితంగా కొట్టి హింసించడం హేయమైన చర్యలు అని ఖండించారు. పెద్దపల్లి జిల్లాలో మైనర్ బాలికపై సామూహిక అత్యాచారం చేసిన ఏవరు స్పందించలేదన్నారు. ఇంత జరిగినా రాష్ట్ర మహిళ కమిషన్, ఎమ్మెల్సీ కవిత, స్మితా సభర్వాల్ ఎందుకు స్పందించటం లేదన్నారు. అమాయక మహిళలను హింసించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకొని బాధితులకు న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండు



చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు గంగుల కొమురెల్లి, జిల్లా అధికార ప్రతినిధి మర్రిపెల్లి సత్యం, నాయకులు చింతింది కిషోర్‌కుమార్, తడగొండ అంజన్న, తోడెటి గట్టయ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అఖిల భారత యాదవ మహాసభను విజయవంతం చేయాలి

ఓదెల, ప్రభాత వార్త:




అఖిల భారత యాదవ మహాసభను విజయవంతం చేయాలని యాదవ సంఘం మండల అధ్యక్షులు కావేటి రాజు యాదవ్ అన్నారు. ఓదెల మండలంలో ప్రెస్‌క్లబ్ లో యాదవ సంఘం ఆధ్వర్యంలో విలేకరుల సమావేశంలో నిర్వహించారు. ఈ సందర్భంగా యాదవ సంఘం మండల అధ్యక్షులు కావేటి రాజు యాదవ్ మాట్లాడుతూ... నేటికి అఖిలభారత యాదవ మహాసభ శతాబ్ది పూర్తి అయినందున పెద్దపల్లిలో నందన గార్డెన్ లో ఆగస్టు 23న నిర్వహించే అఖిల భారత యాదవ శతాబ్ది ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని మండలంలోని వివిధ గ్రామాల నుండి యాదవ కుల బాంధవులు అధిక సంఖ్యలో పాల్గొని మహాసభలను విజయవంతం చేయాలని, వివిధ మండలాల యాదవ కుల బంధువులు పాల్గొనాలని అదే విధంగా రేపు మండల కేంద్రానికి జిల్లా యాదవ సంఘం నాయకులు వస్తున్న సందర్భంగా ప్రతి గ్రామం నుండి యాదవ సంఘం గ్రామ అధ్యక్షులు కార్యదర్శులు, ఉపాధ్యక్షులు, ఎంపిటిసిలు, సర్పంచులు, ముఖ్య నాయకులు రేపు మండల కేంద్రానికి రావాలని పెద్దపల్లిలో జరగబోయే యాదవ మహాసభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో హరిపురం సర్పంచ్ గుండేటి మధు యాదవ్, పొత్కపల్లి ఉప సర్పంచ్ వంగ శ్రీనివాస్ యాదవ్, రాసాల అశోక్ యాదవ్, ఐలయ్య యాదవ్, మద్దూర్ కుమారస్వామి యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# అకాల వర్షం వల్ల ఉద్యమకారుల సదస్సు ఆగస్టు 27కు వాయిదా

ఓదెల, ప్రభాత వార్త:



రేపు హైదరాబాద్ ఇందిరా పార్క్ వద్ద జరిగే తెలంగాణ ఉద్యమకారుల ఆత్మ గౌరవ సదస్సు భారీ వర్షాల నేపథ్యంలో వాయిదా వేస్తూ రాష్ట్ర కమిటి నిర్ణయించిందని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం జిల్లా అధ్యక్షులు ఐలయ్య యాదవ్ తెలిపారు. ఆయన మాట్లాడుతూ... ఈ సదస్సు మళ్ళీ వచ్చే ఆదివారం 27న సదస్సు ఉంటుందని, అదే విధంగా ఉద్యమకారుల సంక్షేమ బోర్డు లక్ష్యంగా ఉద్యమకారులు ఉద్యమం ఉధృతం చేయడంలో ఎప్పుడు ముందుంటారని, సంక్షేమ బోర్డు ఏర్పాటు అయ్యే వరకు వెనక్కి తగ్గేది లేదని స్పష్టం చేశారు.

# రాబోయే రెండు రోజులు భారీ వర్షాల మూలంగా ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

కాల్వశ్రీరాంపూర్, ప్రభాత వార్త:

మండలంలో రానున్న 48 గంటలు భారీ నుండి అతిభారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని మండల తహశీల్దార్ జహీద్ పాషా తెలిపారు. మండల ప్రజలు అప్రమత్తంగా ఉంటూ కొన్ని ముఖ్యమైన జాగ్రత్తలు పాటించాలన్నారు. వర్షానికి తడిసిన విద్యుత్ స్థంభాలను, గోడలను తాకకూడదని, చెట్ల కింద ఉండరాదని, సెల్‌ఫోన్ లు ఉపయోగించరాదని, రైతులు బావులు, బోర్ ల వద్ద కరెంటు పెట్టే ముందు తడిసిన స్టార్టర్ బాక్స్‌లను, ఫ్యూజ్ బాక్స్‌లను చేతులతో ముట్టుకోరాదని తెలిపారు. వర్షానికి రోడ్లు కొట్టుకుపోయి, గుంతలు ఏర్పడి, అందులో నీరు నిల్వ ఉండి ఆ గుంతలు వాహనదారులకు కనిపించక ప్రమాదానికి గురి అయి ప్రాణ నష్టం జరిగే ప్రమాదం ఉందని వాహనాలను జాగ్రత్తగా నడపాలని తెలిపారు. కావున లోతట్టు ప్రాంతంలో ఉన్నవారు జాగ్రత్తగా ఉండాలని ఆయన కోరారు.

# శ్రీ లలితా సహస్ర పారాయణంలో ఎమ్మెల్యే దంపతులు

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :

శ్రీ అభయాంజనేయ దేవాలయం వారి శ్రావణ మాతశ్రీ లలితా సహస్ర పారాయణం ఉత్సవాల్లో భాగంగా,శనివారం 3వ రోజు సామూహిక శ్రీ లలితా సహస్ర పారాయణం జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్‌కుమార్,రాధిక స్వగృహంలో జరగగా భక్తి శ్రద్దలతో పూజలో పాల్గొని,దైవారాధన చేసి ఎమ్మెల్యే దంపతులు,వారి కుటుంబ సభ్యులు.ఈ కార్యక్రమంలో మహిళలు,తదితరులు పాల్గొన్నారు.



# చొప్పదండి వార్త

# రాష్ట్రస్థాయి షూటింగ్ బాల్ పోటీలకు ఆల్ఫోర్స్ విద్యార్థుల ఎంపిక

రామడుగు ప్రభాతవార్త:




మండలంలోని వెదిర ఆల్ఫోర్స్ పాఠశాల పదవ తరగతికి చెందిన విద్యార్థులు ఎస్. విశ్వసాయి, డి. ప్రశాంత్ రాష్ట్రస్థాయి షూటింగ్ బాల్ పోటీలకు ఎంపికయ్యారు. ఇటీవల జరిగిన జిల్లాస్థాయి పోటీలలో ప్రతిభ కనబర్చి ఈనెల 20వ తేది నుండి జనగామలో జరిగే రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొననున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులను విద్యాసంస్థల అధినేత నరేందర్ రెడ్డి అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానో పాధ్యాయులు ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఫోటోగ్రాఫీ దినోత్సవం

చొప్పదండి ప్రభాతవార్త:



ప్రపంచ ఫోటోగ్రాఫీ దినోత్సవం సందర్భంగా లయన్స్ క్లబ్ ఆఫ్ చొప్పదండి ఆధ్వర్యంలో చొప్పదండి ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ కార్యవర్గాన్ని ఘనంగా సన్మానించారు. ఫోటోగ్రాఫర్ల సంఘం అధ్యక్షులు బొడిగే అజయ్, కోశాధికారి సామల కిషోర్, ఉపాధ్యక్షులు నాంపెల్లి నరేష్, ప్రధాన కార్యదర్శి తెలుకుంట వేణు, ప్రచార కార్యదర్శి పెద్దెల్లి శ్యామ్ లను సన్మానించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఆఫ్ చొప్పదండి అధ్యక్షులు మహేశుని మల్లేశం, సెక్రటరీ దూస రాము, కోశాధికారి మామిడి రాజేష్‌పవార్, లయన్స్ సభ్యులు పెద్ది లక్ష్మికాంతం, నలుమాచు సుధాకర్, చింతల రవి, కొల్లూరి ఆంజనేయులు, ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ సభ్యులు సిరిపురం శ్రీనివాస్, తాటిపెల్లి శివ, సామనపల్లి సుధాకర్, గంధం సుమన్, అనుమండ్ల మహేష్, సింహచలం కన్నా, నెల్లి శేఖర్, బత్తిని రమేష్, పడకంటి రాజు, పంజాల సురేష్, శేఖర్, బుర్ర వంశీ,శంకర్, మామిడాల చింటూ తదితరులు పాల్గొన్నారు.

# తహశీల్దార్ కు శుభాకాంక్షలు తెలిపిన సర్పంచ్‌లు

వీణవంక, ప్రభాత వార్త:



వీణవంక మండల నూతన తహశీల్దార్ గా ఎన్. తిరుమల్ రావు శుక్రవారం బాధ్యతలు స్వీకరించగా సిబ్బంది ద్వారా సమాచారం అందుకున్న మాజీ విండో ఛైర్మన్, నర్సింగాపూర్ సర్పంచ్ గంగాడి సౌజన్య తిరుపతి రెడ్డి, పోతిరెడ్డిపల్లి సర్పంచ్ అనూష సతీష్ గౌడ్ లు శనివారం తహశీల్దార్ కు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

# కాంగ్రెస్‌లో భారీ చేరికలు...

**వేములవాడటౌన్, ప్రభాతవార్త :**

కాంగ్రెస్‌లో పార్టీలో భారీ సంఖ్యలో యువకులు చేరారు. నాంపల్లి గ్రామానికి చెందిన నీలం గురువయ్యతో పాటు 50 మంది యువకులు కాంగ్రెస్‌లో చేరారు. వేములవాడ పట్టణంలోని ఆది శ్రీనివాస్ నివాసంలో యువకులు పార్టీలో చేరగా, ఆది శ్రీనివాస్ వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యాల వల్ల కాంగ్రెస్ పార్టీ వైపు ప్రజలు చూస్తున్నారని అన్నారు. బిజెపి బిఆర్ఎస్ ప్రజావ్యతిరేకతను ప్రజలు గమనించి కాంగ్రెస్ పార్టీ చేతిగుర్తుపై ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. ఎన్నికలు ఉన్నాయని పల్లెల్లో పరిచయం పెంచుకుంటున్న నాయకులు కావాలా ఎన్నికలు ఉన్నా లేకున్నా ప్రజల మధ్యలో ఉంటూ ప్రజలకు సేవ చేస్తున్న బీసీ బిడ్డ కావాలా ప్రజలు ఆలోచించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. టిఆర్ఎస్ ప్రభుత్వం వల్ల ఏ పేదవాడు కూడా బతకలేని పరిస్థితి ఉందని కాబట్టి రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని ఆదరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు అర్బన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పిల్లి కనకయ్య, సంగ స్వామి యాదవ్, చంద్రగిరి శ్రీనివాస్‌గౌడ్, బొజ్జ భారతి, చిలుక రమేష్, తూము మధు, కనికరపు రాకేష్, ఎర్రం రాజు, చిలివేరి శ్రీనివాస్‌గౌడ్, పల్లపు రాజేందర్, దండుగుల తిరుపతి, నాగుల రాముగౌడ్, తోట లహరి, కురిక్యాల శ్రీనివాస్, ఆగయ్య, లింగంపల్లి కిరణ్, ఎర్ర శ్రావణ్ తదితరులు ఉన్నారు.



# వేములవాడ వార్త

## వేములవాడలో ప్రపంచ ఫోటోగ్రాఫర్స్ దినోత్సవ సంబరాలు

**వేములవాడటౌన్, ప్రభాతవార్త :**



ప్రపంచ ఫోటోగ్రాఫర్స్ దినోత్సవం సందర్భంగా వేములవాడ ఫోటో అండ్ వీడియో గ్రాఫర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఫోటో కెమెరాను కనిపెట్టిన లూయిస్ డాగూరే చిత్రపటానికి పూలమాల వేసి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు రాగుల ప్రశాంత్, ఉపాధ్యక్షులు ఎండీ ఇమ్రాన్, ప్రధాన కార్యదర్శి జింక శ్రీధర్, కోశాధికారి కొమ్ము ఉదయ్ కుమార్, గౌరవ అధ్యక్షులు బోగ శ్రీధర్, యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.

## విద్యారంగ సమస్యల పరిష్కారం చూపడంలో ప్రభుత్వం విఫలం

### ... ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు షేక్ జాఫర్

**కెరమెరి, ప్రభాతవార్త :**

జిల్లా వ్యాప్తంగా ఉన్న విద్యారంగ సమస్యల పరిష్కారం చూపడంలో ప్రభుత్వ విఫలం అయిందని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు షేక్ జాఫర్ అన్నారు. విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం జిల్లా కలెక్టరేట్ ముట్టడి ఈనెల 21వ తేదీన నిర్వహించడం జరుగుతుందని శనివారం కెరమెరి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో స్పష్టం చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా ఈనెల 21న జిల్లా కలెక్టర్ కార్యాలయాల ధర్నాలు, రాసా రోకోలు చేపడుతన్నాం అని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో విద్యార్థులు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. అదే విధంగా ప్రభుత్వంకి విద్యారంగ సమస్యల పట్ల చిత్త శుద్ధి లేదని అన్నారు. పెండింగ్ ఫీజు రీయింబర్స్ మెంటన, స్కాలర్‌షిప్ విడుదల చేయాలని, పాఠశాల, కళాశాల విద్యార్థులకు యూనిఫామ్స్, పాఠ్యపుస్తకాలు, గురుకులాలు, హాస్టల్స్, కేజిబివిల విద్యార్థులకు నోట్ పుస్తకాలు తక్షణమే అందించాలని, పెండింగ్ మధ్యాహ్న భోజన బిల్లులు విడుదల చేయాలని తదితర డిమాండ్‌లు పరిష్కరింఆచలని డిమాండ్ చేశారు. ఈ సమస్యలను పరిష్కరించే వరకు జిల్లాలో రాష్ట్రంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటి సభ్యులు రాంచందర్, మండల నాయకులు తిరుపతి, సాగర్, తిరుపతి, తదితరులు పాల్గొన్నారు.



## రాబోయేది కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వమే.

### - కాంగ్రెస్ పార్టీలో చేరిన 50 మంది యువకులు

### - కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన జిల్లా అధ్యక్షులు ఆది శ్రీనివాస్



**వేములవాడ ప్రభాతవార్త:** వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అదికారంలోకి వస్తుందని ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు ఆది శ్రీనివాస్ అన్నారు. నాంపల్లి గ్రామానికి చెందిన దాదాపు 50 మంది యువకులు శనివారం ఆయన సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుతఆ్వల వైఫల్యం వల్ల ప్రజలు కాంగ్రెస్‌వైపు చూస్తున్నారని పేర్కొన్నారు. బిజేపి బిఆర్ఎస్ రెండు ఒకటేనని అన్నారు. ఎన్నికలు ఉన్నాయని పల్లెల్లో పరిచయాలు పెంచుకుంటూ తిరుగుతున్న నాయకులు కావాలా, నిత్యం ప్రజల మద్యలో ఉండి సేవ చేస్తున్న బిసి బిడ్డ కావాలా ప్రజలు ఆలోచించాలని అన్నారు. ఒక అవకాశం ఇచ్చి కాంగ్రెస్ పార్టీ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అర్బన్ అద్యక్షులు పిల్లి కనుకయ్య, నాయకులు సంఘ స్వామి యాదవ్, చిలుక రమేష్, కాంగ్రెస్ పార్టీ బిసి సెల్ పట్టణ అద్యక్షులు నాగుల రాముగౌడ్ తదితరులు పాల్గోన్నారు.

## ఘనంగా ప్రపంచ ఫోటోగ్రఫి దినోత్సవ వేడుకలు

**కాగజ్‌నగర్ టౌన్, ప్రభాతవార్త :**



ప్రపంచ 184వ ఫోటోగ్రఫి దినోత్సవ వేడుకలను కాగజ్‌నగర్ ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పద్మశాలీ భవన్‌లో ఘనంగా నిర్వహించారు. ముందుగా స్థానిక రాజీవ్ చౌరస్తా నుండి పద్మశాలీ భవన్ వరకు ఫోటో అండన వీడియోగ్రాఫర్లు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా జడ్పీ వైస్ చైర్మన్ కోనేరు కృష్ణారావు పాల్గొన్నారు. ముందుగా ఫోటోగ్రఫి సృష్టికర్త లూయిస్ డాగురె చిత్రపటం వద్ద జ్యోతి ప్రజ్వలన చేసి అనంతరం కేక్‌కట్ చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఫోటోగ్రాఫర్స్ మరియు వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ భవనానికి స్థలంలో పాటు భవన నిర్మాణానికి సహకరించాలని వినతిపత్రం ఇచ్చారు. ఈసందర్భంగా కోనేరు కృష్ణారావు మాట్లాడుతూ ప్రభుత్వ స్థలం అందుబాటులో లేదని స్థలం సమర్పించుకుంటే భవన నిర్మాణానికి నిధుల మంజూరుకు తప్పకుండా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ప్రభుత్వ పరంగా కూడా ఆర్థిక సాయం అదే విధంగా చేస్తానని హామీ ఇచ్చారు. ఉపాధ్యాయుడు యూఎన్ చారి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు సమీర్, ప్రధాన కార్యదర్శి నీలి సతీష్, కాగజ్‌నగర్ అధ్యక్షులు అనుముల రాధాకృష్ణ, ప్రధాన కార్యదర్శి కుందారపు రాజు, సిర్పూర్ నియోజకవర్గంలోని ఫోటో మరియు వీడియో గ్రాఫర్లు పాల్గొన్నారు.

## రుణమాఫీ అందని రైతులు వివరాలు అందించాలి

### ... మండల వ్యవసాయాధికారి రామకృష్ణ

**కాగజ్‌నగర్ రూరల్, ప్రభాతవార్త :**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల అమలు చేసిన రుణమాఫీ అందని రైతులు తమ వివరాలను వ్యవసాయశాఖ కార్యాలయంలో అందజేయాలని కాగజ్‌నగర్ మండల వ్యవసాయాధికారి రామకృష్ణ అన్నారు. శనివారం కాగజ్‌నగర్ మండలంలోని గన్నారం,ఆరెగూడ గ్రామాలలో పర్యటించి రైతులకు రుణమాఫీపై ఉన్న సందేహాలను నివృత్తి చేశారు. ఈ సందర్భంగా ఏఓ మాట్లాడుతూ 2018లో పంట రుణం పొంది ఆ తర్వాత అనివార్య కారణాలతో ఖాతా మూతపడి లేదా రైతులు చనిపోవడంతో మాఫీకాని వారు ఆధార్ కార్డు, పట్టా పాస్ బుక్ జిరాక్స్ కాపీలతో సంప్రదించాలని అన్నారు. రుణమాఫీ పై రైతులకు ఎలాంటి సందేహాలు ఉన్న వ్యవసాయశాఖ కార్యాలయంలో సంప్రదించాలని సూచించారు. అదే విధంగా పీఎం కిసాన్ డబ్బుల కొరకు రైతులు ఈ-కేవైసీ తప్పనిసరిగా చేసుకోవాలని అన్నారు. మూడు రోజుల పాటు అధిక వర్షాలు ఉండే అవకాశం ఉన్నందున రైతులు అవసరమైతేనే పంట పొలాలకు వెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆరెగూడ సర్పంచ్ పురుషోత్తం, ఏఈఓ శైలేష్, రైతులు పాల్గొన్నారు.

## ఓటర్ అవగాహన ర్యాలీ

**వేములవాడ ప్రభాతవార్త:**

ఎన్నికల కమీషన్ పిలుపు మేరకు వేములవాడ పట్టణంలోని శనివారం ఓటర్ అవగాహన కోసం 5కె రన్ చెపట్టారు. 18 సంవత్సరాలు నిండిన యువతీ యువకులు తమ ఓటు హక్కు నమోదు చేసుకోవాలని తెలంగాణ చౌక్ నుండి తిప్పాపురం వరకు అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో వివిద శాఖలఅధికారులు, ఉద్యోగులు, సిబ్బంది యువతి యువకులు, జర్నలిస్టులు తదితరులు పాల్గొన్నారు.



# మైనార్టీ కార్పోరేషన్ లబ్దిదారుల ఎంపికపై రోడ్డెక్కిన మైనార్టీలు

**-బీఆర్ఎస్ నాయకులనే ఎంపిక చేయడంపై భగ్గుమన్న మైనార్టీలు**

**-గంభీరావుపేటలో మైనార్టీల ధర్నా-రాస్తారోకో-బైఠాయింపు**

గంభీరావుపేట, ప్రభాతవార్త:



మైనార్టీ కార్పోరేషన్ కింద లబ్దిదారులను ఎంపిక చేయడాన్ని నిరసిస్తూ పలువురు మైనార్టీ సహోదరులు రోడ్డెక్కారు. బీఆర్ఎస్ నాయకులనే మైనార్టీ కార్పోరేషన్ కింద లబ్దిదారులుగా ఎంపిక చేయడంపై పలువురు మైనార్టీలు భగ్గుమన్నారు. అధికారుల తీరును నిరసిస్తూ మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు హమీద్ ఆధ్వర్యంలో శనివారం గంభీరావుపేట మండల కేంద్రంలో ధర్నా-రాస్తారోకో నిర్వహించారు. స్థానిక అమరవీరుల స్థూపం ప్రధాన రహదారిపై బైఠాయించారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా హమీద్ మాట్లాడుతూ మండల కేంద్రంలో ఎన్నో ఆశలతో ఎంతో మంది మైనార్టీలు మైనార్టీ కార్పోరేషన్ కింద రుణాలకై దరఖాస్తు చేసుకుంటే బీఆర్ఎస్ నాయకులనే ఎంపిక చేయడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. మైనార్టీ కార్పోరేషన్ కింద మండలంలో 16 మంది లబ్దిదారులను ఎంపిక చేస్తే అందులో మొత్తం మంది బీఆర్ఎస్ నాయకులే ఉన్నారని ఆరోపించారు. మండల కేంద్రంలో జడ్పీ కో-ఆప్షన్ సభ్యుడు, మైనార్టీ మండల, పట్టణ శాఖ అధ్యక్షులకు మైనార్టీ కార్పోరేషన్ కింద రుణాలకు ఎంపిక చేయడం సిరిసిల్ల నియోజకవర్గంలో మంత్రి కెటిఆర్ పాలన ఏలా కొనసాగుతుందో దీన్ని బట్టి అర్థమవుతుందని దుయ్యబట్లారు. దళిత బందు, బీసీ బందు లాగా మైనార్టీ కార్పోరేషన్ కింద మైనార్టీలకు రుణాలు అందచేస్తామని రెండు నెలల క్రితం ప్రభుత్వం నోటిఫికేషన్ విడుదల చేస్తే ఎంతో మంది మైనార్టీలు కూలి నాలి చేసుకుని రుణాలు వస్తాయన్న ఆశతో వెయ్యి రూపాయలు ఖర్చుచేసి దరఖాస్తులు చేసుకున్నారని అన్నారు. చివరికి అర్హులకు మిగిలింది శూన్యమేనని ఆవేదన వ్యక్తంచేశారు. మైనార్టీలలో ఎంతో మంది అర్హులుండగా, బీఆర్ఎస్ నాయకులను ఏలా ఎంపిక చేస్తారని ప్రశ్నించారు. తొమ్మిది ఏళ్ల బీఆర్ఎస్ పాలనలో రెండు మార్లు మైనార్టీ కార్పోరేషన్ కింద నోటిఫికేషన్లు జారిచేసి దరఖాస్తుల పేరిట వేల కోట్ల రూపాయలు బీఆర్ఎస్ ప్రభుత్వం ఖజాన నింపుకుందని విమర్శించారు. గతంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతీ ఏటా మైనార్టీ కార్పోరేషన్ కింద అర్హులైన లబ్దిదారులకు రుణాలు అందించేవారని, రాష్ట్రంలోని కెసిఆర్ ప్రభుత్వం బీఆర్ఎస్ నాయకులనే లబ్దిదారుల కింద ఎంపిక చేస్తుందన్నారు. బీఆర్ఎస్ నాయకులే మైనార్టీలైతే, మిగతా వారు మైనార్టీలు కాదాని ప్రశ్నించారు. తక్షణం ఎంపిక చేసిన లబ్దిదారుల జాబితాను రద్దు చేసి అర్హులైన లబ్దిదారులను ఎంపిక చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో మైనార్టీలంతా కలిసి పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని హెచ్చరించారు. ధర్నా రాస్తారోకోలో బీఎస్పీ జిల్లా ప్రధాన కార్యదర్శి యారవు రాజబాబు పాల్గొని వారికి సంఘీభాంగా మద్దతు తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో మైనార్టీ యువకులు అమీర్, సోహెల్, మహమూద్, ఇర్ఫాన్, షబాజ్, అన్వర్, అఖిల్, గౌస్‌లతో పాటు పలువురు పాల్గొన్నారు.

# రైతులకు మేలు చేయటానికే రుణమాఫి

**- పిఏసిఎస్ చైర్మన్ శ్రీనివాస్**

మంథని - ప్రభాతవార్త

రైతులకు మేలు చేయటానికి రాష్ట్ర ప్రభుత్వం రైతులకు రుణమాఫి ప్రకటించి అమలు చేస్తుందని మంథని సింగిల్‌విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ అన్నారు. శనివారం సింగిల్‌విండో కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సహకార సంఘంలో 11-12-2018వరకు 826మంది రైతులకు లక్షరూపాయల లోపు రూ. 4కోట్ల 87 లక్షల 74వేల 088 జాబితాను ఉన్నతాదికారులకు నివేదించగా ఇప్పటివరకు సంఘానికి 408మంది రైతులకు రుణఖాతాలు జమఅయ్యాయని ఆయన తెలిపారు. ఇంకా 418మంది రైతులకు రుణమాఫీ ఖాతాలో జమకావాలన్నారు. రైతులు తమను తాము నిలదొక్కుకోవటానికి రైతు రుణమాఫీ, రైతు భీమా, రైతు బంధు అదేవిధంగా సకాలంలో రైతులకు ఎరువులు విత్తనాలు అందిస్తున్నారని అన్నారు. రైతులకు ఇచ్చిన మాట నిలబెట్టు కోవటం పట్ల ముఖ్యమంత్రి కెసిఆర్‌కు,,



వ్యవసాయమంత్రి నిరంజన్‌రెడ్డి, టెస్కాబ్ చైర్మన్ కొండూరి రవిందర్‌రావు, జడ్పీచైర్మన్ పుట్ట మధుకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశంలో వైస్ చైర్మన్ బెల్లంకొండ రవిందర్‌రెడ్డి, సిఈవో మామిడాల ఆశోక్‌కుమార్ తోపాటు సింగిల్‌విండో డైరక్టర్లు పాల్గొన్నారు.

# వ్యవసాయ రంగ అభివృద్దే సిఎం కెసిఆర్ లక్ష్యం

**జగిత్యాల ఎమ్మెల్యే**

**డా.సంజయ్ కుమార్**

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :





వ్యవసాయ రంగ అభివృద్దే సిఎం కెసిఆర్ లక్ష్యమని జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ పేర్కొన్నారు.జగిత్యాల రూరల్ మండల కల్లెడ గ్రామంలో నాబార్డు,ప్యాక్స్ నిధులతో నిర్మించిన గోదాంను ప్రారంభించి,ప్యాక్స్ ఆధ్వర్యంలో నిర్మించిన షాపింగ్ కాంప్లెక్స్‌ను ప్రారంభించి అనంతరం ప్యాక్స్ చైర్మన్ సందీప్ రావు ఆధ్వర్యంలో ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్‌పై రూపొందించిన పాటను ఆవిష్కరించారు.ఎమ్మెల్యే సంజయ్‌కుమార్ మాట్లాడుతూ దేశానికి అన్నం పెట్టే స్థాయికి తెలంగాణ ఎదిగిందని,2 కోట్ల మెట్రిక్ టన్నులు ధాన్యం చేయటానికి రైస్ మిల్లుల ఏర్పాటు చేశామని అన్నారు.కవితక్క,దయాకర్‌రావు పర్యటించి హామీ ఇచ్చిన నిధులు మంజూరు చేశామని,16 రాష్ట్రాల్లో బిడిలు చేసే బిడి కార్మికులు ఉన్నారు.అయిన తెలంగాణలో మాత్రమే పెన్షన్ ఇస్తున్నామని అన్నారు. నియోజకవర్గంలో మిషన్ కాకతీయ ద్వారా 172 చెరువులు బాగు చేసుకున్నామని,భూగర్భ జలాలు పెరిగాయని, ఖాళీ బిందెలతో ధర్నా చేసే సంస్కృతి రాష్ట్రంలో లేదన్నారు.రైతుబంధు రైతుభీమా దేశానికి ఆదర్శంగా నిలిస్తుందన్నారు. భారతదేశంలో అతిపెద్ద సంస్థ నాబార్డు ద్వారా నేడు అన్ని ప్యాక్స్ కేంద్రాలకు గోదాంల మంజూరుకు రవీంధర్‌రావు కృషి కీలకమన్నారు. రవీంధర్‌రావు మాట్లాడుతూ నేడు కరువు కాలంలో సైతం కోటి ఎకరాల మాగాణి సాగు అవుతుందని అన్నారు.ఒకప్పుడు పనికి రాని ప్యాక్స్ సంఘాలు నేడు రైతులకు ఎంతగానో ఉపయోగం ఉందంటే కెసిఆర్ కృషి కీలక మన్నారు.కెసిఆర్ సైతం ఒకప్పుడు ప్యాక్స్ చైర్మన్ కాబట్టే నేడు అభివృద్ధి సాధ్యం అయ్యిందని ఎల్.రమణ అన్నారు.మాజీ సర్పంచ్ సత్యనారాయణ రావు కోరిక మేరకు ప్యాక్స్ సెంటర్ ఏర్పాటు చేయడం నేడు అభివృద్ధి చెందడం ఆనందంగా ఉందన్నారు.రవీంధర్‌రావు దేశంలోనే కెడిసిసిని ఉన్నతంగా తీర్చిదిద్దారని అన్నారు.జెడ్పిచైర్‌పర్సన్ దావ వసంత మాట్లాడుతూ సంజయ్ అన్నపై రాసిన పాట సంజయ్ అన్న మనసుకు నిదర్శనం అని అన్నారు.ప్రాంత అభివృద్ధికి నిరంతరం కృషి చేసే వ్యక్తి సంజయ్ అన్న అని అన్నారు.ప్యాక్స్ సొసైటీల అభివృద్ధిలలో రవీంధర్‌రావు పాత్ర కీలకం,రైతులను ప్రభుత్వం అన్ని రంగాల్లో ముందు వరుసలో ఉంచిందన్నారు.ఈ కార్యక్రమంలో డిసిఎమ్ఎస్ చైర్మన్ ఎల్లాల శ్రీకాంత్‌రెడ్డి,ఎఎంసి చైర్మన్ నక్క రాధా రవీంధర్‌రెడ్డి,కెడిసిసి జిల్లా మెంబర్ రాంచందర్ రావు,మండల పార్టీ అధ్యక్షుడు బాల ముకుందం, ప్యాక్స్ చైర్మన్లు,సర్పంచ్లు, ఎంపిటిసిలు, ప్రజా ప్రతినిధులు,అధికారులు,నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

# మంథని వార్త



# పోగొట్టుకున్న చరవాణి అప్పగింత

గంభీరావుపేట, ప్రభాతవార్త:



పోగొట్టుకున్న చరవాణిని బాధితునికి శనివారం అప్పగించినట్లు ఎస్సై మహేష్ తెలిపారు. గంభీరావుపేట మండలం గజసింగవరం గ్రామానికి చెందిన శాత్రవేణి అంజయ్య సిరిసిల్ల వెళ్లి తిరుగు ప్రయాణంలో బస్సులో వస్తుండగా తన చరవాణిని పోగొట్టుకున్నాడు. ఇట్టి విషయమై ఎప్రిల్ 23న పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. సీఈఐఆర్ పోర్టల్ ద్వారా వెతికి బాధితునికి చరవాణిని అప్పగించినట్లు పేర్కొన్నారు. ఎవ్వరైనను చరవాణిని పోగొట్టుకున్న, దొంగిలించబడ్డ తక్షణం పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలని కోరారు

# మంథనిలో ఘనంగా ఫోటోగ్రఫీ దినోత్సవ వేడుకలు

మంథని - ప్రభాతవార్త



ప్రపంచ ఫోటోగ్రఫీ 184వ దినోత్సవ వేడుకలను మంథని పట్టణంలో ఫోటోగ్రాఫర్ల అసోషియేషన్ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మొదటిసారిగా కెమెరాను అవిష్కరించి ప్రపంచానికి కెమెరాను పరిచయం చేసిన లూయిస్ జాక్వెస్ మండే డాగరే చిత్రపటానికి పూలమాలలు వేసి కేక్ కట్ చేశారు. ముఖ్యఅథితిగా హాజరైన మున్సిపల్ చైర్‌పర్సన్ పుట్ట శైలజ కేక్ కట్‌చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఆల్‌ఇండియా ఫోటోగ్రఫీ ఇంటర్నేషనల్ అవార్డు అందుకున్న తూర్పాటి సత్యనారాయణను శాలువతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మంథని మండల అధ్యక్షుడు దండు రమేష్, ప్రధానకార్యదర్శి జెట్టి శంకర్, కోశాధికారి నాగెల్లి మహేశ్, సీనియర్ ఫోటోగ్రాఫర్లు మాడిశెట్టి ప్రతాప్, గంధం నగేష్, తూర్పాటి దామోదర్, గంధం అంజిబాబు, అన్నం దేవేందర్, మిట్టపల్లి కిషోర్, బర్ల కుమార్, సాయి, సూర్య,రాపర్తి అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మౌళిక సౌకర్యాల సమస్యతో విద్యార్థులకు ఇబ్బందులు

కడెం, ప్రభాతవార్త :



నిర్మల్ జిల్లా కడెం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మౌళిక సౌకర్యాల సమస్యలతో విద్యార్థులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. శనివారం పాఠశాలలో నిర్వహించిన పేరెంట్స్ మీటింగ్ సమావేశంలో విద్యార్థుల తల్లితండ్రులు ఉపాధ్యాయులు నిలదీశారు. పాఠశాలలోని తరగతి గదులలో ట్యూబ్‌లైట్ లేక చీకటి గదులలో విద్యార్థులు చదువుకుంటున్నారని తరగతి గదులలో బ్లాక్ బోర్డులు సైతం సక్రమంఆ లేవని స్వీపర్స్ లేకపోవడంతో విద్యార్థులే తరగతి గదులను శుభ్రం చేసుకుంటున్నారని విద్యార్థుల తల్లితండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దానికితోడు ఈ అకాడమి ఇయర్ పాఠశాల ప్రారంభమై దాదాపు రెండు నెలలు కావస్తున్నా హిందీ ఉపాధ్యాయులు లేకపోవడంతో విద్యార్థులు హిందీ పుస్తకం తెరవని పరిస్థితులు ఉన్నాయన్నారు. ఇప్పటికైనా పాఠశాలలో మౌళిక సౌకర్యాలు కల్పించాలని విద్యార్థుల తల్లితండ్రులు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు విజయ స్వప్న మాట్లాడారు. పాఠశాలలో స్కూలుకు వస్తున్న 75 వేల స్కూల్ గ్రాంట్ సరిపోవడం లేదని స్కూల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరిస్తామని తెలిపారు.

# ధర్మపురి వార్త

# అటకెక్కిన.. క్రీడ కిట్లు



-పంపిణీకి నోచుకోని వైనం

-అధికారులు నిర్లక్ష్యంగా పడేసిన వస్తువులు

-క్రీడాకారులకు ప్రొత్సహమేది

**కోనరావుపేట,ప్రభాతవార్త**

గ్రామీణ ప్రాంతాల్లో క్రీడలను, క్రీడాకారులను వెలుగులోకి తీసుకవచ్చేందుకు తెలంగాణ ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది. అందులో భాగంగా ప్రతి గ్రామంలో క్రీడా ప్రాంగణాలను ఏర్పాటు చేసి, క్రీడాకారులను ప్రొత్సహించేందుకు క్రీడలు నిర్వహించేందుకు అన్ని సౌకర్యాలు కల్పించింది. కానీ వాటిని నిర్వహణ బాధ్యతను గ్రామంలో ఎవరికి అప్పగించకపోవడంతో క్రీడలు లేకుండా క్రీడా ప్రాంగణాలన్నీ బోసిపోతున్నాయి. కొన్ని గ్రామాల్లో క్రీడా ప్రాంగణాలు పూర్తిగా కాకపోవడంతో అధికారులు నిర్లక్ష్యంకు పనులు ముందుకు సాగడం లేదు. కానీ ప్రభుత్వం క్రీడాకారులకు కావాల్సిన క్రీడా వస్తువులను అందజేసి, క్రీడలకు మరింతా ప్రొత్సహం అందించేందుకు చర్యలు తీసుకోంది. అందులో భాగంగా క్రీడ కిట్లు ప్రతి గ్రామానికి పంపిణీ చేసేందుకు సన్నహాలు చేసింది. స్పోర్ట్ అథారిటి ఆఫ్ తెలంగాణ ఆధ్వర్యంలో తెలంగాణ గ్రామీణ క్రీడా ప్రాంగాణాలకు కిట్లను అందజేసింది. ఆ కిట్‌లో క్రికెట్ సంబంధించిన 12 రకాల సమాగ్రి, వాలీబాల్, కిట్‌లో నెట్, బాల్స్, పుట్ పంపు, టేప్‌తో పాటు జిమ్‌కు సంబంధించిన మూడు సెట్‌ల డంబెల్స్, డిస్కస్ త్రోలు, 6 టెన్నికాయిట్ రింగ్స్, స్కిపింగ్ రోప్, విజిల్స్, ఒక స్టాప్ వాచ్, కిట్ బ్యాగ్‌తో పాటు క్రీడాకారులకు టీషర్టులు పంపిణీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. కోనరావుపేట మండలంలోని 28 గ్రామాల్లో ఉన్న ప్రతి క్రీడా ప్రాంగణాలకు కిట్లు అందించేందుకు సుద్దాల గ్రామంలోని రైతు వేదికలో నిల్వ ఉంచింది. దీంతో ఆ క్రీడ కిట్లను పంపిణీ చేయకుండా వదిలిపెట్టడంతో నిరుపయోగంగా మారాయి. అంతేకాకుండా వాటిని కాపాడేందుకు గ్రామ పంచాయతీ సిబ్బందికి తలకు మించిన భారం అవుతుంది. క్రీట్లు సైతం చిందర వందరంగా ఉండడం, ఆయా అసరాల నిమిత్తం రైతు వేదికకు వచ్చే వారు వాటిని తీసుకోయే ప్రమాదం లేకపోలేదు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి క్రీడ కిట్లను కేటాయించిన గ్రామాలకు పంపిణీ చేయాలని క్రీడాకారులు కోరుతున్నారు. అదేవిధంగా గ్రామాల్లో నిరుపయోగంగా, అసంపూర్తిగా మారిని క్రీడా ప్రాంగణాలను క్రీడలకు వినియోగించుకునేలా, క్రీడాకారులు ఆటల పట్ల ఆసక్తి కనబరచేలా చర్యలు తీసుకోవాలని ఆయా గ్రామాల క్రీడాకారులు, అభిమానులు కోరుతున్నారు.

# పోచమ్మతల్లి దేవాలయంలో మొక్కలు నాటిన కౌన్సిలర్

**నర్సంపేట, ఆగస్టు 19, ప్రభాతవార్త**

10వ వార్డులో పోచమ్మతల్లి దేవాలయంలో పూల మొక్కలను కౌన్సిలర్ నాటారు. ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి ఆదేశాల మేరకు శనివారం నర్సంపేట పట్టణంలోని 10వ వార్డులోని పోచమ్మతల్లి దేవాలయంలో పూల మొక్కలు నాటిన కౌన్సిలర్ నాగిశెట్టి పద్మ ప్రసాద్ దేవాలయ అభివృద్ధి కమిటీ అలయ పూజారులు ఆదివారం నుండి పోచమ్మ బోనాలు మొదలవు తుండడంతో పట్టణ ప్రజలకు ఆడపడుచులకు ప్రత్యేకంగా అభినందనలు తెలుపుతూ స్వాగతం పలికిన కౌన్సిలర్ నాగిశెట్టి పద్మ ప్రసాద్ గుడి పూజాలరు ఆలయ అభివృద్ధి కమిటీ గత 10 సంవత్సరముల నుండి పోచమ్మ టెంపుల్ దినదిన అభివృద్ధితో పాటు అహ్లాదకరంగా ఉండేవిధంగా తీర్చిదిద్దడం జరుగు తుంది. అందులో భాగంగా అమ్మవారి పూజకు మరియు మహిళలకు ఉపయోగకరమై నటువంటి పూల మొక్కలను వార్డులోని ఎదుర బోయిన రామస్వామి, వలస సత్యనారా యణ, శెర్ల శ్రీనివాస్, కల్వచర్ల వాసు, సుధాకర్, గన్నోజు వేణు, పున్నం రాజు, ఆవుల శ్రీకాంత్, పస్తం ఎల్లస్వామి, మామిడాల రమేష్, మామి డాల శివ, రావుల స్వరూప, మామిడాల యాద మ్మ, లింగాల స్వరూప, కొలువుల వసంత, బత్తుల మంగమ్మ, మామిడాల సరోజన, ఆరెపల్లి పద్మ, డ్యాగల సమ్మక్క, దుసరి సంపూర్ణ వార్డులోని మహిళలు పుల ప్రముఖులు యువత మున్సిపల్ సిబ్బంది పాల్గొని మొక్కలు నాటారు.



# విద్యారంగ సమస్యలు పరిష్కరించాలి



**నర్సంపేట, ఆగస్టు 19, ప్రభాతవార్త**

విద్యారంగంలో నెలకొన్న సమస్యలు పరిష్కారం చేయాలని ఎస్ఎఫ్ఐ పట్టణ కార్యదర్శి పైస గణేష్ అన్నారు. శనివారం నర్సంపేట పట్టణ కమిటీ ఆధ్వర్యంలో నర్సంపేట పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పైస గణేష్ మాట్లాడుతూ రాష్ట్రంలో కార్పొరేట్, ప్రైవేట్ ఫీజుల దందా కొనసాగుతున్న ఇప్పటికీ ప్రభుత్వం వాటి నియంత్రణ కోసం ఎలాంటి చర్యలు తీసుకోలేదని మంత్రులు ఉపసంఘం, తిరుపతిరావు కమిటీ రిపోర్టు బహిర్గతం చేయకపోవడం చూస్తే ప్రభుత్వం కార్పొరేట్ సంస్థలకు అనూకులంగా వ్యవహరిస్తున్నట్లు ఉందని అన్నారు. విద్యాసంవత్సరం ప్రారంభమై నెలలు గడుస్తున్నా యూనిఫామ్స్ ఇవ్వలేదు, కొన్ని టైటిల్స్ పాఠ్యపుస్తకాలు పంపలేదు, చదువులు చెప్పే టీచర్లు లేరు, పారిశుద్ధ్య కార్మికులు లేరు, అనేక సమస్యలతో విద్యా సంవత్సరం ప్రారంభమైన నిర్దిష్టమైన చర్యలు ప్రభుత్వం తీసుకోవడం లేదన్నారు. రాష్ట్రంలో భారీ సంఖ్యలో టీచర్, లెక్చరర్స్ ఖాళీలు ఉన్నాయి. వాటి భర్తీ చేయడం లేదు, ఒక్క డిఎస్సి ఇప్పటివరకు వేయలేదు. అందుకే ఈ సమస్యలు పరిష్కారం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ పట్టణ నాయకులు కొయ్యాల మోహన్ అనంతరం ప్రభుత్వ జూనియర్ కళాశాల కమిటీని ఎన్నుకున్నారు. జూనియర్ కళాశాల కార్యదర్శిగా జీవన్, అధ్యక్షులుగా అఖిల్, సహాయ కార్యదర్శి అజిత్, చందు, లక్ష్మణ్, ఉపాధ్యక్షుడు కార్తీక్, రాజు, సభ్యులుగా ప్రశాంత్, విజయ్, కిరణ్, అరవింద్, శివ, సాగర్, జస్వంత్, రాకేష్, దేవా, సవీన్, అఖిల్ పై వారితో కమిటీ ఎన్నుకున్నారు.

# హైకోర్టు ఉత్తర్వులను మున్సిపాలిటీ ప్రిన్సిపల్ సెక్రటరీకి అందజేసిన మున్సిపాలిటీ ఫ్లోర్ లీడర్

**నర్సంపేట, ఆగస్టు 19, ప్రభాతవార్త**

తెలంగాణ హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వులను తెలంగాణ మున్సిపాలిటీ ప్రిన్సిపల్ సెక్రెటరీ హైదరాబాద్‌కి నర్సంపేట మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ ఫ్లోర్ లీడర్ వేముల సాంబయ్య గౌడ్ మరియు కౌన్సిలర్‌తో కలిసి అందజేశారు. ఈ సందర్భంగా నర్సంపేట మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ ఫ్లోర్ లీడర్ వేముల సాంబయ్య గౌడ్ మాట్లాడుతూ గత నెల 26న జరిగిన కౌన్సిల్ సమావేశంలో అన్ని డివిజన్ల అభివృద్ధి పనులకు సమానమైన నిధులు కేటాయించాలని మున్సిపాలిటీ కమిషనర్ నర్సంపేట, జిల్లా కలెక్టర్ వరంగల్, జిల్లా కలెక్టర్ స్థానిక సంస్థలు వరంగల్ గారికి విన్నవించినప్పటికీ ఫలితం లేదని అభివృద్ధి పనులు ప్రజలందరికీ ఆమోదయోగ్యంగా ఉండాలని, అన్ని డివిజన్లకు సమానమైన నిధులు కేటాయించాలని గత వారం రోజుల క్రితం హైకోర్టును ఆశ్రయించామని, తెలంగాణ హైకోర్టు ప్రిన్సిపల్ సెక్రెటరీ పురపాలక సంఘం పరిపాలన విభాగం తెలంగాణ గారికి నాలుగు వారాల వ్యవధి ఇస్తూ ఉత్తర్వులు జారీ చేసిందని, ప్రిన్సిపల్ సెక్రెటరీ నిధుల కేటాయింపు పై చర్యలు తీసుకోవాలని సూచించారని అన్నారు. అట్టి పత్రాలను శనివారం ప్రిన్సిపల్ సెక్రెటరీకి అందించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ ఎలకంటి విజయ్ కుమార్, పెండెం లక్ష్మీ రామానంద్, ఒర్సు అంజలి, అశోక్‌లు పాల్గొన్నారు.



# రాభోయే రోజుల్లో కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయం

**నెక్కొండ, ఆగస్టు 19, ప్రభాతవార్త**

రాభోయే రోజుల్లో దేశంలో రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయమని నెక్కొండ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భక్కి అశోక్ అన్నారు. నెక్కొండ మండలంలోని పెద్దకోర్పోల్ గ్రామంలో యూత్ కాంగ్రెస్ డోర్ టూ డోర్ ప్రచార కార్యక్రమాన్ని ప్రారంభించిన జిల్లా ప్రధాన కార్యదర్శి రావుల హరీష్‌రెడ్డి, నెక్కొండ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు పెండ్యాల హరిప్రసాద్ యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు అడ్వకేట్ బండి శివకుమార్ యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు రావుల మహిపాల్‌రెడ్డి ఈ కార్యక్రమాన్ని నిర్దేశించి మాట్లాడుతూ రాభోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీ అధికారం ఏర్పడిన తర్వాత అందించే సంక్షేమ పథకాల పథకాల గురించి ప్రజలందరికీ అవగాహన కల్పించడమే ప్రతి ఒక్క యువజన కాంగ్రెస్ కార్యకర్త బాధ్యతగా స్వీకరించాలన్నారు. గత తొమ్మిది సంవత్సరాలుగా టిఆర్ఎస్ ప్రభుత్వం చేస్తున్నటువంటి అవినీతి పరిపాలన గురించి ప్రజలకు తెలిసే విధంగా ప్రతి ఒక్క కార్యకర్త ఈ యొక్క కార్యక్రమాన్ని ముందుకు తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కిసాన్ సెల్ మండల అధ్యక్షులు జై. లక్ష్మణ్, యువజన కాంగ్రెస్ నాయకుడు రామారావు, రాము, పెద్దకోర్పోలు గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు భీమన్న, నాయకులు పడాల రవి, బొడ్డుపల్లి యాదగిరి, మెండే రవి, వెంకన్న, రాజేందర్, కమల్‌హాసన్, పాల్గొన్నారు.



# ఫోటో గ్రాఫర్లను ప్రభుత్వం ఆదుకోవాలి



**చెన్నారావుపేట, ఆగస్టు 19, ప్రభాతవార్త**

గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి అవకాశాలు దొరకకా ఇబ్బందులు పడుతున్న ఫోటో గ్రాఫర్లను ప్రభుత్వం ఆదుకోవాలని ఫోటో గ్రాఫర్ల అసోసియేషన్ మండల అధ్యక్షుడు దొంతి సతీష్‌గౌడ్ అన్నారు. 184వ ప్రపంచ ఫోటోగ్రఫి దినోత్సవ వేడుకలు మండల కేంద్రం చెన్నారావుపేటలో శనివారం ఘనంగా జరిగాయి. ఈ వేడుకలను పురస్కరించుకొని ఫోటో గ్రాఫి అసోసియేషన్ ఆద్వర్యంలో జెండావిష్కరణ చేపట్టి కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణి చేశారు. ఈ సందర్భంగా నిర్వహించే సీనియర్ ఫోటో గ్రాఫర్ సన్మానంలో భాగంగా తోటి ఫోటో గ్రాఫర్లు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫోటో గ్రాఫి వృత్తిలో ఉన్న ఎంతో మంది ప్రమాదాలకు గురయ్యారన్నారు. దీంతో వారి కుటుంబాలు ఆర్థిక ఇబ్బందుల్లో సతమతం అవుతున్నాయన్నారు. ప్రస్తుతం సాంకేతిక యుగంలో ఫోటో గ్రాఫర్లకు ఉపాధి అవకాశాలు దెబ్బతింటున్నాయన్నారు. ఈ క్రమంలో ప్రభుత్వం స్పందించి ఆర్థిక సహకారం అందించి కుటుంబాలను ఆదుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ బాధ్యుడు దొంతి సంతోష్‌గౌడ్, మండల కార్తిక్, మండల బాధ్యుడు కుంట రాజు, మంద రమేష్, లక్ష్మణ్, ఇస్లావత్ గోపి, పోలు రాజు, మహేష్, చంద్రశేఖర్, తడుక రాజుగౌడ్, కోమాండ్ల రమేష్, గుడివాడ రాజు, జన్ను దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

# యువత చైతన్యవంతం కావాలి

**- రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కు ప్రజలందరూ వినియోగించుకోవాలి**
**- జగిత్యాల జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష**





**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** మన రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును ప్రజలందరూ వినియోగించుకోవాలని, ముఖ్యంగా యువత చైతన్యం కావాలని జగిత్యాల జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష అన్నారు. శనివారం జగిత్యాల జిల్లా మీని స్టేడియం నుండి ఓటర్ అవేర్నెస్ ప్రోగ్రాంలో భాగంగా రాష్ట్ర ఎన్నికల సంఘం సూచనల మేరకు ఐ వోట్ ఫర్ సూర్ అనే నినాదంతో జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష,స్థానిక ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్, ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు,సీనియర్ సిటిజన్స్, స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు,వివిధ కళాశాలల యువతీ,యువకులు పాల్గొన్నారు. ఓటరు అవగాహన కార్యక్రమంపై 5కె రన్ పరుగు మినీ స్టేడియం నుండి తహశీల్ చౌరస్తా నుండి రాంబజార్ నుండి క్లాక్ టవర్ కొత్త బస్టాండ్ వరకు పరుగు ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి హాజరైన జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ బాష మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ప్రజలు తమ ఓటు హక్కుతోనే ప్రజా ప్రతినిధులను ఎన్నుకోవడం జరుగుతుందని రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును అందరూ వినియోగించుకోవాలని అన్నారు. రానున్న కాలంలో ఎన్నికలు నిర్వహిస్తున్న తరుణంలో 18 సంవత్సరాలు నిండిన యువత తమ ఓటు హక్కు నమోదు చేయించుకోవాలని అన్నారు.ఓటరు చైతన్య పరుస్తూ ఎన్నో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని,పోలింగ్ పర్సంటేజ్ పెరగాలని,గ్రామాలలో ఓటింగ్ సర్సంటేజ్ బానే ఉంది.కానీ పట్టణాలలో ఓటింగ్ నమోదు పెరగాలని,ఓటు యొక్క ప్రధాన్యత గుర్తించాలని,బూత్ లెవెల్ అధికారులు మైగ్రేడెట్ ఓటర్స్,నమోదుకు తావివ్వకుండా పకడ్బంధీగా ఈ కార్యక్రమం చేపట్టాలన్నారు.అనంతరం జిల్లా కలెక్టర్,స్థానిక ఎమ్మెల్యేలు ఓటర్ చైతన్య కార్యక్రమంలో భాగంగా సంతకాలు చేయడం జరిగింది.అనంతరం జిల్లా కలెక్టర్,శాసన సభ్యులు 5కెరన్ కార్యక్రమాన్ని జెండాతో ప్రారంభించారు.ఓట్ ఫర్ సూర్ అని నినాదంతో పురవీధులు మారుమోగాయి.ప్రజలను చైతన్య పరుస్తూ జిల్లా కలెక్టర్,యువతి,యువకులు,ప్రభుత్వ అధికారులు,సీనియర్ సిటిజన్స్ స్వచ్ఛంద సంస్థ ప్రజలు,5కె రన్ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ కలెక్టర్ శ్రీనివాసరావు,ఎన్నికల సిబ్బంది వివిధ కళాశాలల యువతి,యువకులు పాల్గొన్నారు.

# ప్రతీ ఒక్కరూ తప్పనిసరిగా ఓటు హక్కు వినియోగించుకోవాలి

**- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**
**- పెద్దపల్లి నియోజక వర్గంలో 5కే రన్‌లో పాల్గొన్న కలెక్టర్**





**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** ప్రతీ ఒక్కరూ తమ ఓటు హక్కును తప్పనిసరిగా వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు. శనివారం ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు పెద్దపల్లి నియోజక వర్గ పరిధిలో నిర్వహించిన ఓటరు అవగాహన 5కే రన్‌లో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ పాల్గొన్నారు. జిల్లా కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానం నుంచి అమర్ నగర్, మసీద్ చౌరస్తా, జెండా చౌరస్తా, సుభాష్ విగ్రహం, కమాన్ మీదుగా తిరిగి ప్రభుత్వ జూనియర్ కళాశాల వరకు 5కే రన్ నిర్వహించారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల కూడలి వద్ద మానవహారం ఏర్పాటు చేసి, హాజరైన వారిని ఉద్దేశించి మాట్లాడారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 18 సంవత్సరాల నుంచి ప్రతీ ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోవాలని, నమోదైన ప్రతీ ఓటరు ఎన్నికలలో ఓటు హక్కు వినియోగించుకోవాలని, ప్రజలలో చైతన్యం కలిగించేందుకు ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు ఐ ఓట్ ఫర్ ష్యూర్ అనే నినాదంతో 5కే రన్ నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, తహశీల్దార్‌లు, ఎంపిడిఓలు, ఉద్యోగులు, యువకులు, విద్యార్థినీ, విద్యార్థులు, ప్రజలు పాల్గొన్నారు.

# భారీ వర్షాల దృష్ట్యా జిల్లాకు రెడ్ అలర్ట్

**- ప్రజలు అప్రమత్తంగా ఉండాలి - చెరువులు,వాగుల వద్దకు వెళ్లద్దు**
**- జగిత్యాల జిల్లా ఎస్పీ ఎగ్గడి భాస్కర్**



**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** వాతావరణ శాఖ వారు భారీ వర్షాలు దృష్ట్యా జిల్లాకు రెడ్ అలర్ట్ ప్రకటించినందున జిల్లా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్పీ ఎగ్గడి భాస్కర్ సూచించారు.టెలికాన్ఫరెన్స్ ద్వారా శనివారం జిల్లాలో ఉన్న పోలీస్ అధికారులను సిబ్బందిని జిల్లా ఎస్పీ అప్రమత్తం చేశారు.రెడ్ అలర్ట్ వర్ష సూచన ఉన్న దృష్ట్యా వాగులు పొంగిపొర్లి చెరువులు కుంటలు నిండుకుండ లాగా ఉన్నాయి.కావున ప్రమాదకరంగా ఉన్న చెరువులు,కుంటలు వద్దకు పిల్లలు,యువత ఎవరూ చెరువుల వైపు వెళ్లొద్దు అని అన్నారు.ఆయా గ్రామాల సర్పంచులు చెరువుల వద్ద వాగుల వద్ద ప్రమాద హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేయాల్సిందిగా సూచించారు.వర్షానికి ప్రజలు గ్రామీణ ప్రాంతాల్లో ఉన్నటువంటి మట్టి ఇండ్లు కూలిపోయే అవకాశం ఉంటుందని అందులో నివసించే వారు అప్రమత్తంగా ఉంటూ తక్షణ సహాయం కోసం డయల్ 100 సమాచారం ఇవ్వాలని కోరారు.పోలీస్ అధికారులు,సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని ప్రతి పోలీస్‌స్టేషన్ పరిధిలో ఉన్న చెరువులు,కుంటల నీటి ప్రవాహం గురించి అన్ని జాగ్రత్తలు తీసుకొని ప్రత్యక్షంగా వెళ్లి పర్యవేక్షించాలని సూచించారు.వర్షాల దృష్ట్య కరెంటు స్తంభాల దగ్గరకు ఎవరు వెళ్లకూడదు అన్నారు.

# ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలి



**ధర్మపురి,ప్రభాతవార్త :** ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అనేది ఒక ఆయుధం లాంటిదని,ఓటు హక్కు కలిగిన ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని జగిత్యాల జిల్లా అడిషనల్ కలెక్టర్ బిఎస్ లత అన్నారు.ఓటింగ్‌పై ప్రజల్లో అవగాహన కల్పించాలని ఉద్దేశంతో రాష్ట్ర ఎన్నికల కమిషన్ సూచన మేరకు ఐ ఓట్ ఫర్ ష్యూర్ అనే నినాదంతో ధర్మపురి నియోజకవర్గంలో శనివారం నిర్వహించిన 5కెరన్ కార్యక్రమాన్ని జెండా ఊపి ఆమె ప్రారంభించారు.ఈ సందర్బంగా అడిషనల్ కలెక్టర్ మాట్లాడుతూ 18 సంవత్సరాలు వయస్సు నిండిన యువతి యువకులు తప్పనిసరిగా తమ ఓటును నమోదు చేసుకోవాలని సూచించారు.ఓటు హక్కు కలిగిన వారందరూ స్వచ్ఛందంగా తమ ఓటు హక్కును వినియోగించుకుని ప్రజాస్వామ్యానికి మద్దతుగా నిలవాలని సూచించారు.స్థానిక నంది విగ్రహం నుండి 5కె రన్ ప్రారంభించి పోలీస్ స్టేషన్ ముందు గాంధీ విగ్రహం,అంబేద్కర్ విగ్రహం మీదుగా ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానం వరకు చేరుకున్నారు.కళాశాల మైదానంలో మానవహారం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో డిసిఎంఎస్ చైర్మన్ ఎల్లాల శ్రీకాంత్‌రెడ్డి,ఎంపిపి చిట్టిబాబు,మున్సిపాలిటీ వైస్ చైర్మన్ ఇందారపు రామన్న,ఎఎంసి చైర్మన్ రాజేష్,వివిధ శాఖల అధికారులు మున్సిపల్ కౌన్సిలర్లు,రాజకీయ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మైనర్ బాలిక గ్యాంగ్ రేప్‌పై

# సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలి

**- నలుగురు గ్యాంగ్ రేప్ చేశారని బాధిత బాలిక చెప్పినా చర్యలు శూన్యం**
**- సూసైడ్ పేరుతో కేసును తప్పుదోవ పట్టించేందుకు కుట్ర జరుగుతోంది**
**- తెలంగాణలో కాంగ్రెస్ పనైపోయింది - బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్**



**కరీంనగర్ ప్రతినిధి, ప్రభాతవార్త** పెద్దపల్లి జిల్లాలో మైనర్ బాలికపై జరిగిన గ్యాంగ్ రేప్ దిశ కేసు కంటే ఘోరమైనదని బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, కరీంనగర్ ఎంపీ బండి సంజయ్‌కుమార్ అన్నారు. ఈ కేసును నీరుగార్చేందుకు బీఆర్ఎస్ ప్రభుత్వం కుట్ర చేస్తుందని ఆరోపించారు. తనను నలుగురు యువకులు గ్యాంగ్ రేప్ చేశారని స్వయంగా ఆ బాలిక చెప్పిన ఆడియో బయటకు వచ్చినా పోలీసులు పట్టించుకోకుండా, సూసైడ్ చేసుకుందని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. సీఎంఓ నుండి వచ్చిన సంకేతాలు, మంత్రి పేషీ నుండి వచ్చిన ఆదేశాలతో కేసును తప్పుదోవ పట్టిస్తున్నారని ఆరోపించారు. తక్షణమే సిట్టింగ్ జడ్జితో విచారణ జరపించాలని, మైనర్ బాలికను రేప్ చేసిన దోషులను కటినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. అంతర్జాతీయ ఫోటోగ్రఫీ దినోత్సవాన్ని పురస్కరించుకొని, శనివారం కరీంనగర్‌లోని ఎంపీ కార్యాలయంలో ఫోటో జర్నలిస్టులను ఘనంగా సన్మానించారు. అనంతరం బండి సంజయ్ మీడియాతో మాట్లాడుతూ.. ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా ఫోటో జర్నలిస్టులందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. వెయ్యి పదాలు చెప్పలేని భావాన్ని ఒక్క ఫోటో చెబుతుందన్నారు. సమాజంలో జరిగే మంచి చెడులకు సజీవ సాక్ష్యం ఫోటోలు, తీపి గుర్తులుగా మిగిలేవి ఫోటోలే అని అన్నారు. దేశంలో జరుగుతున్న పరిణామాలన్ని తన కంటితో ప్రపంచానికి చూపించే ఫోటో జర్నలిస్ట్ నిరంతర శ్రామికుడనీ, ఎన్నో శారీరక, మానసిక ఒత్తిళ్ళను తట్టుకుని నిజంగా మరువలేనివని కొనియాడారు. కరోనా సమయంలో ప్రజలంతా ఇళ్లకే పరిమితమైన సమయంలో ప్రాణాలకు తెగించి కరోనా రోగుల దుస్థితిని, ప్రజల ఆందోళనను, ఆసుపత్రుల దుస్తితిని, డాక్టర్లు పడుతున్న కష్టాలను ఫోటోల రూపంలో ప్రజలకు చూపిస్తూ చేసిన సేవలు మరువలేనివన్నారు. తెలంగాణ ఉద్యమాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లిన జర్నలిస్టులు, ఫోటోగ్రాఫర్లకు రోగమొచ్చి ఆసుపత్రిలో చేరితే చికిత్స చేయించుకునే స్థోమత ఉండటం లేదన్నారు. వారికి ఇచ్చిన హెల్త్ కార్డులు పని చేయడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇచ్చిన హామీలను అమలు చేయని నాయకుడు కేసీఆర్ అని అన్నారు. పెద్దపల్లి జిల్లా అప్పన్నపేట శివపార్వతి నగర్‌లో ఐదు రోజుల క్రితం పొట్ట చేతపట్టుకుని మధ్య ప్రదేశ్ నుండి వలస వచ్చి కూలీ పనులు చేసుకుంటున్న 15 ఏళ్ల మైనర్ బాలికపై గ్యాంగ్ రేప్ చేసి చంపారని తెలిపారు. ఈ కేసును సూసైడ్‌గా చెబుతూ నీరుగార్చే కుట్ర జరుగుతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో అత్యాచారాలు, హత్యలు జరుగుతున్న ప్రభుత్వం మాత్రం వాటిని సర్వసాధారణంగా భావిస్తోందని వ్యాఖ్యానించారు. ఆ మైనర్ బాలిక సూసైడ్ చేసుకుందని పోలీసులు చెబుతున్నారట, అసలా అమ్మాయి ఎందుకు సూసైడ్ చేసుకుంది? దీనికి కారణమెవరు? దీనిపై ఎందుకు ఆ కోణంలో విచారణ జరపడం లేదనీ ప్రశ్నించారు. విచారణ జరిపితే ఈ విషయాలను ఎందుకు బయటపెట్టడం లేదనీ, తనను నలుగురు గ్యాంగ్ రేప్ చేశారని, స్వయంగా ఆ మైనర్ బాలిక చెప్పి మాటల ఆడియో బయటకు వచ్చిన చర్యలు ఎందుకు తీసుకోవడం లేదనానరు. గ్యాంగ్‌రేప్ నిందితుల తరపున ఓ రియల్టర్ కేసును మాఫీ చేయించేందుకు కుట్ర చేస్తున్నడనీ, అందులో భాగంగానే సీఎంఓ, హోంమంత్రి పేషీ నుండి వచ్చిన ఆదేశాలతోనే పోలీసులు కేసును తప్పుదోవ పట్టించేందుకు కుట్ర చేస్తున్నారని ఆరోపించారు. పెద్దపల్లి గ్యాంగ్ రేప్ ఘటన దిశ కేసు కన్నా ఘోరమైందన్నారు. కేసును మూసేసేందుకు మైనర్ బాలిక తల్లిదండ్రులను భయపెట్టి రేప్ జరగలేదని, సూసైడ్ జరిగిందని చెప్పించినా ఆశ్చర్యం లేదన్నారు. దోషులను శిక్షించేదాకా వదిలిపెట్టేది లేదన్నారు. నిక్కచ్చిగా వ్యవహరిస్తున్న పోలీసులను పనిచేయనీకుండా సీఎంఓ నుండి ఒత్తిళ్లు వస్తున్నయనీ తెలిపారు. ఈ కేసు వెనుక పెద్ద రియల్టర్ తోపాటు ఓ మంత్రి జోక్యం చేసుకుంటున్నరనీ, తక్షనమే సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించి దోషులను అరెస్ట్ చేయడంతోపాటు దీని వెనుక ఉన్న కుట్రదారులను శిక్షించాలని డిమాండ్ చేశారు. తప్పుడు సమాచారంతో తప్పుడు వీడియోలను విడుదల చేసి కేసును మూసేయాలని చూస్తే ఊరుకునే ప్రసక్తే లేదన్నారు. కేసీఆర్ పాలనలో దివాళా తీసిన తెలంగాణ రాష్ట్రంలో ఆదాయం కోసం భూములను అమ్ముతున్నారని, చివరకు గడువు ముగియక ముందే మద్యం టెండర్లు పిలిచి దరఖాస్తుల పేరుతోనే రూ.2,400 కోట్లు కేసీఆర్ ప్రభుత్వం వాసులు చేసిందన్నారు. ఇన్నేళ్లు ఎన్నికల హామీలను అమలు చేయని కేసీఆర్, ఇప్పుడు ఎన్నికలు వస్తున్నాయని ఈ నాలుగు నెలల పాటు ప్రజలను నమ్మించేందుకు హామీలను నెరవేరుస్తానడని తెలిపారు. అదే బీజేపీ అధికారంలోకి వస్తే కేంద్రంలో అధికారంలో ఉండేది బీజేపీయే కాబట్టి, అప్పుల ఊబిలో ఉన్న తెలంగాణను ఆదుకోవడంతోపాటు పేదలకు మేలు జరిగేలా సంక్షేమ పథకాలను అమలు చేసే అవకాశం ఉందన్నారు. తెలంగాణలో ప్రజలకు మేలు చేస్తున్న సంక్షేమ పథకాలను తొలగించే ప్రసక్తే లేదనీ, వాటిని అమలు చేయడంతోపాటు మరిన్ని సంక్షేమ పథకాలను అమలు చేస్తమన్నారు. నేను ఎంపీగా, ఎమ్మెల్యేగా పోటీ చేస్తాననే చర్చ పార్టీలో జరగలేదనీ ఆయన స్పష్టం చేశారు. ఈ విషయంలో కేంద్ర నాయకత్వం తీసుకునే నిర్ణయానికి కట్టుబడి ఉంటనని, వారి ఆదేశాలకు శిరసావహిస్తానని తెలిపారు.

